Published by Telangana

తెలుగు దినపత్రిక

# సత్యమేవ జయతే

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 05 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, ఆదివారం 29-12-2024 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375



## కన్నీటితో మన్మోహన్ సింగ్‌కు

# కడసారి వీడ్కోలు

- ◆ అధికార లాంచనాలతో ముగిసిన అంత్యక్రియలు
- ◆ 11 కిలోమీటర్లు సాగిన చివరి యాత్ర
- ◆ నిగమ్ బోధ్ లో రాష్ట్రపతి, ప్రధానితో సహా ప్రముఖుల నివాళులు
- ◆ దేశ ఆర్థిక మార్గదర్శికి జాతీయ జెండాను త్రివిధ దళాల అంజలి
- ◆ అంతిమ సంస్కారాలు నిర్వహించిన పెద్ద కుమార్తె








**న్యూఢిల్లీ :** ప్రఖ్యాత ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి అంత్యక్రియలు పూర్తి అధికార లాంచనాలతో నిర్వహించారు.. దేశ రాజధానిలోని నిగమ్ బోధ్ ఘాట్ వద్ద నేడు జరిగిన అంత్యక్రియలలో మన్మోహన్ సింగ్ చితికి ఆయన పెద్ద కుమార్తె నిప్పు అంటించారు..కాగా, ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభమైన అంతిమయాత్ర నిగమ్‌బోద్ ఘాట్ వరకు 11 కిలో మీటర్ల మేర సాగింది. ఆర్థిక సంస్కరణలవాదికి తుది వీడ్కోలు పలికేందుకు పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున అంతిమయాత్రలో పాల్గొన్నారు. అంతిమయాత్ర సమయంలో మన్మోహన్ సింగ్ పార్థివదేహం ఉన్న సైనిక వాహనంలోనే రాహుల్ గాంధీ ఇతర కాంగ్రెస్ నేతలు కుర్చుకుని స్మశాన వాటికకు చేరుకున్నారు. మిలటరీ వాహనంపై నిగమ్ బోధ్ ఘాట్‌కు పార్థివదేహాన్ని అధికార, సైనిక లాంఛనాలతో తీసుకొచ్చారు. ఆ సమయంలో రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున జనం నిల్చున్నారు.

పూలు చల్లుతూ కన్నీటి వీడ్కోలు పలికారు.నిగమ్ బోధ్ ఘాట్ వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ




శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గే, ఢిల్లీ ముఖ్యమంత్రి




ఆతిషి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొందరు మంత్రులు నివాళి అర్పించారు. ఉప రాష్ట్రపతి

మిగతా 2లో


## మన్మోహన్ అంత్యక్రియలకు ప్రత్యేక స్థలం ఇవ్వలేదు:రాహుల్ గాంధీ



**ఢిల్లీ :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను శనివారం ఢిల్లీ నిగమ్‌బోధ్ ఘాట్ వద్ద నిర్వహించడం వివాదానికి దారి తీసింది. మాజీ ప్రధానిని, సిక్కు సమాజాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం 'పూర్తిగా అవమానించింది' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇతర నేతలకు ప్రత్యేక అంత్యక్రియల ప్రదేశాలు కేటాయించిన సందర్భాలను రాహుల్ ఉటంకించారు. కాంగ్రెస్ రాజకీయాలకు పాల్పడుతోందని బిజెపి ఆరోపించింది. మన్మోహన్ సింగ్‌ను 'ఎన్నడూ గౌరవించని' కాంగ్రెస్ 'ఆయన మరణం తరువాత రాజకీయాలకు పాల్పడడం శోచనీయం' అని బిజెపి సీనియర్ నేత సుధాంశు త్రివేది అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు సహా గాంధీయేతర నేతలకు కాంగ్రెస్

మిగతా 2లో

## వైద్యారోగ్య శాఖపై సీఎం సమీక్ష.. కీలక ప్రతిపాదనలకు ఆమోదం!



**అమరావతి:** రాష్ట్రంలో అందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వైద్య ఆరోగ్య శాఖను మళ్లీ గాడిన పెట్టి%ా%. పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా పలు కీలక ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు.ఉండవల్లిలోని తన నివాసంలో వైద్య ఆరోగ్య శాఖపై శనివారం సీఎం సమీక్ష చేశారు. వైద్య శాఖలో పేరుకుపోయిన సమస్యలు, తీసుకురానున్న సంస్కరణలపై చర్చించారు. ప్రివెంటివ్ హెల్త్ కేర్‌పై వైద్య ఆరోగ్య శాఖ దృష్టిపెట్టాలని సీఎం సూచించారు.104 సర్వీసుల ద్వారా రక్త పరీక్షలు సహా పలు టెస్టులు చేసి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునే విధానాన్ని పైలెట్‌గా ప్రారంభించాలని సీఎం నిర్ణయించారు. ప్రజల హెల్త్ రిపోర్టులు రూపొందించడం, ప్రభుత్వ పరంగా ఆరోగ్య పరీక్షలు చేసి హెల్త్ కార్డ్ ఇచ్చే విధానాలను అమలు చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని సీఎం అన్నారు.సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ

మిగతా 2లో

## వాటితో నాకు సంబంధం లేదు: కెటిఆర్



**హైదరాబాద్:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో రిప్లై అఫిడవిట్ వేశారు. ఒప్పందాల అమలు, డబ్బు చెల్లింపుతో తన సంబంధం లేదని స్పష్టం చేశారు. విధానపరమైన అంశాలు చూసే బాధ్యత తనది కాదన్నారు. విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై అనుమతుల వ్యవహారం బాధ్యత

మిగతా 2లో

## కందులకు రూ.400 బోనస్ ఇవ్వాలి : హరీష్ రావు



**హైదరాబాద్:** రాష్ట్రంలో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు కందులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మద్దతు ధరపై రూ.400 బోనస్ ఇవ్వాలని కోరుతూ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. కంది రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే కందుల కొనుగోలు కేంద్రాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయాలని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 400 రూపాయలు బోనస్ ఇచ్చి కంది రైతులను

మిగతా 2లో

## హైడ్రా వల్ల కొత్తగా ప్లాట్లు, ఫ్లాట్లు కొనేవారు జాగ్రత్తలు తీసుకుంటున్నారు



2

# కన్నీటితో మన్మోహన్ సింగ్‌కు కడసారి వీడ్కోలు







జగ్‌దీప్ ధన్‌కర్, స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా.. తదితరులు ఆయన పార్థివదేహానికి నివాళి అర్పించారు. చివరిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బాధాతప్త హృదయంతో నివాళి అర్పించారు. సెల్యూట్ చేశారు. ఆ సమయంలో అందరూ లేచి నిల్చుని మౌనం పాటించారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్, మారిషస్ విదేశాంగ మంత్రి మనీష్ గోబిన్.. ఆయనకు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా సహా పలువురు మంత్రులు, అధికారులు, వివిధ దేశాల ప్రతినిధులు అంత్యక్రియలకు హాజరైన వారిలో ఉన్నారు. చివరిగా మన్మోహన్ సింగ్ పార్థివదేహంపై జాతీయ జెండా ఉంచి భారత త్రివిధ దళాలు ఆర్థిక సంస్కరణలవాదికి ఘన నివాళులర్పించాయి. ఇక రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నివాళి అర్పించిన అనంతరం మన్మోహన్ సింగ్ పార్థివ దేహాన్ని చితిపైకి తీసుకొచ్చారు. సిక్కుల సంప్రదాయంలో అంత్యక్రియలను చేపట్టారు. ఆ సమయంలో సిక్ పెద్దలు సంప్రదాయబద్ధమైన కృపాణులను ధరించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు ప్రార్థనలను నిర్వహించారు .

# వైద్యారోగ్య శాఖపై సీఎం సమీక్ష.. కీలక ప్రతిపాదనలకు ఆమోదం!

ఆసుపత్రికి వచ్చే అవసరం లేకుండా%ౌ%సాంకేతికత ద్వారా వైద్య సాయం పొందే పరిస్థితి తీసుకురావాలని సీఎం అన్నారు. వైద్యంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవను సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు రచించాలని సీఎం సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం, 108, 104 సేవలు, ఎన్టీఆర్ వైద్య సేవను బీమా విధానంలో తీసుకువచ్చి నాణ్యమైన వైద్యసేవలు అందించే విషయంపైనా అధికారులతో సీఎం చర్చించారు. నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 108, 104 సర్వీసులకు విడివిడిగా ఆపరేటర్లు ఉండేవారు. 2020 తరువాత కాల్ సెంటర్‌తో కలిపి ముగ్గురు ఆపరేటర్ల ద్వారా సేవలు అందించారు.

ప్రభుత్వం నేడు మళ్లీ కొత్తగా టెండర్లకు వెళ్లనున్న నేపథ్యంలో సింగిల్ ఆపరేటర్ ద్వారా మూడు సేవలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న 108 సర్వీసులు అందిస్తున్న 190 అంబులెన్స్‌లు ఫిట్‌నెస్ కోల్పోయాయి. 2016లో కొనుగోలు చేసిన వీటిని మార్చాల్సి ఉంది. ఇందులో 54 వాహనాలు 5 లక్షల కి.మీ కంటే ఎక్కువ తిరిగి ఉండగా%ౌ%..65 వాహనాలు 4 లక్షల కి.మీపైగా తిరిగాయి. 71 వాహనాలు 2.5 నుంచి 4 లక్షల కి.మీ తిరిగాయి. వీటిని అన్నింటినీ పూర్తిగా మార్చి కొత్తవాహనాలు కొనుగోలు చేయాలనే ప్రతిపాదనకు సీఎం అంగీకారం తెలిపారు.

వీటి కోసం రూ.60 కోట్లు ఖర్చుఅవుతుంది. 104 సర్వీసుల్లో గతంలో ల్యాబ్ టెక్నిషియన్ ఉండేవారు. మైక్రోస్కోప్, స్క్రీనింగ్ పరీక్షలు చేసేవాళ్లు. రాపిడ్ డయాగ్నోస్టిక్ కిట్స్ అందుబాటులో ఉండేవి. గత ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసింది.గ్రామాల్లో వైద్య సేవలు అందించడంలో కీలకమైన 104 అంబులెన్స్‌లను బలోపేతం చేసేందుకు ల్యాబ్ టెక్నిషియన్ ఏర్పాటు చేయడంతో పాటు పలు రకాల టెస్టులు చేసే సౌలభ్యాన్ని మళ్లీ తీసుకురానున్నారు.

108 సర్వీసులో సిబ్బంది, డ్రైవర్ 12 గంటల పాటు డ్యూటీలో ఉంటారని%ౌ%వీరికి జీతంతో కలిపి అదనంగా రూ.4 వేలు చెల్లించేవారు. అయితే గత ప్రభుత్వం రూ.2 వేలు మాత్రమే ఇచ్చింది. దీన్ని తిరిగి పెంచి%ౌ%.గతంలో ఇచ్చినట్లు ఇకపై జీతానికి అదనంగా రూ.4 వేలు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు.

గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఆసుపత్రుల్లో చనిపోయిన వారి మృతదేహాలు తరలించేందుకు మహాప్రస్థానం వాహనాలను ఏర్పాటు చేసింది. అయితే ప్రస్తుతం వాటి సంఖ్య పెంచాల్సి ఉందని అధికారులు తెలపగా సీఎం దానికి కూడా అంగీకరించారు. ఇందులో భాగంగా 58 మహాప్రస్థానం వాహనాలను సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా అందుబాటులోకి తేనున్నారు.దీనికి యేడాదికి రూ.9.45 కోట్లు అదనంగా ఖర్చు అవనుంది. ఆసుపత్రుల వద్ద అంబులెన్స్ మాఫియా వంటి ముఠాల ఆగడాలు సాగడానికి వీల్లేదని సీఎం అధికారులకు స్పష్టంచేశారు. ఆత్మీయులను కోల్పోయి బాధల్లో ఉన్న ప్రజలను పీల్చుకుతినే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనిసిఎం సూచించారు.ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు చెందిన 4.30 కోట్లమందికి ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి. ఎన్టీఆర్ వైద్య సేవలో 3,257 రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల మేర హెల్త్ కవరేజ్ ఉంటుంది.ట్రస్ట్ పద్దతిలో ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం నిర్వహిస్తుండగా%ౌ%. ఈ కార్యక్రమాన్ని బీమా విధానంలో తీసుకొచ్చే అంశంపై చర్చించారు. ఆరోగ్య బీమా విధానం వల్ల మరింత మెరుగ్గా, నాణ్యమైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించి బీమా విధానాన్ని ప్రారంభిచనున్నారు. పబ్లిక్ సెక్టార్, ప్రైవేటు సెక్టార్‌లో ఉన్న బీమా కంపెనీల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ లబ్దిదారులు అందరికీ ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధానాలను కూడా పరిశీలించి అధికారులు చేసిన ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు.అదే విధంగా జన్ ఔషధి మందుల షాపులను ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సాగులో ఉన్న భూమికి మాత్రమే రైతు భరోసా

రైతు భరోసా కు సంబంధించి పెట్టుబడి సహాయం సాగులో ఉన్న భూమికి మాత్రమే అందించడం తమ ముఖ్యఉద్దేశ్యమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా పథకాన్ని ఈ సంక్రాంతి నుంచి ఆరంభించే క్రమంలో భాగంగా శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రీమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయగల వివిధ కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సాగు చేసిన భూములను వ్యవసాయ విస్తీర్ణాధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రైతు వారి నమోదు చేయడం జరుగుతుందని, దానితో పాటు పథకం అమలులో ఖచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాలో గ్రామాల వారీ సర్వే నెంబర్ల వారీగా సాగులో ఉన్న భూముల విస్తీర్ణం, సాగును అనువు గాని విస్తీర్ణంతో పాటు ప్రస్తుతం ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందీ వంటి వివరాలను రైతుభరోసా పథకం అమలుతో పాటు, భవిష్యత్తులో చేపట్టనున్న పంటల భీమా అమలుకు,అలాగే పంటల ఆరోగ్య స్థితి, పంటల ఎదుగుదల, చీడపీడలను ఆరంభములోనే గుర్తించడం, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడంలో నూతన సాంకేతికను అందిపుచ్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఈ సందర్భముగా ఈ సమావేశానికి హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధుల వారు ఆ దిశగా ఇంతకు ముందు చేపట్టిన ప్రాజెక్ట్ వివరాలతో పాటు, శాంపిల్ గా వారు చేసిన రెండు మండలాల వివరాలను పంటల వారీగా గ్రామాల వారీగా ఈ రోజు వరకు సాగైన వివరాలను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి సమక్షంలో ప్రదర్శించారు. సాగుకు అనువు గాని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా చూపించారు. పంటలలో తలెత్తే చీడపీడలను ఆరంభంలో గుర్తించేలా ఆయా కంపెనీలు ఏఐ పరిజ్ఞానంలో తయారు చేసిన మోడల్స్ ను వివరించారు. అనంతరం మంత్రి వారిని పూర్తి వివరాలలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ వీటన్నిటిని పరిశీలించి మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం మేరకు క్యాబినెట్ ఆమోదానికి పంపించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు పాటు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# అధికారులపై దాడి చేస్తే తాట తీసుడే- వైసిపికి పవన్ కల్యాణ్ వార్నింగ్

కడప - ఆధిపత్యం అహంకారంతో అధికారులపై దాడులు చేస్తున్నారు.. ఇష్టారీతిన చేస్తామంటే చూస్తూ ఊరుకోం.. తాట తీస్తామని వైసిపి నేతలకు వార్నింగ్ ఇచ్చారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. . అధికారులపై దాడి చేయడం వైసీపీకి కొత్త కాదని అన్నారు. వైసీపీ నేతల దాడిలో గాయపడి కడప రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నఎంపిడివో జవహర్ బాబును ఆయన నేడు పరామర్శించారు. వైసిపి నేతల దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆలాగే జవహర్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు.. అనంతరం పవన్ మీడియాతో మాట్లాడుతూ, ఇంకా, ఇది వైసీపీ రాజ్యం అనుకుంటున్నారని, అందుకే ఎంపీడీవో జవహర్ బాబును అమానుషంగా కొట్టారని పేర్కొన్నారు. వారికి అహంకారంతో వాళ్లకు కళ్లు నెత్తికెక్కాయని, వాటిని కిందకు దించుతామని వార్నింగ్ ఇచ్చారు%ౌ% ఘటనా స్థలానికి సీఐ వెళ్తే తప్ప పరిస్థితి కంట్రోల్ కాలేదని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వమని, .. వైసీపీది కాదని వాళ్లను ఎలా నియంత్రించాలో తమకు తెలుసు అని అన్నారు. 11 సీట్లు వచ్చినా ఇంకా గాల్లో విహరిస్తున్నారని వైసిపి నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.. మండిపడ్డారు. మరోవైపు, సింహాద్రిపురంలో రైతు కుటుంబం ఆత్మహత్య దురదృష్టకరం అన్నారు. రైతు కుటుంబం ఆత్మహత్యపై పోలీస్ నివేదిక అడిగాం.. ఎవరైనా బలవంతం చేస్తే చనిపోయారా.. అనేది విచారణలో తేలుతుంది.. సినిమాల గురించి చర్చ పెట్టకండిని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు.వైసీపీ నేతల దాడిలో తీవ్రంగా గాయపడి కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న



గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరామర్శించారు. దాడి గురించి బాధితుడిని, ఆయన కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 'నేనున్నా... మీరు ధైర్యంగా ఉండండి' అని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ వైసీపీపై నిప్పులు చెరిగారు.

అధికారులపై దాడి చేయడం వైసీపీకి కొత్తేమీ కాదని ఆయన అన్నారు. ఎంపీడీవో అంటే మండలానికి కలెక్టర్ లాంటి అధికారి అని చెప్పారు. జవహర్ బాబును దారుణంగా కొట్టారని... ఆయనపై దాడి చేసిన సుదర్శన్ రెడ్డి గతంలో కూడా పలువురు అధికారులపై దాడి చేశాడని తెలిపారు. ఇంకా వైసీపీ రాజ్యం నడుస్తోందని అనుకుంటున్నారని... 11 సీట్లు వచ్చినా వీళ్లకు ఇంకా అహంకారం తగ్గలేదని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోపై జరిగిన దాడిని ప్రభుత్వంపై జరిగిన దాడిగానే చూస్తామని చెప్పారు. సీఐ వెళితే గానీ పరిస్థితి కంట్రోల్ కాలేదని చెప్పారు. అహంకారంతో దాడి చేస్తే తోలు తీసి కూర్చోబెడతామని హెచ్చరించారు. మిమ్మల్ని ఎలా కంట్రోల్ చేయాలో కూటమి ప్రభుత్వానికి తెలుసని... చేసి చూపిస్తామని హెచ్చరించారు. జవహర్ బాబును చంపుతామని బెదిరించారని... ఇలాంటి నాయకులు ఎన్నికల్లో పాల్గొనాలి అంటే భయపడే పరిస్థితి రావాలని పవన్ అన్నారు. మండల స్థాయి అధికారిని కులం పేరుతో దూషించడం పరిపాటి అయిందని మండిపడ్డారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. పులివెందుల ప్రాంతంలో ఒక రైతు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమని... దీనిపై విచారణ జరుగుతోందని తెలిపారు.

# మన్మోహన్ అంత్యక్రియలకు ప్రత్యేక స్థలం ఇవ్వలేదు : రాహుల్ గాంధీ

ఎన్నడూ సముచిత గౌరవం ఇవ్వలేదని త్రివేది ఆరోపించారు. సింగ్ స్మారకచిహ్నానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, సింగ్ కుటుంబానికి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే వర్తమానం పంపినట్లు హోమ్ మంత్రిత్వశాఖ శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఒక ప్రకటన జారీ చేయడం ద్వారా కాంగ్రెస్ ఆరోపణను ఖండించిన తరువాత,సింగ్ అంత్యక్రియలు జరిగిన కొన్ని గంటల తరువాత రాహుల్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఖర్గే శుక్రవారం ఉదయం సింగ్ కుటుంబాన్ని సంప్రదించిన పిమ్మట స్మారకచిహ్నం ఏర్పాటయ్యే చోట అంత్యక్రియలు నిర్వహించవలసిందని ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. అయితే, ఆ డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించలేదు.

దీనితో 'దేశ తొలి సిక్కు ప్రధాని'ని అధికార బిజెపి అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. సింగ్‌ను 'భారత మాత్ర గొప్ప పుత్రుడు, సిక్కు సమాజం నుంచి తొలి ప్రధాని' అని రాహుల్ అభివర్ణిస్తూ, శనివారం నిగమ్‌బోధ్ ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం ఆయనను పూర్తిగా అవమానించింది' అని ఆరోపించారు. 'ఇప్పటి వరకు మాజీ ప్రధానులు అందరినీ గౌరవిస్తూ, ప్రతి ఒక్కరూ ఏమాత్రం అసౌకర్యం లేకుండా అంతిమ దర్శనం చేసుకుని, శ్రద్ధాంజలి ఘటించేందుకు వీలుగా అధీకృత శ్మశాన వాటికల్లో వారి అంత్యక్రియలు నిర్వహించడమైంది' అని ఆయన తెలిపారు. సింగ్ అత్యధిక గౌరవానికి, స్మారక చిహ్నానికి అర్హుడని రాహుల్ పేర్కొన్నారు. 'దేశ మహోన్నత పుత్రునికి, ఆయనకు గర్వకారణమైన సమాజానికి ప్రభుత్వం మన్నన చూపి ఉండవలసింది'

అని రాహుల్ అన్నారు. ప్రధానిగా సింగ్ హయాంలో భారత్ ఆర్థిక అగ్ర రాజ్యం అయిందని, ఆయన విధానాలకు ఇప్పటికీ దేశంలోని నిరుపేదలు, వెనుకబడిన తరగతుల మద్దతు లభిస్తోందని రాహుల్ గుర్తు చేశారు. కాగా, కాంగ్రెస్ లోక్‌సభ విప్ మాణిక్కం ఠాగూర్ 2016లో మాజీ ప్రధాని ఎబి వాజ్‌పేయి అంత్యక్రియల ఫుటేజ్‌ను పంచుకుంటూ, 'ఆ విధంగా ప్రవర్తించడం ఎంతో బాధిస్తోంది' అని అన్నారు. ప్రజల ఒత్తిడితోనే బిజెపి ప్రభుత్వం భవిష్యత్తులో ఒక స్మారకచిహ్నం నిర్మించాలనే ఆలోచన ఉన్నట్లు ప్రకటించిందని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ ఆరోపించారు.

# వాటితో నాకు సంబంధం లేదు: కెటిఆర్

సంబంధిత బ్యాంక్‌దే అని కెటిఆర్ అఫిడవిట్‌లో పేర్కొన్నారు.డబ్బుల చెల్లింపుల విషయంలో అన్ని అంశాలను హెచ్‌ఎండిఏనే చూసుకోవాలన్న కెటిఆర్ రూ.10 కోట్లు మించిన చెల్లింపులకు ప్రభుత్వ అనుమతి కావాలని హెచ్‌ఎండిఎ నిబంధనల్లో ఎక్కడా లేదన్నారు. నిధుల బదిలీతో మంత్రిగా తనకు సంబంధం లేదని పేర్కొన్నారు. 10వ సీజన్ పోటీలు జరగలేదు కాబట్టి రీఫండ్ కోసం ఫార్ములా ఈ రేస్ సంస్థకు దరఖాస్తు చేసుకోవచ్చని కెటిఆర్ హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో స్పష్టం చేశారు. కెటిఆర్ అఫిడవిట్ ఈ కేసులో కీలకంగా మారనుందని తెలుస్తోంది.

# హైడ్రా వల్ల కొత్తగా ప్లాట్లు, ఫ్లాట్లు కొనేవారు జాగ్రత్తలు తీసుకుంటున్నారు

హైడ్రా చర్యల వల్ల ప్రజల్లో అక్రమ నిర్మాణాలపై అవగాహన పెరిగిందని, ఇప్పుడు కొత్తగా ప్లాట్లు, ఫ్లాట్లు కొనేవారు జాగ్రత్తలు తీసుకుంటున్నారని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఈరోజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... హైడ్రాకు ఇప్పటి వరకు 5,800 ఫిర్యాదులు వచ్చాయన్నారు. మున్సిపాలిటీలలో అనధికార లేదా అక్రమ నిర్మాణాలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు. హైడ్రా ఇప్పటివరకు 200 ఎకరాల భూమిని కాపాడినట్లు చెప్పారు. ఇప్పటివరకు 8 చెరువులను, 12 పార్కులను కాపాడిందని తెలిపారు. చెరువులకు సంబంధించి 2000 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం వరకు చిత్రాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి పారదర్శకంగా, శాస్త్రీయంగా ముందుకు వెళుతున్నామన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో చెరువులకు సరిహద్దులు, బఫర్ జోన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైడ్రాకు డాప్లర్ రాడార్‌ను సమకూర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామన్నారు.

డాప్లర్ రాడార్ ఉంచే కచ్చితమైన వివరాలను సేకరించగలుగుతామన్నారు. హైడ్రా భూముల సంరక్షణతో పాటు సమర్థవంతంగా వరద నివారణ చర్యలు చేపడుతుందన్నారు. నగరానికి, ప్రజలకు మంచి చేసేందుకే హైడ్రా ఏర్పడిదన్నారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. భూమి కొనుగోళ్లలో, ఇళ్లు కట్టుకునే వాటిలో ప్రజలు ఏ విధంగానూ మోసపోకూడదనే తమ ఉద్దేశ్యమని చెప్పారు. చెరువులలో, కాలువల్లో, నల్లాలపైనా కట్టడాలు నిర్మించి ప్రజలను అనేకమంది మోసం చేస్తున్నారని, వాటిని అరికట్టేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు.. దీనిలో భాగంగానే త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు సిద్ధం అవుతున్నామని తెలిపారు హైడ్రా కమిషనర్ . అలాగే ప్రజలకు వేగవంతంగా సమాచారం ఇచ్చేందుకు ఎఫ్‌ఎం రెడియో స్టేషన్ ను కూడా త్వరలో అందుబాటులోకి తెస్తామన్నారు.. హైదరాబాద్ లోని ఆయన కార్యాయంలో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తమ హైడ్రాకు ఛైర్మన్ గాముఖ్యమంత్రి ఉంటారని తెలిపారు%ౌ% ఆయన పర్యవేక్షణలోనే తమ కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు..ప్రస్తుతం 2 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం పరిధిలో హైడ్రా పని చేస్తుందని వెల్లడించారు. ఇప్పటి వరకు తమ పరిధిలో 1025 చెరువులను గుర్తించామని రంగనాథ్ పేర్కొన్నారు.సర్వే ఆఫ్ ఇండియా నుండి ఇమేజ్ రికార్డులు , .. శాటిలైట్ ఆధారంగా సేకరించిన డేటా కూడా తమ వద్ద ఉందని తెలిపారు.

చెరువులు నింపి ఎఫ్టీఎల్ పరిధి మార్చినా కూడా.. వాటిని గుర్తించేందుకు పని చేస్తున్నామన్నారు. అలాగే.. శాటిలైట్ ఏజెన్సీలతో కూడా సమావేశం అవుతున్నామని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గతంలో ఎలా ఉండేది అనేది గుర్తిస్తున్నామని తెలిపారు. వ్యక్తిగతం కంటే ఒక గ్రూప్ ఉన్న వారు ఇచ్చే ఫిర్యాదులకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని రంగనాథ్ తెలిపారు.%కూల్చివేతల కోసమే హైడ్రా ఉన్నట్లు ప్రచారం చేస్తున్నారని, అది పూర్తిగా అవాస్తమన్నారు. హైడ్రా చెరువులు పునరుద్ధరణ చేస్తుందని త్వరలోనే నిరూపిస్తామని అన్నారు. మరోవైపు 72 డీఆర్‌ఎఫ్ టీమ్‌లు అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపారు

రంగనాథ్. . చెట్లు పడిపోవడం, నీళ్ళు నిలవడం, ఫైర్ ఆక్సిడెంట్లపై డీఆర్‌ఎఫ్ పని చేస్తుందన్నారు. త్వరలో తమకు వెదర్ రాడార్ రాబోతుందన్నారు. .. ఇదిలా ఉంటే.. నోటరీ ఉన్న వాటిని కొనెప్పుడు ప్రజలు ఆలోచించాలని సూచించారు%ౌ% రెండు మూడు రకాలుగా వెరిఫై చేసి కొనాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అనుమతి లేని నిర్మాణాల్లో బిజినెస్ చేసేవాళ్ళు.. నోటీస్ ఇచ్చిన వెంటనే ఖాళీ చేయడానికి సిద్ధంగా ఉండాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఇళ్ళు, ప్లాట్స్ కొనే వారి కోసం.. బఫర్, ఎఫ్టీఎల్ లో ఉన్నాయా లేవా చెప్పేందుకు హైడ్రా ఒక వెబ్ సైట్ ఏర్పాటు చేస్తామన్నారు. జూలై 19కు ముందు కట్టిన వాటిని హైడ్రా కూల్చదని మరోసారి తేల్చి చెప్పారు హైడ్రా చీఫ్.. పర్మిషన్ లేకుంటే కూల్చివేస్తామని వెల్లడించారు. ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను 200 ఎకరాలు హైడ్రా కాపాడిందని చెప్పారు. . 2025లో 12 చెరువులు హైడ్రా సుందరీకరించాలని టార్గెట్ పెట్టుకుందని రంగనాథ్ వివరించారు. మరోవైపు.. ల్యాండ్ గ్రబ్బర్స్, ల్యాండ్ మాఫీయా వాళ్లు హైడ్రాను వ్యతిరేకిస్తున్నారని, .. ప్రజలు, చదువుకున్న వాళ్ళు హైడ్రా వైపు వస్తున్నారని అన్నారు. సామాన్యులను ఇబ్బందిపెట్టే ఉద్దేశం హైడ్రాకు లేదని తేల్చి చెప్పారు. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ ఎక్కడా దెబ్బ తినడం లేదని హైడ్రా కమిషనర్ చెప్పారు.

# కందులకు రూ.400 బోనస్ ఇవ్వాలి:హరీష్ రావు

ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని సుమారు ఆరు లక్షల ఎకరాల్లో 2.5లక్షల మెట్రిక్ టన్నుల కందులు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో, వరంగల్ రైతు డిక్లరేషన్‌లో భాగంగా కందులకు మద్దతు ధరకు అదనంగా 400 రూపాయల బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చి రైతులను నమ్మించారని గుర్తు చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని అన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బహిరంగ మార్కెట్ లో రైతులు కనీస మద్దతు ధర పొందే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

కందులకు మద్దతు ధర రూ.7,550 ఉంది, కానీ బహిరంగ మార్కెట్‌లో రూ.6,500 నుండి రూ.6,800 మించి క్వింటాలుకు చెల్లించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, దాంతో ప్రతి క్వింటాలు పైన మద్దతు ధరతో పోలిస్తే రైతులు రూ.800 రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే రైతులు మరింత నష్టపోయే అవకాశం ఉన్నట్టు కనిపిస్తున్నదని వ్యాఖ్యానించారు. కాబట్టి వెంటనే ప్రభుత్వం కంది రైతుల పట్ల నిర్లక్ష్యం వీడి వారి గోస తీర్చడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కంది కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు మద్దతు ధర అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

సత్యమేవ జయతే



## టిఆర్ఎస్ పార్టీలో చేరిన కాగజ్నగర్ టౌన్ నాయకులు ....



**సత్యమేవ జయతే – కాగజ్ నగర్ టౌన్**కాగజ్ నగర్ టౌన్ బాలాజీ నగర్ కి చెందిన ప్రముఖ నాయకులు బండి వాసు గారునేడు వారి అనుచరులతో కలిసి టిఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్బిలి సార్ గారి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ లో చేరారు. పార్టీ బలోపేతం కొరకు కృషి చేయాలని, రానున్న రోజుల్లో మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెందుగురే శ్యామ్ రావ్, కొండా రామ్ ప్రసాద్, మహిళా కన్వీనర్ లలిత అక్క, ముస్తాఫిజ్, ఆవుల రాజ్ కుమార్, తన్నీరు పోషం, సల్మాన్, అశ్లాం బిన్ అబ్దుల్లా, రామటెంకి నవీన్, %=ూ% ఆర్మీ కిషోర్, లెందుగురే గోపి, మరియు సిర్పూర్ నియోజకవర్గం నాయకులు

## మహిళ సాధికారతనే నిజమైనా అభివృద్ధి

### - బి.ఆర్.ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**సత్యమేవ జయతే – సిర్పూర్ కాగజ్నగర్** సిర్పూర్ నియోజకవర్గం కాగజ్ నగర్ పట్నంలో బిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకులు మహిళా సాధికారత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళలు ఆర్థిక మరియు సామాజికంగా అభివృద్ధి చెందడం సమాజానికి అత్యంత ముఖ్యమైనది. మహిళలకు ఆర్థిక స్వతంత్ర్యం చాలా అవసరమన్నారు. ఆర్థికంగా స్వయం కృతంగా ఉండటానికి, మహిళలకు నైపుణ్య అభివృద్ధి, వ్యాపార అవకాశాలు, మరియు వృత్తి మార్గాలు అందాలనిసామాజికంగా, విద్య మరియు ఆరోగ్య సేవలకు మహిళలు చేరువ కావడం సరైన విద్య కలిగిన మహిళలు, సమాజంలో మార్పు తీసుకురావడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారనిఅభివృద్ధి కోసం, ప్రభుత్వం, అనుబంధ సంస్థలు మరియు సమాజం కలిసి పనిచేయడం అవసరం అని మహిళలకు తమ సామర్థ్యాలను గుర్తించడానికి, సమాన అవకాశాలను అందించడానికి, మరియు ప్రోత్సాహాన్ని అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గం కన్వీనర్ లెందుగురే శ్యామ్ రావ్, సీపీ రాజ్ కుమార్, కొండా రామ్ ప్రసాద్, మహిళా నాయకులు, అసెంబ్లీ కన్వీనర్ లలితా, టౌన్ కన్వీనర్ వరలక్ష్మి, కొ కన్వీనర్ కమల, సెక్రీటరి లావణ్య, అనితా, దమయంతి, కౌసల్య, మామిడాల పద్మ గౌడ్ గార్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ! శ్రీ! శ్రీ! కాశమ్మ దేవాలయ పున:నిర్మాణ విగ్రహ ప్రతిష్టపన మహెూత్సవంలో పాల్గొన్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావ్, రాజేశ్వర్ రావ్ దేశ్ పాండే



**సత్యమేవ జయతే –సదాశివపేట్** సంగారెడ్డి నియోజకవర్గంలోని సదాశివాపేట్ పట్టణం లో శ్రీ! శ్రీ! శ్రీ! కాశమ్మ దేవాలయ పున:నిర్మాణ విగ్రహ ప్రతిష్టపన మహెూత్సవం లో పాల్గొన్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావ్ గారితో కలిసి పాలుగోన్నా రాజేశ్వర్ రావ్ దేశ్ పాండే ,సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి.మరియు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ మోర్చా కార్యకర్తలు సదాశివపేట పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి:-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.






**- కలెక్టరేట్లో జిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ సమీక్ష సమావేశం.**

**-సంక్షేమ వసతి గృహాలలో నూతన మెనూ ను తప్పకుండా పాటించాలి.**

**- మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందేలా -చూడాల్సిన బాధ్యత ఆయా శాఖల సంక్షేమ సంక్షేమ అధికారులదే.**

**సత్యమేవ జయతే –సంగారెడ్డి, డిసెంబర్ 28:** ఎస్సీ ఎస్టీ ల సమస్యలు అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలోజిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో వివిధ కోర్టులలో పెండింగ్లో ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారం కోసం పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని కోర్టు కేసులు, రెవెన్యూ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల పరిస్థితులు, సీనియర్ సిటిజన్ సమస్యలు వంటి పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఎస్సీ ఎస్టీల కేసుల విచారణను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రతి నెలా ఆయా మండలాలలోని ఒక గ్రామంలో రెవెన్యూ, పోలీసు అధికారులు సివిల్ రైట్స్ డే, ను గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.సీనియర్ సిటిజన్ల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు పారితోషకం వెంటనే అందించాలని చెప్పారు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.లేబర్ యాక్ట్ అమలును పర్యవేక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.వసతి గృహాలలో కొత్త మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నదో లేదో డివిజన్ జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పరిశీలించాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీ హాస్టల్ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలలో ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే ప్రతిపాదనలు పంపాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు మెరుగు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహార లోపం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నూతన మెనూ ప్రకారం ప్రతిరోజు వంటలు వండి విద్యార్థులకు అందించాలన్నారు.హాస్టల్ వార్డెన్ ల కొరత రాకుండా, నియామకాలలో జిల్లాలోని అన్ని డివిజన్లకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీసు రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు.అన్ని శాఖల అధికారులు తమ నెలసరి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డిడి సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలిసు కార్యాలయాన్ని తనిఖీ చేసిన మల్టీ జోన్-II ఐజి సత్యనారాయణ






**గత సంవత్సరంతో పోలిస్తే క్రైమ్ రేట్ పెరిగినప్పటికీ, క్రైమ్ డిటెక్షన్, లా అండ్ ఆర్డర్ లో సంగారెడ్డి జిల్లా పోలీసుల పనితీరు బాగుంది.**

**సత్యమేవ జయతే –సంగారెడ్డి బ్యూరో** వార్షిక తనిఖీలలో భాగంగా శనివారం తేది: 28.12.2024 నాడు, సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన గౌరవ మల్టీ జోన్-II ఐజి సత్యనారాయణ ను పుష్ప గుచ్ఛం అందించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అనంతరం ఐజి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ నందు గౌరవ వందనం స్వీకరించారు. సిబ్బందికి టర్న్ అవుట్ మరియు మాబ్రిల్ డ్రిల్, వెపన్ డ్రిల్ తనిఖీ చేశారు. అనంతరం ఆర్మడ్ రిజర్వ్ కార్యాలయంలో ఆ విధంగా రికార్డులను, ఆయుధగారాన్ని తనిఖీ చేశారు. మోటార్ వెహికల్ సెక్షన్ నందు ఇన్స్పెక్షన్ చేస్తూ ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ వెహికల్ కండిషన్, రికార్డు మెయింటెనెన్స్ తదితర అంశాల గురించి తనఖీ చేశారు

అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని అడ్మిన్ విభాగంలో వివిధ సెక్షన్లలో పనిచేసిన సిబ్బందితో ఐజి మాట్లాడుతూ.. సిబ్బంది బిల్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, పోలీస్ సిబ్బంది 24 7 విధులలో బిజీగా ఉంటారని, వారికి రావాల్సిన ఇంక్రిమెంట్స్, సరెండర్ లీవ్స్, రివార్డులు, అవార్డులు, సర్వీస్ బుక్ మెయింటెనెన్స్ వంటి విషయాలను గుర్తు చేయాల్సిన బాధ్యత అడ్మిన్ విభాగము సిబ్బందిగా మీపై ఎంతగానో ఉందని పై విషయాలను అడ్మిన్ విభాగం అధికారి ఏవో ఇ. కళ్యాణి మానిటర్ చేస్తూ సిబ్బంది యొక్క వెల్ఫేర్ చూడాలన్నారు. అనంతరం యస్.బి, డి.సి.ఆర్.బి సెక్షన్లను తనిఖీ చేస్తూ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను పూర్తి నిబద్ధతతో నిర్వహించాలని ఏ రికార్డు కూడా పెండెన్సీ లేకుండా ప్రతి ఒక్క రికార్డును అప్డేట్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా యస్.హెచ్.ఓ.లకు వివిధ క్రైమ్ లలో సలహాలు సూచనలు అందించాలని అన్నారు. ఎస్.బి, డి.సి.ఆర్.బి అనేవి జిల్లా పోలీస్ శాఖకు ప్రధాన మైనవని, వివిధ కేసులలో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాల్సిందిగా ఇన్వెస్టిగేషన్ అధికారులకు సలహాలు సూచనలు ఇవ్వాలని గుర్తు చేశారు .అదేవిధంగా ఎస్పి జిల్లాలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలన్నారు.అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మీడియాతో మాట్లాడుతూ... జిల్లాలు వేరైనప్పటి నుండి సంగారెడ్డి జిల్లాలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ జిల్లా యంత్రాంగం అంతా క్రైమ్ డిటెక్షన్, లా అండ్ ఆర్డర్ విషయాలలో, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ సమస్యను నియంత్రించడం వివిధ బందోబస్తులలో పూర్తిస్థాయిలో విధులు నిర్వహించడం జరుగుతుందని, ఐజి వివరించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం క్రైమ్ రేట్ పెరిగినప్పటికీ సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అవలంబిస్తున్న వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు, ప్రజల వెల్ఫేర్ కొరకు చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి కొత్తగా ట్రాఫిక్ ఈ బైక్స్ ను ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా ఎక్కువ ట్రాఫిక్ సమస్యలు ఉన్న ప్రాంతంలో ట్రాఫిక్ డైవర్షన్స్, కొన్ని యూటర్న్లు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రధానంగా రహదారులైన రెండు నేషనల్ హైవేలు ఉన్నాయని, ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మాదకద్రవ్యాల నిర్మూలనకు ఎస్-నాబ్ ను ఏర్పాటు చేసి సత్:ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. జిల్లా పోలీసుల పనితీరును అభినందించారు. అదేవిధంగా డిసెంబర్ 31 న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి ఎలాంటి అల్లర్లు గొడవలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. యువత మద్యం సేవించి, డ్రంకెన్ కండిషన్లో వాహనాలు నడపడం, పార్టీలలో డీజేలు ఏర్పాటు చేయడం నిషేధమని, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా 30,30%ఖ% పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, జిల్లా పోలీస్ శాఖకు సహకరించవలసిందిగా జిల్లా ప్రజలను కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి అడ్మిన్ ఎ. సంజీవ రావ్, డిటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ. కళ్యాణి డీఎస్పీ లు సత్యయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి జిల్లా ఇన్స్పెక్టర్, ఆర్.ఐలు తదితరులు ఉన్నారు.

# బిజెపి ప్రజా వ్యతిరేక, మతోన్మాదం విధానాలపై సమరశీల పోరాటాలు చేస్తాం

**ప్రజాస్వామ్య కూని కోసం జమిలి ఎన్నికలు..?నియంతృత్వం పెట్టుబడిదారి విధానం, అధ్యక్షతరహ ఎన్నిక విధానం అమలు కోసమా?.**



**మెతుకు సీమ : సంగారెడ్డి బ్యూరో :**భవిష్యత్తులో జిల్లాలో బలమైన ప్రజా ఉద్యమం ఉధృతం చేయడానికి,కార్యక్రమాలు రూపొందించడానికి మహాసభలు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి, జయరాజు మాట్లాడుతూదేశంలో బిజెపి అధికారంలో వచ్చిన నాటి నుండి కార్మికులు రైతులు పేద ప్రజ వ్యతిరేక విధానాలను తీసుకువస్తూ రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి తప్పుడు పద్ధతుల్లో పరిపాలన చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వం పై సమరశీల ఉద్యమాలకు పోరాటాలకు సన్నద్ధం కావాలని అందుకోసం మహాసభల్లో సుదీర్ఘ చర్చ నిర్వహిస్తామని అన్నారు బహిరంగ సభలో కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు అదేవిధంగా బిజెపి మతోన్మాద కార్పోరేట్ విధానాలను విడనాడి ప్రభుత్వ సంస్థలన్నీటిని కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించే పద్ధతిని ఉపసంహరించుకోవాలని నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయడం కోసం మోడీ ఇచ్చిన హామీని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను ఇవ్వాలని భారత రాజ్యాంగాన్ని అవమాన పరీక్షించిన అమిత్ షా ను దేశం నుండి తరిమికొట్టాలని మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య వైశ్యామ్యాలని పెంపొందించి పాలన సాగించాలని దుర్బుద్ధి విడనాడాలని అదేవిధంగా రాష్ట్రాల హక్కులను కాల రాయడం బిజెపి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని మణిపూర్లో గిరిజన తెగల మధ్య శాంతిని నెలకొల్పాలని బిజెపి పార్టీలో చేరిన వెంటనే అవినీతి అక్రమాల కేసులను రద్దు చేయడం అదానిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయకుండా తాత్సారం చేయడం మోడీ ప్రభుత్వానికి సిగ్గుచేటని దొంగను వెంటబెట్టుకొని మోడీ దొంగ దొంగ అని అర్చినట్టుగా ఉందని విమర్శించారు రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన పోరాటాలను కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడం కోసం ఈ మహాసభలు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారులి

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నర్సింలు సిపిఎం పార్టీ సంగారెడ్డి కార్యదర్శి ఎం, యాదగిరి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బాలరాజ్, శ్రీనివాస్, శోభా, సువర్ణ నాయకులు నర్సింలు హనుమంతు సురేష్ నాగభూషణం మహేష్ యాదయ్య నారాజు తదితరులు పాల్గొన్నారులి

# సమాజం ఎలా ఉంది?

**సత్యమేవ జయతే** –సమాజం అంటేమానవులుకలిసిమెలసి పరస్పర సహకారమందించుకొంటూ,సమిష్టిగా జీవిస్తుండే నిర్దిష్ట సమూహాం.సమాజం ఒకటి కంటే ఎక్కువ మంది వ్యక్తులతో కూడిన నిర్దిష్ట సమూహాన్ని, సమాజం అంటారు.అలాగే వారు సభ్యులుగా ఉన్న విస్తృత సమాజాన్ని కూడా సూచిస్తుంది. విడిగా సాధ్యమయ్యే దానికంటే సమూహంగా ఎక్కువ ప్రయోజనాలను పొందడానికిప్రజలు, సమాజాలను ఏర్పరుచు కున్నారుమానవ తొలి దశలో మానవులు సమూహాలుగా జీవించారని చరిత్ర తెలుపుతోంది. ఆదిమ మానవ సమాజంలో కులాలు లేవు. మతాలు లేవు.అందరూ కలిసి వేటాడేవారు.వేటాడిన మాంసాన్ని అందరూకలిసి భుజించేవారు.వివాహాలు లేవు. విడాకులు లేవు.చట్టాలు లేవు. భూతగాదాలు లేవు.డబ్బు కోసం మోసాలు లేవు.హత్యలు లేవు. హెచ్చు తగ్గులు లేవు.ఆడామగా విచక్షణ లేదు.ఎవరు ఎవరితో నైనా స్వేచ్ఛగా సమానత్వంగా ఉండవచ్చును. ఇది ఇది ఒక రకమైన సమసమాజ జీవనమని చెప్పవచ్చు.మన సమాజంలో మనుషులంతా ఒక్కటే అన్న భావన లేదు.సమాజంలోని మనుషుల మధ్య విడదీయలేనంతగా కుల,మత దైవ అసమానతలు ఉన్నాయి.మనుషులు కులం పేరుతో, మతం పేరుతో, అగ్రవర్ణాల పేరుతో, నిమ్నకులాల పేరుతో విభజించబడ్డారు.ఒక మనిషిని ఇంకో మనిషి దోపిడీ చేసే విధానం ఉంది.బలవంతుడు, బలహీనుడి పై ఆధిపత్యం చెలాయించే దుర్మార్గపు విధానం ఉంది.ఆర్థిక సమానతలు లేవు సామాజిక న్యాయం లేదు.సమాజం నిండా మోసగించే వారు ఉన్నారు మోసపోయేవారు ఉన్నారు.అన్ని కులాల వారు ఉన్నారు అన్ని మతాలవారు ఉన్నారు. కానీ కులమత వర్గ వర్ణ రహిత మనిషి మాత్రం లేదు.ప్రపంచంలో అన్ని దేశాల సమాజాల కన్నా మన దేశప్రజలు విద్యలో వెనుకబడి ఉన్నారు. మన దేశంలో కేవలం 40 శాతం మంది మాత్రమే అక్షరాస్యులుగా ఉన్నారు.సామాజిక వ్యవస్థ అస్తవ్యస్తం కావడానికి ఇది ఒక కారణంగా చెప్పవచ్చు.అలా అని అదే పూర్తి కారణం కాదు.మనం ఉన్న సమాజాన్ని,మన చుట్టూ ఉన్న సమాజాన్ని దగ్గరగా పరిశీలించినట్లయితే, రైతులున్నారు, వ్యాపారస్తులున్నారు, డాక్టర్లున్నారు, ఇంజనీర్లున్నారు, ఉపాధ్యాయులున్నారు, వివిధ వృత్తుల వాళ్ళు ఉన్నారు కానీ "మనిషి"అనే వాడు కరువైనాడు. కొందరు విద్యావంతులైన ఉపాధ్యాయు,డాక్టర్లు, లాయర్లు,ఇంజనీర్లు,శాస్త్రవేత్తలు కూడా సహేతుకంగా ఆలోచించడం లేదు.మతం విషయంలో, దేవుని విషయంలో, సంప్రదాయాల విషయంలో,ఆచారాల విషయంలో, మూఢత్వం,అజ్ఞానంలో ఉన్నారు.

మూఢాచారాలు పాటిస్తున్నారు.ఇలా అయితే దేశం వైజ్ఞానికంగా ఎప్పుడు? ఎలా ముందుకు పోతుంది?సమాజాన్ని అర్థం చేసుకోవడంలో ప్రజలు పూర్తిగా విఫలం అవుతున్నారు.లంచగొండితనం, అవినీతి,అక్రమాలు,దౌర్జన్యాలు, హింస నానాటికీ పెరిగిపోతున్నవి.మతం సూచించిన న్యాయమే, ధర్మమే,మత నియమాలే సమాజంలో ఆచరణలో ఉన్నాయి.మతాల ధర్మమే తప్ప,మానవ ధర్మం మచ్చుకైనా కానరావడం లేదు.సైన్స్ విజ్ఞానము, కేవలము మనిషి తన అవసరాలకి వాడుకుంటున్నాడు తప్ప,సైన్స్ యొక్క విజ్ఞానము, సైన్స్ యొక్క గొప్పతనము, దాని తత్వము గ్రహించక తన జీవితానికి అన్వయించుకోవడం లేదు.

స్త్రీలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు సజీవ దహనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి.

,మహిళలపై అణచివేత సమాజంలో తీవ్ర స్థాయిలో ఉంది.

దేశవ్యాప్తంగా ప్రతిరోజూ మహిళలపై 93 అత్యాచార, 128 హత్యలు, 415 లైంగిక వేధింపుల కేసులు నమోదు అవుతున్నాయి.

ఇన్ని జరుగుతున్నా ప్రభుత్వాలు ఏమాత్రం స్పందించడం లేదు.

ఈ క్రమంలో అరెస్ట్ చేసిన వారిని ఎన్ కౌంటర్ చేయాలని, బహిరంగంగా ఉరి తీయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కానీ ఉరి తీయడం,మరియు ఎన్కౌంటర్లు ఈ సమస్యకు పరిష్కారం కాదని ప్రభుత్వాలు భావిస్తున్నాయి.

సినిమాలలో, స్త్రీలను ఆటవస్తువుగా,అర్ధనగ్నంగా,

అశ్లీల పదారలతో కూడిన నృత్యాలు.

గుడ్డ పేలికల దుస్తులతో చూపెట్టడం ఒక కారణమని చెబుతున్నారు.

మత గ్రంధాలలో తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలు, ఆచారాలు, స్త్రీల పట్ల చూపిన నిర్లక్ష్యం నిరాదరణ కూడా వీటికి ఉదాహరణగా చెప్పవచ్చు వీటిని ఒక కారణం గా చెప్తున్నారు.

సమాజంలో సగ భాగం జనాభా కలిగి ఉన్న స్త్రీల విషయంలో రాజకీయ రంగంలో, ఆర్థిక రంగంలో మరియు ఇతర రంగంలో వారికి రావాల్సిన వాటా వారికి లభించడం లేదు. వారిపట్లతీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. వారి హక్కులకు భంగం కలిగిస్తున్నారు అణిచివేతకు గురి చేస్తున్నారు.

కనీసం ఒక మనిషిగా అయినా చూడడం లేదు. కేవలం పురుషుని అవసరాలు తీర్చే ఆటబొమ్మగా, విలాస వస్తువుగా పరిగణిస్తున్నారు.

మనిషి చంద్రమండలానికి పరుగులు పెడుతున్నాడు.కానీ పక్కనున్న తోటి మనిషి పట్ల అసహ్యకరమైన భావన, నిర్లక్ష్యతను ప్రదర్శిస్తున్నాడు.

మన సమాజం భౌతికంగా వైజ్ఞానికంగా ముందడుగు వేసింది ఎంతో అభివృద్ధి సాధించాం. కలలోనైనా ఊహించని అభివృద్ధిని సాంకేతికంగా సాధించుకున్నాం.

వాయు వేగాన్ని మించిన వాహనాలు సమకూర్చుకున్నాం.

కట్టుబొట్టు,దుస్తులు,నడవడిక తీరు మార్చుకున్నాము.

"పారిశ్రామిక విప్లవం"తో వివిధ రకాల పరిశ్రమలను స్థాపించుకుని మన సుఖం కోసం ఎన్నో రకాలైన వస్తువులు తయారు చేసుకుంటున్నాం.

"హరిత విప్లవం" తో వ్యవసాయ రంగంలో ఎన్నెన్నో నూతన ఆవిష్కరణలు తయారు చేసుకున్నాము.

అసాధ్యమనుకున్న గగన ప్రయాణాన్ని సుసాధ్యం చేసుకున్నాము.

కానీ మనుషుల భావాల్లో మాత్రం మార్పు సాధించుకో లేకపోయాము.

మనిషిలో,స్వార్థపరత్వం అనకొండలా పెరిగి మనిషిని చుట్టుముట్టి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది.

సమాజంలో మోసగించేవారు అధికము అవుతున్నారు. అదే క్రమంలో మోసగించ బడేవారు కూడా పెరుగుతున్నారు.

మనిషిలో మనం చూస్తున్న నవ్వులు నిజమైన నవ్వులు కావు.

ఏడుపులు నిజమైన ఏడుపులు కావు.

అవి ఎదుటి వ్యక్తిని మోసం చేసి తన అవసరాలు తీ%శ్రీ%ర్చుకోవడానికే నటిస్తున్నాడు.

సమాజంలో పెట్టుబడిదారీ వ్యవస్థ ఉంది. అతి కొద్దిమంది పెట్టుబడిదారులు కోట్లాది ప్రజలపై అధికారం చెలాయిస్తున్నారు.

నేటి సమాజంలో మనిషి తత్వం మాయమయి,అట్టి స్థానంలో పశువు కన్నా హీనమైన తత్వం మనిషి లో ప్రవేశించింది.

మనిషిలో ఉండే సహజ లక్షణమైన హేతువు, విచక్షణ, జ్ఞానం,వివేకం,సహకారం ఇలాంటివి కనుమరుగైపోతున్నవి.

సమాజంలో మనుషుల మధ్య అసమానతలు, ఉచ్చ నీచ తారతమ్యాలు పెరిగి పోయినవి.

మనిషి పట్ల గౌరవము,ఆప్యాయత, అనురాగం, ప్రేమ తత్వము క్రమంగా అడుగంటిపోతున్నవి.

ఆధునికత, ఆధునిక విజ్ఞానం ఎంతగా పెరిగిపోతున్నదో, అంతగా మానవత్వం తగ్గిపోతుంది.

మనిషి భౌతికంగా వేష భాషలు,మాట తీరు, నడకతీరు మారిందే తప్ప, కొన్ని వేల ఏళ్లనాటి మానసిక భావనలు ఇంకా మారలేదు.

మానవుడు సుఖాల కోసం అన్వేషణ చేస్తున్నాడు. తన సుఖం కోసం శాస్త్ర విజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించుకొని, అత్యంత సుఖప్రదంగా జీవించాలని భావిస్తున్నాడు.

అందుకోసం విజ్ఞానాన్ని తామరతంపరగా ఉపయోగిస్తున్నాడు.కష్టపడకుండా



జీవనం సాగించాలని మనిషి ఆలోచన చేస్తున్నాడు. అందుకోసం అనేక వస్తు సముదాయాన్ని సృష్టించుకుంటున్నాడు. ఈ క్రమంలో తన తోటి మనిషిని పట్టించుకోవడం లేదు.

"తోటి మనిషి కూడా తన లాంటి మనిషే" అన్న భావన క్రమక్రమంగా మనిషిలో తగ్గిపోతున్నది.

తన సుఖమే తన స్వార్థమే ప్రధానంగా చూసుకుంటున్నాడు.

మనిషి తన వెనకటి భావాలను మార్చుకోవడం లేదు.

మనిషి ఆనాడు ఊహించిన దైవ రూపాలను, ఆచారాలను, సంప్రదాయాలను,అజ్ఞానానికి విలువ నిచ్చి అవి నిజమని, అవే పవిత్రములని ఇప్పటికి కూడా వాటికే ప్రాధాన్యం ఇస్తున్నాడు.

రోజు రోజుకి పెరిగిపోతున్న సైన్సు వేల ఏళ్ల నాటి ఊహ రూపాలను ఆచారాలను సంప్రదాయాలను తప్పు అని తేల్చినా, వాటికి సాక్ష్యాధారాలు లేవని నిరూపించినా,అవన్నీ అవాస్తవాలని రుజువు చేసినా ఇంకా మనుషుల్లో వేల ఏళ్లనాటి భావాలు గూడు కట్టుకొని,నిర్మూలించ లేనంతగా అలాగే ఉన్నాయి.

వేల ఏళ్ల నాటి మానవుడు ప్రకృతి సంఘటనలకు కారణం తెలియకుండా ఏర్పరచుకున్న దైవ రూపం నిజానికి అబద్ధమని అవాస్తవమని తెలిపిన ఇంకా ఇంకా అట్టి దైవ రూపాలను వదల లేకున్నాడు.

మనిషికి అందిన సైన్సు జ్ఞానాన్ని, మూఢాచారాలను మూఢనమ్మకాలను స్థిర పరుచుకోవడానికి మాత్రమే ఉపయోగిస్తున్నాడు.

ప్రపంచం, విజ్ఞానం వైపు పరుగులు పెడుతుంటే మన దేశంలోని 99 శాతం ప్రజలు మాత్రం వేల ఏళ్ళ నాటి మత గ్రంథాలను, మత నియమాలను, మతాచారాలను ఆనాడు మనుషులు ఊహించిన దేవతలను పూజించుకుంటూ, ఆరాధించుకుంటూ, మూఢత్వం,అజ్ఞానంలో ఉంటున్నారు.

మనుషులను హేతుత్వంతో ఆలోచించకుండా, నిజాలను గ్రహించే సమయం ఇవ్వకుండా, కొన్ని స్వార్థపర శక్తులు, స్వార్థంతో, పరాన్నబుక్కులు గా బతికే సోమరులు, ప్రజల అమాయకత్వాన్ని అజ్ఞానాన్ని సొమ్ము చేసుకునే దోపిడీదారులు, మరియు మూడత్వాన్ని,మూర[illegible]త్వాన్ని, అహేతుకతను, అజ్ఞానాన్ని బోధించే మత గ్రంధాలు ప్రజల్లోని అజ్ఞానాన్ని అలాగే ఉంచాలని ప్రయత్నం చేస్తున్నాయి.

సమాజం ఉండవలసిన విధంగా లేదు.

అనేక అవాంఛిత ధోరణులు, అసహజ ,

ఆహేతుక విధానాలు నిండి ఉన్నవి.

దీని వల్ల సామాన్య ప్రజానీకం తమ కష్టార్జితాన్ని, తమ విలువైన సమయాన్ని ఆత్మగౌరవాన్ని కోల్పోతున్నారు. మనుషుల్లో సమానత్వం లేకుండా పోతుంది. సమాజంలో ఇలాంటి దుష్ట భావనలకు కారణాలు ఏమిటో చూద్దాం.

1) మత గ్రంధాలు,

అసహజమైన, అహేతుకమైన, ఊహాజనిత మత గ్రంథాల కట్టుబాట్లు, నియమాలతో నిండిన మత గ్రంధాలను నమ్మి ప్రజలు అజ్ఞానంలో ఉండిపోతున్నారు. మత గ్రంధాలు, పురాణేతిహాసాలు, వేదాలు వీటి ప్రభావంతో మానవుడు పురాణ పురుషుల పాత్రలను దైవాలుగా భావించి పూజించడం మొదలు పెట్టిన తర్వాత అస్తిత్వవాదం ప్రారంభమైంది.

మత గ్రంధాలలో ప్రవచించిన ధర్మమే ధర్మమని, పురాణాల పాత్రలన్నీ దైవాంశ సంభూతులని, వారిని అనుసరించాలన్న పండితుల మాటలు విని ప్రజలు మత గ్రంధాలను పవిత్రమైనవిగా భావిస్తున్నారు.

ప్రజలలో స్వయం ఆలోచన లేకనే ఇలాంటి వాటిని అనుసరిస్తున్నారు.

తర్వాత భౌతికవాదం ఆతర్వాత చార్వాక, జైన బౌద్ధ వాదనలు బయల్దేరిన తరువాత అస్తిత్వవాదం కొంత మరుగున పడిపోయింది.

తర్వాత కొందరు బ్రాహ్మణపండితులు రాజుల సహకారముతో సనాతన వాదులు మరల బౌద్ధాన్ని నిర్వీర్యం చేసి తిరిగి సనాతన వాదం సమాజంలో స్థిరీకరించడానికి దౌర్జన్యంతో బౌద్ధ భిక్షువులను సంహరించారు. మిగిలిన బౌద్ధ భిక్షువులు ఇతర దేశాలకు పారిపోయారు. మరల సనాతన వాదం వేగం పుంజుకుంది.

ప్రజలు మతం, మత గ్రంథాల ప్రభావముతో వాటిని ప్రచారం చేసే ఆస్తికుల చర్యలతో ప్రజలు ఇంకా అసహజ, అజ్ఞాన పూరితమైన భావన లోనే ఉన్నారు.

ప్రస్తుతం సమాజంలో అస్తిత్వవాదం బలపడి ఉంది.

2) దైవ భావన

సైన్స్ అభివృద్ధి చెందినను వైజ్ఞానిక దృక్పథం పెరిగిపోయినను అధిక సంఖ్యాకులైన ప్రజలు ఇప్పటికీ మత గ్రంధాలు నిజమని పురాణ పాత్రలు దేవుళ్ళని వారి విగ్రహాలను పెట్టి,కోట్లాది రూపాయలతో గుళ్ళు కట్టి నిరంతరం, నిత్యం పూజాదికాలు నిర్వహించి కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతూ ప్రజాధనాన్ని వ్యర్థం చేస్తున్నారు అజ్ఞానాన్ని పెంచి పోషిస్తున్నారు.

కానీ దైవం ఉన్నట్టుగా ఏ మతం వారు నిరూపించ లేకపోయారు ఉన్నట్టుగా సాక్ష్యాధారాలు, ఉనికి లేదు. వేల ఏళ్ల నాటి నుండి ఇప్పటివరకు కూడా దేవుడు ఉన్నట్టుగా ఎవరికీ,ఏ విధమైన సూచనలు లభించలేదు.

సమాజంలో 90 శాతానికి పైగా ఇదే భావనలో ఉన్నారు ఇదే దేశాభివృద్ధికి పెద్ద ఆటంకంగా తయారయింది.

3) సమాజ విధ్వంసంలో పాలకులదే ప్రధాన పాత్ర:-

మనది ప్రజాస్వామ్య దేశం అని గొప్పగా ప్రకటించుకున్నాము.

ప్రజాస్వామ్యం అంటే "ప్రజల కొరకు,ప్రజల చేత పరిపాలింపబడు ప్రభుత్వం"అని అర్థం.

కానీ ప్రజాస్వామ్యం అర్థమే మారిపోయింది. ప్రజాస్వామ్య స్థానంలో నాయక స్వామ్యం,

పార్టీ స్వామ్యం, నియంతృత్వ పరిపాలన కొనసాగుతూ వస్తున్నది.

మనం ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రాసుకున్నాము.

రాజ్యాంగం ప్రకారం ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటున్నాము.

ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబుదారీగా ఉండటంలేదు.తమ స్వార్థం కోసమే , తమ కోసమే తమ పదవి నిలుపుకోవడాని కోసమే, తాము అధికారం చెలాయించడానికి ప్రభుత్వ వ్యవస్థలను తమకు ఇష్టమైన రీతిలో వినియోగించుకుంటున్నారు.

అదేమని ప్రశ్నించే అధికారం ప్రజలకు లేదు.

ఉచిత, ఆకర్షణీయమైన పథకాలతో ప్రజలకు ఆశలను కల్పించి, ఆకర్షించుకొని ఓట్లు వేయించుకొని.అధికారం చేజిక్కించుకుంటున్నారు.

ప్రజలు తాము ఉచితాలకు ఆశపడి, అలవాటుపడి అదే అభివృద్ధి అనుకొని దేశ ప్రగతికి, రాష్ట్ర ప్రగతికి తీరని నష్టం కలిగిస్తున్నామని అనుకోవడం లేదు.

ఉచిత మరియు ఆకర్షణీయమైన పథకాలు తాత్కాలిక ప్రయోజనాలను కలిగిస్తాయి తప్ప, శాశ్వతమైన,నిర్మాణాత్మకమైన ప్రగతికి దోహదం చేయవు. పాలకులు ప్రజల నాడి పట్టుకుని వారి మానసిక తత్వాన్ని,ఆలోచనా రాహిత్యాన్ని తమ స్వార్థానికి అనుగుణంగా వాడుకుంటున్నారు.

ప్రజల్లో నిర్మాణాత్మకమైన ఆలోచనలు లేవు పాలకుల యొక్క దుర్నీతికి,స్వార్థానికి ప్రజలు "యధా రాజా తథా ప్రజా"అన్నట్టు తాము వారి అవినీతిలో భాగమై పోతున్నారు.

ప్రజా సేవ చేయాల్సిన పాలకులు ప్రజలను మోసగించడంలో మాట మార్చడంలో, అబద్ధాలతో, తమ అధికారాన్ని,పదవులను కాపాడుకుంటున్నారు.

కొందరు అధికారులు లంచగొండితనం అవినీతికి పాల్పడుతున్నారు. ప్రజలు కూడా అలవాటు పడి లంచాలు ఇచ్చి పనులు చేయించుకుంటున్నారు.

సమాజంలో అవినీతి విషంలా పాకిపోయింది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 52%ఖ(ష్ట%) ప్రకారం ప్రభుత్వం ప్రజల్లో వైజ్ఞానిక దృక్పథాన్ని ప్రచారం చేయాలి.

కానీ పాలకులు అలా ప్రచారం చేస్తే తమ ఉనికి ప్రశ్నార్థకం అవుతుందని, తమ పదవులకు భంగం కలుగుతుందని, ప్రశ్నించే వారు ఎక్కువవుతారని, తమ లాభాలు తగ్గిపోతాయని ప్రచారం చేయడం లేదు.అందువల్ల ప్రజలు వైజ్ఞానిక దృక్పథం అలవర్చుకోవడంలేదు.పాలకులు ఆచరించిన మత ప్రచారాలు, మత సంప్రదాయాలను ప్రజలు ఆచరిస్తున్నారు.

ప్రజలు అజ్ఞానంలో, అమాయకత్వంలో

మతమూఢత్వంలో అజ్ఞాన పూరితమైన దైవభావనలో,ఆలోచన రాహిత్యంలో ఉంటేనే ప్రభువులకు లాభం.

అందుకే వారు కులాలను, మతాలను,

దేవుడిని ప్రజల్లో ప్రచారం చేయడానికి తోడ్పడుతారు.

మూఢత్వాన్ని అజ్ఞానాన్ని ప్రచారం చేసే వారికి ఉత్సాహాన్ని, ప్రోత్సాహాన్ని అందజేస్తారు.

"మద్యపానం ధూమపానం ఆరోగ్యానికి హానికరం" "ధూమపానం క్యాన్సర్ కారకం"అని టీవీలలో, సినిమాలలో పేపర్లలో ప్రభుత్వాలు ప్రచారాలు చేస్తున్నాయి.

కానీ మద్యపానానికి,సిగరెట్ల తయారీకి లైసెన్సులు ఇచ్చి తయారు చేయడానికి అనుమతి ఇస్తారు. పాలకుల దుర్నీతికి ఇది నిదర్శనం కాదా?

మద్యపానం వల్ల ఎన్నో కుటుంబాలు, ధూమపానం వల్ల ఎందరో రోగాలకు గురవుతున్నారు. ప్రజలు ఆరోగ్యానికి దూరమవుతున్నారు.

అయినా పాలకుల చీమ కుట్టినట్లయినా లేదు.

ఇది సమాజాన్ని నాశనం చేయడం కాదా?

పాలకులు జాతరలు, దేవుళ్ళ కళ్యాణాలు, బ్రహ్మోత్సవాలు, చండీ యాగాలు, పూజలు, యజ్ఞాలు, అర్చనలు లాంటి వాటిలో ప్రత్యక్షంగా పాల్గొంటారు.

కొత్త దేవాలయాలు నిర్మించడానికి,

ఉన్న దేవాలయాలను పునరుద్ధరించడానికి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారు.

"సర్వ మత సామరస్యం"పేరుతో అన్ని మతాలను ఆదుకుంటామని, కులాల కాపాడటానికి కులాల వారీగా భవనాలు కట్టించడం, దేవాలయాలకు ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు పెట్టడం లాంటి కార్యక్రమాలతో ప్రజల భావాల్లో గల మూఢత్వాన్ని, అజ్ఞానాన్ని చెదిరి పోకుండా కాపాడుతుంటారు.

ఇలాంటి అహేతుక భావాలు,కార్యక్రమాలతో

ప్రజలను అజ్ఞానంలో ఉంచి తమ పబ్బం గడుపుకుంటున్నారు.

ప్రశ్నించిన వారిని హత్యలు చేయిస్తున్నారు. జైల్లో వేస్తున్నారు.

ఈ విధంగా పాలకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలను అజ్ఞానంలో ఉంచుతున్నారు.

ఇక కొందరి ప్రజాప్రతినిధుల మాటలకు అంతులేదు . ఆధారాలు లేవు "ఇప్పటి ఆధునిక విజ్ఞానమంతా తమ మత గ్రంథాల్లో ఉందని, ఏనాడో మనవాళ్ళు కనిపెట్టారని,

పూర్వము విమానాలు ఉండేవని, రావణుడు గొప్ప ఇంజనీరు అని రావణుని దగ్గర పుష్పకవిమానం ఉండేదని,రావణవధ అనంతరం

రామలక్ష్మణులు సీతతో సహా పుష్పక విమానంలోనే అయోధ్యకు వెళ్లారని,

శస్త్ర చికిత్సలు కూడా ఉండేవని,వినాయకుడి తల అతికించడం శస్త్ర చికిత్స ఉందని ఉదాహరణగా చెబుతారు.

ఈ విధమైన అజ్ఞాన పూరిత ప్రకటనలతో ప్రజలను అజ్ఞానం లోనే ఉంచుతున్నారు.

ఇక అత్యంత, ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే మన విజ్ఞానాన్ని, మనసాంకేతికతను ఇతర దేశాలవారు దొంగతనంగా తీసుకువెళ్లి ఆవిష్కరణలు చేస్తున్నారని పిచ్చిమాటలతో ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసిన నాయకులు ప్రజలను పీడించి,తాము మాత్రం సుఖభోగాలు అనుభవిస్తున్నారు.ప్రజల్ని అజ్ఞానంలో. మతానికి,దేవుడికి తమకు బానిసలుగా చేసుకుంటున్నారు.

4) చలనచిత్రాలు (సినిమాలు)

మొట్టమొదటగా తోలు బొమ్మల ఆటతో ప్రారంభమైన ఈ కళ రానురాను సాంకేతికత అందుకొని, నేటి సినిమాగా,చలనచిత్రంగా ఆవిర్భవించింది. రూపు దిద్దుకున్నది.

సినిమా అనేది ఒక శక్తివంతమైన కళ.

ప్రజల భావాలను మార్చగలిగి, ప్రజల్లోకి అత్యంత వేగంగా చొచ్చుకుపోయే ఒక సాధనం.

అటువంటి సినిమా పుక్కిటి పురాణాలతో, అసంబద్ధమైన,అసహజమైన భావాలతో ప్రారంభమైంది.

అలా పుక్కిటి పురాణాలతో ప్రారంభమైన సినిమా కళ సామాజిక సమస్యలను ప్రతిబింబించే స్థాయికి ఎదిగింది.

కానీ కొద్ది కాలం గడిచిన పిదప హింస,దౌర్జన్యం,ప్రేమ లాంటి మానసిక ఉద్వేగాలు అనే అవలక్షణాలతో సినిమాలు తయారవుతున్నాయి.

ప్రజలకు తప్పుడు సంకేతాలు,తప్పుడు సందేశాలు ఇస్తున్నాయి ప్రేమ, హింస,దౌర్జన్యం ఇవి నేటి సినిమాల్లోని అంశాలు.

మత బోధనలతో, దైవ భావనతో,పెట్టుబడిదారీ వ్యవస్థకు కొమ్ముకాసే విధంగా సినిమాలు తయారవుతున్నాయి.

5) ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా.

ఏవైనా సంఘటనలు విషయాలు సమాజంలో జరుగుతున్న మంచి చెడులు త్వరగా ప్రజలకు తెలియాలంటే ఎలక్ట్రానిక్ మీడియా అత్యంత వేగంగా అందజేస్తుంది. ప్రపంచంలో ఏ మూల ఏ సంఘటన జరిగిన క్షణాలలోనే ప్రపంచమంతా తెలిసిపోతుంది.

ఇంతటి శక్తివంతమైన మీడియా (మాధ్యమము) ప్రజలకు విజ్ఞానాన్ని అందించాలి సత్ప్రవర్తన, సచ్ఛీలతను నేర్పాలి కానీ ఊహలతో అల్లిన పురాణములను మత గ్రంథాలను ఆధారంగా చేసుకుని అందులోని పాత్రలను దేవుళ్ళుగా,అవి నిజంగా జరిగినవని,పనిగట్టుకొని,తమ లాభాపేక్షతో అజ్ఞానాన్ని,మూఢత్వాన్ని,అబద్ధాలను ప్రజల్లో విరివిగా ప్రచారం చేస్తున్నది.

హేతుబద్ధమైన విషయాలను ప్రజల అభివృద్ధికి కావలసిన జ్ఞానాన్ని,ప్రజలు స్వేచ్ఛగా,సమానంగా ఉండటానికి దోహదం చేసే విషయాలను కానీ ప్రచారం చేయడం లేదు.

టీవీలలో ప్రదర్శించే సీరియల్లలో,సంస్కృతి సంప్రదాయాలను రక్షిస్తున్నా మని కల్లబొల్లి మాటలతో,దుష్ట సంప్రదాయాలను, కుసంస్కృతిని విరివిగా ప్రజల్లోకి వదులుతున్నారు.

సమాజానికి తప్పుడు సంకేతాలు పంపిస్తున్నారు.

అవలక్షణాలతో కూడిన సమాజ నిర్మాణానికి దోహదం చేస్తున్నారు.

ప్రింట్ మీడియాలో కూడా మెరుగైన సమాజాని కి అవసరమైన విషయాలను ప్రచారం చేయడంలేదు.

దిన పత్రికలు ఏదో ఒక రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేస్తున్నాయి. పార్టీల విధానాలను,ప్రచారం చేస్తున్నాయి

అంతే కానీ ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి తగు సూచనలను అందజేయడం లేదు.

ప్రజలకు తప్పుడు సమాచారాన్ని చేరవేస్తూ అజ్ఞానం అజ్ఞానం గా మత ధర్మమే మానవ ధర్మంగా ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నాయి

6) మేధావుల ఉనికి.

"మేధావుల స్తబ్దత దేశానికి ప్రమాదకరం"

ఈ మాట అన్నది మేధావులే.

మేధావుల నిశ్శబ్దం వల్ల,

వారు ప్రజాక్షేత్రంలోకి రాకపోవడం వల్ల,

ప్రజల్లోని మూఢవిశ్వాసాలు,అజ్ఞానం అలాగే కొనసాగుతూ వస్తున్నది.

మేధావులు ప్రజాక్షేత్రంలోకి రాకపోవడం వెనుక వారికి రాజ్యహింస భయం ఎక్కువగా ఉన్నది. ప్రభువులను ప్రశ్నిస్తే తమకు తమ కుటుంబానికి హాని కలుగుతుందని భయపడుతున్నారు.

ఈ భయమే వారిని గడపదాటనివ్వడం లేదు.

ప్రశ్నించిన వారిని హేతువాదాన్ని ప్రజల్లో ప్రచారం చేయాలనుకునే వారిని ప్రభుత్వాలు కొందరిని గొంతు నొక్కడం చంపేయడం లాంటి సంఘటనల వల్ల మేధావులు భయపడుతున్నారు.

కానీ ఎన్నాళ్ళు జంకు?

భయపడితే ఇంకా భయ పెట్టించే వారు

అధికమ వుతుంటారు.

అందుకే సమాజంలో

మేధావుల ఉనికి ప్రశ్నార్థకమైంది.

సమాజంలోని ఉపాధ్యాయులు, అధ్యాపకులు, డాక్టర్లు,ఇంజనీర్లు,న్యాయవాదులు,శాస్త్రవేత్తలు, పరిశోధకులను మేధావులుగా పరిగణిస్తుంటారు.

వారు వివిధ కారణాలచే తమకున్న మూఢత్వాన్ని వదలలేకున్నారు.అర్థంలేని, ఆచారాలను, సంప్రదాయాలను పాటిస్తూనే ఉన్నారు,అందరు కాదు కానీ కొందరు మాత్రం అదే భావనలో ఉన్నారు.

వారిని ఉన్నత విద్యావంతులుగా, మేధో వంతులుగా చూస్తున్న ప్రజలు వారి విధానాలనే అనుసరిస్తున్నారు.

వారిని ఆదర్శంగా తీసుకుంటున్నారు.

వారి విద్య కేవలం బతుకు తెరువు కోసమో, జీతభత్యాల కోసం మాత్రమే ఉపయోస్తున్నారు తప్ప శాస్త్రీయ దృక్పథం వారిలో లేదు.

శ్రీహరికోటలో రాకెట్ నమూనా తయారు చేసి, దేవుని ముందు పెట్టి పూజించడం, శాస్త్రవేత్తలు బాబాల,స్వామీజీల కాళ్లపై పడి సాష్టాంగ దండ ప్రణామాలు చేయడం, గుళ్ళకు,గోపురాలకు తిరగడం ఇవన్నీ కూడా మేధావుల మూఢత్వం లోని భాగాలే.

ఇక సైన్సుని చదివి,ఎన్నో డిగ్రీలు తీసుకొని పాఠశాలల్లో,కళాశాలల్లో,యూనివర్సిటీల్లో పనిచేసే కొందరు ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాఠశాల, కళాశాల, యూనివర్సిటీ విద్యార్థులకు వైజ్ఞానిక దృక్పథంతో విద్యను బోధించడం లేదు. కేవలం డిగ్రీలు సంపాదించడానికి అన్నట్టుగా విద్య బోధిస్తున్నారు.

మేధావులు తమ జంకు గొంకు విడిచిపెట్టి,ధైర్యంగా ప్రజల్లోకి వచ్చి సామాజిక స్థితిగతులను అవగాహన కల్పించాలి.

7) బాబాలు, స్వామీజీలు, అమ్మలు

మనదేశంలో చూసినా,రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా బాబాలు,స్వామీజీలు , అమ్మలు,మంత్రగాళ్ళతో నిండిపోయి ఉన్నాయి ప్రజల అమాయకత్వాన్ని, అజ్ఞానాన్ని అసరాగా తీసుకొని,లేనిపోని కల్లబొల్లి మాటలు కల్పించి, వారి బలహీనతలను గుర్తించి, "దేవుడున్నాడని మేము స్వామీజీలమని, సరాసరి దేవునితో మాట్లాడతామని,దేవుని కృప మాకు ఉన్నదని మమ్ముల దర్శించుకుంటే, పాద పూజ చేసుకుంటే దేవుడు మిమ్మల్ని కరుణిస్తాడని, కాపాడతాడని"

ప్రజల యొక్క ధనాన్ని,సమయాన్ని, వారి స్వలాభం కోసం,వారి స్వార్థం కోసం ప్రజలను వంచించి దోపిడీ కొనసాగిస్తున్నారు.

"ప్రజల అజ్ఞానం, మూఢత్వమే" పెట్టుబడిగా కోట్లాది రూపాయలు సంపాదించి,

విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు.

ప్రజలు వారి మోసాన్ని,వంచనను గ్రహించక, ఆలోచించక నమ్మి తమ కష్టార్జితాన్ని వారి పాదాలపై పోసి నిరుపేదలుగా మారుతున్నారు.

ఇక వైజ్ఞానిక స్పృహ సమాజంలో ఎలా కలుగుతుంది?

బాబాల స్వామీజీల ఆకృత్యాలు, దారుణాలు, లైంగిక వేధింపుల కేసులో అరెస్టు కాబడి ఎంతో మంది జైళ్లలో ఉన్న విషయాలను చూస్తున్నాము.

అయినా కూడా ప్రజల్లో వారిపట్ల నమ్మకం తగ్గలేదు. వారి మాటలకు ప్రజలు మోసపోతూనే ఉన్నారు.ఆర్థికంగా నష్టపోతూనే ఉన్నారు.

ప్రభుత్వాలు పూనుకొని అటువంటి బాబాలను, స్వామీజీలను అరెస్ట్ చేసి , అట్టి విధానాలను అనుసరించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి.

8) దెయ్యాల మాంత్రికులు

దేవుడు ఉన్నాడని, దేవుడు ఉంటే దెయ్యాలు కూడా ఉంటాయని ప్రజల్లో ప్రచారం చేసి ప్రజలను భ్రమల్లో ముంచి కొందరు తాము దయ్యాలను పారద్రోలు తామని లేనిపోనివి కల్పించి చెప్పి,

ఏ అనారోగ్యాలు అయినా అది దయ్యం పట్టిందని, ఏవో అస్పష్టమైన మంత్రాలు చదువుతూ తాము దెయ్యాల మాంత్రికుల మని ప్రకటించుకుంటున్నారు.

ప్రజలు తమకు కలిగిన శారీరక, మానసిక ఆరోగ్యాలకు, దయ్యాలే కారణమని, మాంత్రికులు గా చలామణి అవుతున్న వారు చెప్పిన మాటలు విని, వేలాది రూపాయలు వారికి సమర్పించుకుంటున్నారు.

దారుణంగా మోసపోతున్నారు.

ఇక వ్యాపారస్తుల కల్తీ నేరాలు, చిట్టీల పేరుతో ఎంటర్ ప్రైజె స్,లాంటి సంస్థల స్థాపించి ప్రజలకు అధిక వడ్డీ ఆశ చూపించి,ప్రజల్ని మోసగిస్తున్న సందర్భాలు మన సమాజంలో విరివిగా చూస్తున్నాము.

సైబర్ నేరాలు కొత్త కొత్త విధానాలతోప్రజల్ని మాయమాటలు చెప్పి ప్రజల నుండి కోట్లాది రూపాయలు కొట్టేస్తున్న విషయాలను

మనం రోజు పేపర్లో చూస్తున్నాము.

తమ భవిష్యత్తు తాము తెలుసుకోలేని మూరు[illegible]లైన జ్యోతిష్యులు.

భూమి గుండ్రంగా ఉన్నదని, అలాంటి దానికి మూలలు ఎలా ఉంటాయని, కనీస జ్ఞానం లేని, ఆజ్ఞానులైన వాస్తు నిపుణులు,

గోడలు మారిస్తే గొడవలు తగ్గుతాయి,సంపదలు వచ్చి పడతాయి అని అజ్ఞానంగా

చెప్తారు.

**చేతిలో గీతలు బట్టి చెప్పే హస్తసాముద్రికులు.**

పేరులో ఒక అక్షరం మార్చుకుంటే కోరిన కోరికలు సిద్ధిస్తాయని చెప్పే దోపిడీ పరులైన న్యూమరాలజిస్టులు.

ఇంకా చిలకజోస్యం, గవ్వల జ్యోతిష్యం, సోది చెప్పడం,జాతక చక్రం ఇలాంటి మోసాలతో, సమాజంలో ప్రజలను మోసగిస్తూనే ఉన్నారు.

అయిననూ ప్రజలు ఈ సంఘటనలతో పాఠాలు నేర్చుకోవడం లేదు మరల అదే ఆశలతో వారి బారిన పడుతున్నారు .

ఇలాంటి వారిని ఆశ్రయించి మోసపోతున్న సందర్భాలు ఈ సమాజంలో రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి.

ఈ విధమైన సమాజాన్ని మార్చాల్సిన అవసరం నేటి యువతరం పై ఆధారపడి ఉన్నది యువతరం ఆలోచించి స్వీయ నిర్ణయాల ద్వారా ఏది మంచో ఏది చెడో హేతువాద దృక్పథంతో ఆలోచించి సమాజాన్ని సరియైన బాటలో ఉంచగలరని ఆశిద్దాం...........

సత్యమేవ జయతే

ఆదివారం 29 డిసెంబర్ 2024

## సీనియర్ నాయకుని భౌతిక గాయానికి నివాళులు అర్పించిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సత్యమేవ జయతే -నాగలిగిద్ద** నాగలిగిద్ద మండలం కారముంగ్గి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాప్ సింగ్ గారు మరణించినందున వారి అంత్యక్రియలు బీదర్ లో జరగగా అక్కడికి హాజరై వారి భౌతిక గాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఖేడ్ మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, మండల పార్టీ అధ్యక్షులు పండరి, నాయకులు నందు పటేల్, బాబు శెట్టి, కిష్టయ్య మాస్టర్, అంజా గౌడ్, అశోక్ పటేల్, ఇషాక్ మియా, భశెట్టి తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



**సత్యమేవ జయతే- నారాయణఖేడ్** నారాయణఖేడ్ మండలం నాగపూర్ గ్రామానికి చెందిన ఫుల్ సింగ్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 22,000 రూపాయల చెక్కును లబ్ధిదారునికి అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, నాయకులు అంజా గౌడ్, విజయ్, కిషన్ నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## సినీ ప్రముఖులపై మండలి ప్రతిపక్ష నేత,మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు.




**సత్యమేవ జయతే -విశాఖపట్నంవిశాఖపట్నం:** గతంలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిను, ఇప్పుడూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు సినిమా ప్రముఖులు వెళ్లి కలిశారని చెప్పారు. సినిమా రంగం వాళ్లు అవకాశ వాదులని ప్రజలు అనుకుంటున్నారని విమర్శించారు. సినిమాల బెనిఫిట్ షోలు కావాలని తాను చెప్పను..వద్దని చెప్పను.. ఏ నిర్ణయాన్ని కూడా తాను చెప్పనని బొత్స సత్యనారాయణ అన్నారు. ప్రశ్నిస్తానని చెప్పిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు ప్రభుత్వ తప్పులను ప్రశ్నించడం లేదని నిలదీశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రెండు సార్లు తనను కలిశారని.. పవన్ కల్యాణ్, నారా లోకేష్ కూడా తనను కలిశారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నేతలు లేనిపోనివి సృష్టిస్తారని.. మంత్రి శ్రీనివాస్ మీద ఎవరైతే ప్రచారం చేస్తున్నారో వాళ్లనే అడగాలని అన్నారు. శ్రీనివాస్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తమ రాజకీయ ప్రత్యర్థి..శ్రీనివాస్ గెలిచింది.. నా తమ్ముడు మీద అని చెప్పారు. పవన్ కల్యాణ్ పర్యటనలో నకిలీ ఐపీఎస్ వస్తే ఏం చేస్తున్నారని అన్నారు. తప్పు జరిగితే తోలు తీస్తానన్న పవన్ కల్యాణ్ మాటలు ఏమైపోయాయన్నారు. నకిలీ అధికారితో పోలీసుల ఫొటోలు తీసుకోవడమా అని ఫైర్ అయ్యారు. ఏపీ డీజీపీ ద్వారకా తిరుమల రావు అంటే గౌరవం ఉంది..ఆయనకు పదవి వచ్చిన తర్వాత డీజీపీ అనే సంగతి మర్చిపోయారని విమర్శించారు. డీజీపీ తమ ఫోన్ ఎత్తడానికి భయపడిపోతున్నారని చెప్పారు. బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి అక్కడో మాట..ఇక్కడో మాట ఆడుతున్నారని విమర్శించారు. జమిలీ ఎన్నికలు వస్తాయని గతంలో చంద్రబాబు చెప్పారని.. తాము ఎప్పుడూ జమిలీ ఎన్నికల గురించి మాట్లాడలేదని బొత్స సత్యనారాయణ అన్నారు.

విద్యుత్ చార్జీల భారం ప్రభుత్వమే భరించాలి..

విద్యుత్ చార్జీల పెంపు భారం ప్రభుత్వమే భరించాలని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. సూపర్-6 ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. విద్యుత్ చార్జీల పెంపు భారం ప్రజలపై వేయవద్దని చెప్పారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా..కూటమి ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతోందని మండిపడ్డారు. విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జనవరి 3న నిరసన చేయాలని ముందు నిర్ణయం తీసుకున్నామని.. కానీ, విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున ఈ కార్యక్రమాన్ని జనవరి 29న నిర్వహిస్తామని తెలిపారు. తెచ్చిన అప్పులను కూటమి సర్కార్ ఏమి చేస్తుందో అర్థం కావడం లేదని అన్నారు. సూపర్-6 హామీలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.

# మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

## -పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**సత్యమేవ జయతే- కొత్తగూడెం** కొత్తగూడెం జిల్లా పాల్వంచ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సత్యసాయి గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి, ఈ మహిళా శక్తి క్యాంటీన్ లో దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, గతంలో డ్వాక్రా మహిళా సంఘాల అక్కచెల్లెమ్మలకు 0% వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనీదేనని నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి తొలి ప్రాధాన్యతనిస్తూ మహాలక్ష్మి, గృహలక్ష్మి లాంటి పథకాలతో మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాల మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు, మహిళా సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం ప్రియులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్..!!



**సత్యమేవ- జయతే** తెలంగాణలో మద్యం ప్రియులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కొత్త సంవత్సర వేడుకలకు సిద్ధమవుతున్న తెలంగాణ లో మద్యం షాపుల్ని అర్ధరాత్రి వరకూ తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.డిసెంబర్ 31న నిర్వహించే కొత్త సంవత్సల వేడుకల సందర్భంగా మద్యం అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మద్యం షాపులతో పాటు బార్లు, రెస్టారెంట్లు కూడా అర్ధరాత్రి వరకూ తెరిచి ఉంచనున్నారు.తెలంగాణలో కొత్త సంవత్సర వేడుకల్ని ధూంధాంగా జరుపుకునేందుకు మందుబాబులు సిద్ధమవుతున్నారు. వీరికి ఎక్సైజ్ శాఖ శుభవార్త అందించింది. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకూ మద్యం షాపుల్ని తెరిచే ఉంచేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. బార్లు, రెస్టారెంట్లు రాత్రి ఒంటిగంట దాకా వ్యాపారం చేసుకోవచ్చని తెలిపింది. ఈమేరకు ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.మరోవైపు కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలు, ఈవెంట్లకు కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించే స్పెషల్ ఈవెంట్లకు పలు షరతులతో అనుమతులు ఇవ్వాలని నిర్ణయించింది. అయితే పార్టీలు, పబ్ లలో డ్రగ్స్ వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు షరతు పెట్టింది. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించే ఈవెంట్లలో డ్రగ్స్ వినియోగించకుండా చూడాలని అధికారులకు కూడా ఆదేశాలు ఇచ్చింది.డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకూ వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు అనుమతినివ్వడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరుతుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఏడాది పొడవునా జరిగే వ్యాపారంలో మూడో, నాలుగో వంతు వ్యాపారం కొత్త ఏడాది సందర్భంగా జరుగుతుందని తెలుస్తోంది.

# వీడిన త్రీ సూసైడ్స్ మిస్టరీ..

## అందుకే ఆ ముగ్గురు మృతి..!



**సత్యమేవ జయతే-కామారెడ్డి** కామారెడ్డి జిల్లాలో కలకలం సృష్టించిన భిక్కనూరు ఎస్ఐ సాయికుమార్, బీబీ పేట కానిస్టేబుల్ శ్రుతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ మృతి ఘటన ఎట్టకేలకు మిస్టరీ వీడింది.అడ్లూర్ యల్లారెడ్డి చెరువులో మునిగి ముగ్గురు మృతి చెందినట్లు ప్రాథమిక పోస్టుమార్టం నివేదికలు వెల్లడిస్తున్నాయి. నీటిలో ఊపిరాడక మృతి చెందినట్లు వైద్యులు ప్రాథమికంగా నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురి మృతదేహాలపై ఎలాంటి గాయాలు లేవని నివేదికలు వెల్లడించినట్లు సమాచారం. మొదటగా ఆత్మహత్య చేసుకోవడానికి శృతి చెరువులో దూకింది. శృతి తర్వాత దూకిన నిఖిల్, ఈత రాకపోవడంతో నిఖిల్ గల్లంతు. శృతి కాపాడమని అడగడంతో ఎస్సై సాయి కుమార్ చెరువులోకి దూకాడు. చెరువు పెద్దది కావడం తో సాయి కుమార్ నీట మునిగారు. ముగ్గురికి ఈత రాకపోవడంతో ఊపిరి ఆడక ముగ్గురు మృతి. కానిస్టేబుల్ శృతిని కాపాడే ప్రయత్నంలో ఎస్సై సాయికుమార్, ఆపరేటర్ నిఖిల్ ఇద్దరు చెరువులోకి దూకినట్లు పోలీసులు గుర్తించారు. భిక్కనూరు పోలీస్ స్టేషన్ నుంచి అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వరకు రహదారి పొడవునా ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను సేకరించారు. 25వ తేదీ (బుధవారం) మధ్యాహ్నం 1.26 గంటలకు ముగ్గురి సెల్ ఫోన్లు స్విచ్ఛాఫ్ అయినట్లు నిర్ధారణ అయింది. ముగ్గురూ ఒకేసారి నీటిలో మునిగిపోయి ఉంటారని భావిస్తున్నారు.

# దివ్యాంగుల సమస్యలు త్వరితగతినపరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.



**సత్యమేవ జయతే-సంగారెడ్డి డిసెంబర్ 28:-**సంగారెడ్డి జిల్లాలోని దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు వారితో సమగ్రంగా చర్చించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు.శనివారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు,దివ్యాంగుల సంఘాలు ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడారు.

దివ్యాంగులకు ప్రతినెల మొదటి శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.సదరన్ సమస్యలపై అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ కొరకు, రెన్యూవల్ కొరకు సంబంధిత దివ్యాంగులకు ఫోన్ చేసి సమాచారం అందించాలని వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. సదరం క్యాంపులో స్లాట్ బుకింగ్ కోసం మొబైల్ యాప్ లో సిటిజన్స్ స్లాట్ బుకింగ్ సదుపాయంఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.నెలలో రెండుసార్లు సదరం స్లాట్ బుకింగ్,నిర్వహించాలన్నారు. వెయిటింగ్ ఇబ్బందులను తొలగించే చర్యలు అధికారులు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్డిఏ అధికారులు సమన్వయంతో దివ్యాంగులకు ఇబ్బందులు దళిత కుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు.శనివారం, సోమవారం ప్రజావాణి కి వచ్చే దివ్యాంగుల కొరకు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలి, బ్యాటరీ ఆటో ట్రాలీ ని కూడా ఏర్పాటు చేయాలి సంక్షేమ శాఖ అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి డబ్ల్యు ఓ, లలిత కుమారి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ అనిల్ కుమార్, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు అడివయ్య, బసవరాజ్ , జుబేదా,ప్రవీణ్ కుమార్ ,జ్ఞానేశ్వర్,నర్సింలు ,సునీల్ ,మహేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.్ల వైద్యులు ప్రాథమికంగా నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురి మృతదేహాలపై ఎలాంటి గాయాలు లేవని నివేదికలు వెల్లడించినట్లు సమాచారం. మొదటగా ఆత్మహత్య చేసుకోవడానికి శృతి చెరువులో దూకింది. శృతి తర్వాత దూకిన నిఖిల్, ఈత రాకపోవడంతో నిఖిల్ గల్లంతు. శృతి కాపాడమని అడగడంతో ఎస్సై సాయి కుమార్ చెరువులోకి దూకాడు. చెరువు పెద్దది కావడం తో సాయి కుమార్ నీట మునిగారు. ముగ్గురికి ఈత రాకపోవడంతో ఊపిరి ఆడక ముగ్గురు మృతి. కానిస్టేబుల్ శృతిని కాపాడే ప్రయత్నంలో ఎస్సై సాయికుమార్, ఆపరేటర్ నిఖిల్ ఇద్దరు చెరువులోకి దూకినట్లు పోలీసులు గుర్తించారు. భిక్కనూరు పోలీస్ స్టేషన్ నుంచి అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వరకు రహదారి పొడవునా ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను సేకరించారు. 25వ తేదీ (బుధవారం) మధ్యాహ్నం 1.26 గంటలకు ముగ్గురి సెల్ ఫోన్లు స్విచ్ఛాఫ్ అయినట్లు నిర్ధారణ అయింది. ముగ్గురూ ఒకేసారి నీటిలో మునిగిపోయి ఉంటారని భావిస్తున్నారు.



## రిసెప్షన్ లో పాల్గొన్న కల్లేరు తాజా మాజీ జడ్పిటిసి జి నరసింహారెడ్డి

**సత్యమేవ జయతే -హైదరాబాద్** హైదరాబాదులోని కొల్లాపూర్ లో ఐనా ఈవెంట్స్ బార్డర్లో సాయి రెడ్డి గారి కుమారుని రిసెప్షన్ ఫంక్షన్కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కల్లేరు తాజా మాజీ జెడ్పిసి దంపతులు మరియుఫ్యామిలీ ఈ కార్యక్రమంలో సాయి రెడ్డి ఏశ్వంత్ రెడ్డి జెడ్పిటిసి ఫ్యామిలీ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సమీక్ష

**సత్యమేవ జయతే – సంగారెడ్డి, డిసెంబర్ 28:**–సంగారెడ్డి జిల్లాలో జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసు ,ఆర్ అండ్ బి ,పంచాయతీరాజ్ శాఖ ల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లో సమావేశ మందిరం లో, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ తీసుకోవలసిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ఆర్ అండ్ బి, స్థానిక సంస్థల అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమని పేర్కొన్నారు.

ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రమాదాలు జరగకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలుచేపట్టాలన్నారు. సమస్యల పరిష్కారానికి సమగ్రప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. నేషనల్ హైవే 16 ఎక్స్టెన్షన్ పనులు జరుగుతుండటంతో, ట్రాఫిక్ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోడ్డుకి ఇరువైపులా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం ప్రమాదాల ప్రధాన కారణమని, ఈ సమస్యకు అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల తీవ్రగాయాల నుంచి రక్షణ పొందవచ్చుని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రమాద ప్రదేశాల్లో రుంబుల్ స్ట్రిప్స్, సూచిక బోర్డులు వంటి రహదారి భద్రతా సూచనలు



ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి పక్కన ఉన్న అక్రమ నిర్మాణాలనుతొలగించడంతోపాటు, ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. స్కూల్ విద్యార్థులు, వాహనదారులు, వ్యాపారులు, కర్మాగార సిబ్బందికి రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగితే సమయానికి అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, 108 సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రమాద సమయంలో స్పందనలో ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి, ఆసుపత్రికి ఎలా చేర్చాలి వంటి అంశాలపై డిఎం అండ్ హెచ్ ఓ ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలోని నేషనల్ హైవే రహదారులను శుభ్రంగా ఉంచాలని, చెత్తను రహదారుల పక్కన వేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి, ఈ ఈ రాంబాబు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు,పంచాయతీరాజ్ అధికారులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## టీజీ గవర్నమెంట్ ఏడాది సెలవుల ప్రకటన.. ఉత్తర్వులు జారీ

2025 సంవత్సరానికి గాను సాధారణ, ఆప్షనల్ హాలిడేస్‌ను సర్కార్ ఖరారు చేసింది. ఈ ఏడాదిలో మొత్తంగా 27 సాధారణ, 23 ఆప్షనల్ హాలిడేస్ కలిపి మొత్తం 50 సెలవులు ఉన్నాయి. ఈ మేరకు శుక్రవారం రాత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

**సాధారణ, ఆప్షనల్ సెలవులు ఇలా.**

నూతన సంవత్సరం 1–జనవరి, భోగి 13–జనవరి, సంక్రాంతి/పొంగల్ 14–జనవరి, గణతంత్ర దినోత్సవం 26–జనవరి, మహా శివరాత్రి 26–ఫిబ్రవరి, హోలీ 14–మార్చి, ఉగాది 30–మార్చి, రంజాన్ 31–మార్చి, రంజాన్ (మరునాడు) 1–ఏప్రిల్, జగ్జీవన్ రాం జయంతి 5–ఏప్రిల్, శ్రీరామ నవమి 6–ఏప్రిల్, అంబేద్కర్ జయంతి 14–ఏప్రిల్, గుడ్ ఫ్రైడే 18–ఏప్రిల్, బక్రీద్ 7–జూన్, మొహర్రం 6–జూలై, బోనాలు 21–జూలై, స్వాతంత్ర దినోత్సవం 15–ఆగస్టు, కృష్ణాష్టమి 16–ఆగస్టు, వినాయకచవితి 27–ఆగస్టు, మిలాద్–ఉన్–నబీ 5–సెప్టెంబరు, బతుకమ్మ 21–సెప్టెంబరు, మహాత్మాగాంధీ, జయంతి/విజయదశమి 2–అక్టోబరు, జయదశమి మర్నాడు 3–అక్టోబరు, దీపావళి 20–అక్టోబరు, కార్తీక పౌర్ణమి 5–నవంబరు, క్రిస్మస్ 25–డిసెంబరు, బాక్సింగ్ డే 26–డిసెంబర్.

%ళి9:54ా‌వీ, 12/28/2024ఠ% ం91 99594 79375:

సత్యమేవ జయతే –హైదరాబాద్


## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను ముక్తకంఠంతో వ్యతిరేకించిన కేయూ విద్యార్థి సంఘాలు

**సత్యమేవ జయతే –** ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో తీవ్రమైన నష్టం జరుగుతుందని సమాజంలో వెనుకబడి ఉన్న బడుగు బలహీన వర్గాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల ఆర్థిక సామాజిక రాజకీయ రాజకీయ రంగాలలో తీవ్ర నష్టం జరుగుతుందని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని వివిధ విద్యార్థి సంఘల నాయకులు అన్నారు. ఈరోజు కాకతీయ యూనివర్సిటీ ఎస్ డి ఎల్ సి ఇలోనీ జాఫర్ నిజాం సెమినార్ హాల్లో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ వర్గాలకు అన్యాయం అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు మంద భాస్కర్ , ఏబిఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్, బిఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ బొట్ల మనోహర్, కాకతీయ యూనివర్సిటీ కురుస ప్రెసిడెంట్ హుస్సేన్ నాయక్, ఎస్ ఎస్ బి ఎం బి ఎం వ్యవస్థాపక అధ్యక్షులు కంటెస్టెంట్ ఎమ్మెల్సీ గాదపాక అనిల్ కుమార్,బీసీ



సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ యూనివర్సిటీస్ ఇన్చార్జ్ అరగంటి నాగరాజు, డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, స్వేరోస్ పీపీఎల్ రాష్ట్ర కో కన్వీనర్ చాతర్ల సదానందం, పి డి ఎస్ యు కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ వంశీకృష్ణ , డి ఎస్ యు కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ మహారాజ్ , స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమ్మఒడి సుభద్ర శ్యామల ,సేవాలాల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి నాయక్, టీఎస్ ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ ,స్వేరోస్ సీనియర్ నాయకులు ,బోట్ల కార్తీక్ ,వేణుగోపాల్ వివిధ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందే విధంగా అయ్యప్ప స్వామి దీవించాలి





**సత్యమేవ జయతే –మెహబూబ్ నగర్**

మహబూబ్నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు మహబూబ్ నగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందే విధంగా అయ్యప్ప స్వామి దీవించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు ఆకాంక్షించారు. మహబూబ్ నగర్ పట్టణం లోని 30వ వార్డు, వీరన్న పేట లోని శ్రీ నీలకంఠ స్వామి దేవాలయం లో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నానని, మీ అందరి సహాయ సహకారాలు అందివ్వాలని అన్నారు. ఏవిధంగా అయితే ఒక మంచి ఉద్దేశంతో మాలధారణ చేసి మండల కాలం పాటుగా కఠిన దీక్ష తీసుకున్నారో అలాగే మన పిల్లలను ఉన్నత స్థాయిలో నిలిపేందుకు వారికి మంచి చదువులు చెప్పించే విధంగా దీక్ష పూని ఈరోజు నుంచి అందుకు అనుగుణంగా పిల్లలకు అండగా నిలవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కౌన్సిలర్లు అంజయ్య, ఖాజా పాషా, లీడర్ రఘు, కాళ్ళ చిన్నయ్య అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో పురోగతి



**సత్యమేవ జయతే –హైదరాబాద్** హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో పురోగతి

హైదరాబాద్ నార్త్ పార్ట్‌కి టెండర్లుపిలిచిన కేంద్రం

నాలుగు లేన్ల ఎక్స్‌ప్రెస్‌వేకి టెండర్లు ఆహ్వానం

సంగారెడ్డిలోని గిమ్మాపూర్ నుంచి..

యాదాద్రి వరకు టెండర్లు పిలిచిన కేంద్ర ప్రభుత్వం

రూ.5,555 కోట్ల పనులకు టెండర్లు

రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కేంద్రం నిబంధన

161.5 కి.మీ. రోడ్డు నిర్మాణానికి టెండర్లు

## మాజీ మంత్రివర్యులు స్వర్గీయ పి.జనార్దన్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి



**సత్యమేవ జయతే –హైదరాబాద్** మాజీ మంత్రివర్యులు స్వర్గీయ పి జనార్దన్ రెడ్డి గారి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన నాయకుడు పీజేఆర్ గారు అని కొనియాడారు. కార్మిక నాయకుడిగా, మంత్రిగా, సీఎల్పీ నేతగా పని చేసిన పీజేఆర్ గారు నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని ముఖ్యమంత్రి గారు గుర్తుచేశారు.

## ఏసీబీకి పట్టుబడిన డిప్యూటీ తహసిల్దార్



**సత్యమేవ జయతే –శంకరపట్నం** శంకరపట్నం మం. డిప్యూటీ తహసిల్దార్ మల్లేశం ఎరడపల్లి గ్రామానికి చెందిన రైతు వద్ద నాలా కన్వెన్షన్ కోసం 6,000 రూ. లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు.

## భారతదేశ మాజీ ప్రధాని మరణం పట్ల రెండు నిమిషాల పాటు మౌనం పాటించిన నర్సాపూర్ పురపాలక సంఘం చైర్మన్ మరియు కౌన్సిలర్లు



**సత్యమేవ జయతే –నర్సాపూర్** భారత దేశ మాజీ ప్రధాని గౌరవనీయులు శ్రీ స్వర్గీయ డా. మన్మోహన్ సింగ్ తేదీ. 26.12.2024 పరమపదించినందున, ఈరోజు పురపాలక సంఘం కార్యాలయం నందు చైర్మన్ శ్రీ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సాధారణ సమావేశము యందు, సంతాప సూచికగా రెండు నిమిషాలు మౌనం పాటించి, సమావేశాన్ని వాయిదా వేయడమైనది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ శ్రీ పి. రామకృష్ణారావు , వైస్ చైర్ పర్సన్ శ్రీ ఎండి నయీముద్దీన్ , కౌన్సిలర్లు శ్రీమతి ఎర్రగొల్ల లత , ఇస్రత్ సిద్ధిఖా గారు, శ్రీ ఎరుకలి యాదగిరి గొల్ల రుక్కమ్మ పంబళ్ళ రామ్ చందర్ శ్రీమతి వంటేద్దు సునీత వనముల బుచ్చేష్ యాదవ్ గారు, శ్రీ గోడ రాజేందర్ గారు, శ్రీమతి చెలిమిటి లక్ష్మీ గారు, శ్రీమతి తంగేడుపల్లి సరిత గారు, శ్రీమతి పంబళ్ల లలిత గారు, మేనేజర్ శ్రీ వి. మధుసూదన్ గారు, పురపాలిక సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఇక నుంచి జుట్టు తడిగా ఉన్నప్పుడే ఈ తప్పులు చేయకండి...

## లేకపోతే త్వరలో బట్టతల వచ్చేస్తుంది...



జుట్టు సంరక్షణ చేయడం అంత తేలికైన పని కాదు. ముఖ్యంగా నేటి బిజీ జీవనశైలి, చెడు వాతావరణం మరియు కాలుష్యం జుట్టు ఆరోగ్యం మరియు పెరుగుదలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. దీని వల్ల చాలా మంది జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. జుట్టు రాలిపోయే సమస్యకు చాలా కారణాలున్నాయి. అంతే కాకుండా మనం చేసే కొన్ని పొరపాట్లు కూడా జుట్టుపై ప్రభావం చూపుతాయి. చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడు దువ్వెనను ఉపయోగిస్తారు. తడి జుట్టు అత్యంత బలహీనంగా ఉంటుందని మనందరికీ తెలుసు. తడి జుట్టుతో మనం తెలియకుండా చేసే తప్పులు జుట్టును దారుణంగా డ్యామేజ్ చేస్తాయి. ఆ తప్పులు ఏమిటో ఈ కథనంలో మీకు అందించాము. అది చదివి తెలుసుకొని మళ్ళీ ఆ తప్పులు చేయకండి.

తడి జుట్టు దువ్వడం చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడే దువ్వుకుంటారు. ఇలా తడి జుట్టు మీద దువ్వెన వాడితే వెంట్రుకలు ఎక్కువగా పాడవుతాయి. కాబట్టి మీరు మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మరియు జుట్టు రాలడాన్ని నివారించాలనుకుంటే, దువ్వే ముందు జుట్టు పూర్తిగా ఆరిపోయే వరకు వేచి ఉండండి. బన్ ఆర్ పోనీటైల్ చాలా మంది మహిళలు తలస్నానం చేసిన తర్వాత జుట్టును గట్టిగా కట్టుకుంటారు. ముఖ్యంగా పనికి వెళ్లే మహిళలు ఇలాంటి తప్పులు ఎక్కువ చేస్తుంటారు. తడి జుట్టును అల్లినప్పుడు, జుట్టు మరింత దెబ్బతింటుంది. కాబట్టి మళ్లీ ఈ తప్పు చేయవద్దు. లేదంటే జుట్టు గుబ్బలుగా రాలిపోతుంది.

జుట్టు రుద్దడం తలస్నానం చేసిన తర్వాత మేము తరచుగా టవల్ తో జుట్టును ఆరబెట్టుకుంటాము. అయితే ఇకపై మీ జుట్టును అలా ఊడదీయకండి. ఎందుకంటే దీని వల్ల ఎక్కువ పగుళ్లు మరియు చిక్కులు ఏర్పడతాయి. మీరు మీ జుట్టును ఆరబెట్టాలనుకుంటే, మెత్తటి గుడ్డతో ఆరబెట్టండి. హెయిర్ డ్రైయర్ ఉపయోగించడం ఈ రోజుల్లో, చాలా మంది తమ జుట్టును ఆరబెట్టడానికి వారి ఇళ్లలో హెయిర్ డ్రయ్యర్‌ను కలిగి ఉన్నారు.

జుట్టు ఆరబెట్టేది తడి జుట్టును ఆరబెట్టడానికి. కానీ ఈ హెయిర్ డ్రైయర్ నుండి వెలువడే వేడి గాలి బలహీనమైన స్థితిలో ఉన్న తడి జుట్టును దెబ్బతీస్తుంది. కాబట్టి వీలైనంత వరకు జుట్టును సహజంగా ఆరబెట్టండి. తడి జుట్టుతో నిద్రపోకూడదు చాలా మంది రాత్రిపూట స్నానం చేస్తారు.

అలా తలస్నానం చేసే వారు పూర్తిగా ఆరకుండా తడి జుట్టుతో నిద్రపోతారు. మీరు ఇలా తడి జుట్టుతో నిద్రపోతే, దిండు ఎక్కువగా రుద్దుతుంది, తద్వారా అధిక జుట్టు డ్యామేజ్ అవుతుంది. తడి జుట్టు మీద హెయిర్‌స్ప్రేని నివారించండి తడి జుట్టు మీద ఎప్పుడూ ఉపయోగించకూడని ఉత్పత్తులలో ఇది ఒకటి. మీరు తడి జుట్టుపై హెయిర్‌స్ప్రేని ఉపయోగించినప్పుడు, ఫలితం కరకరలాడే, పొరలుగా ఉండే జుట్టు మరియు మీరు కోరుకునేది కాదు. కాబట్టి, ఆశించిన ఫలితాన్ని పొందడానికి హెయిర్‌స్ప్రేని వర్తించే ముందు మీ జుట్టు పూర్తిగా పొడిగా ఉందని నిర్ధారించుకోండి. తడి జుట్టు మీద ఎప్పుడూ స్ట్రెయిట్‌నర్‌ని ఉపయోగించవద్దు మీ జుట్టు ఇంకా తడిగా లేదా సెమీ ఎండిపోయినప్పుడు మీరు స్ట్రెయిట్‌నెర్‌లు మరియు కర్లర్‌లను ఎప్పుడూ ఉపయోగించకూడదు. మీరు హడావిడిగా ఉండవచ్చు కానీ పూర్తిగా ఆరిపోకముందే మీ జుట్టును స్టైలింగ్ చేయడం ద్వారా, మీరు నిజంగా మీ జుట్టును డ్యామేజ్ అయిన, డల్ లుక్ తో కనబడుతుంది.

# గోరింటాకు ఎందుకంటే..

## ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు ధరించాలని చెబుతారు ఎందుకు?



ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆచారంగా మన సమాజంలో స్థిరపడింది. అలంకరణలో భాగమని భావించినా, దీని వెనుక ఎన్నో ప్రత్యేకతలు దాగి ఉన్నాయి. గోరింటాకు మహిళల చేతులకూ, పాదాలకూ అందాన్ని రెట్టింపు చేస్తుంది. ఇదేదో అలంకరణ కోసం తెచ్చిన ఆడంబరం కాదు. గోరింటాకు పెట్టుకోవడం వెనుక ఎన్నో ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఆషాఢ మాసంలో వాతావరణ ప్రభావం వల్ల అనేక సూక్ష్మ క్రిములు వ్యాపిస్తూ ఉంటాయి. వానల రాకతో గాలిలో, నీటిలో వీటి శాతం ఎక్కువగా ఉంటుంది. తేమలో ఉండే సూక్ష్మ క్రిముల ప్రభావం చేతులు ద్వారా, పాదాల ద్వారా చర్మ రంధ్రాలగుండా శరీరంలో ప్రవేశించకుండా గోరింటాకు కవచంగా పనిచేస్తుంది. అంతేకాదు, గోరింటాకు ఒత్తిడిని, వేడిని తగ్గిస్తుంది. స్త్రీ అరచేతి మధ్యలో గర్భాశయా నికి రక్తం చేరవేసే ప్రధాన నాడులు ఉంటాయి. గోరింటాకు ఆ నాడుల్లో ఏర్పడే అతి ఉష్ణాన్ని లాగేస్తుందని, తద్వారా గర్భాశయ దోషాలు తొలగిపోతాయని చెబుతున్నది ఆయుర్వేదం.

# పెట్టుబడుల్లో పెరిగిన మహిళల భాగస్వామ్యం..

## వారు ఎక్కువగా ఇన్వెస్ట్ చేసేది దేనిమీదంటే..?



గతంలో సమాజం ద్వారా అణచివేతకు గురైన మహిళలు.. ప్రస్తుతం పురుషులకు ధీటుగా ఎదుగుతున్నారు. అన్ని రంగాల్లోనూ మగవారిని వెనక్కి నెట్టి ఔరా అనిపిస్తున్నారు. పెట్టుబడుల్లోనూ హవా చాటుతున్నారు. మహిళల ఇన్వెస్ట్‌మెంట్ అనగానే బంగారంపై అని అనుకుంటే పొరపాటే అవుతుంది. తాజా సర్వే నివేదికలు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. స్వర్ణం కనీసం టాప్ రెండు స్థానాల్లోనూ లేకపోవడం ఆశ్చర్యపడాల్సిన విషయమే.

పడిపోయిన బంగారం స్థానం: రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ అనరాక్ ఒక సర్వే నిర్వహించింది. మొత్తం 5 వేల 5 వందల మంది ఇందులో పాల్గొనగా.. వారిలో 50 శాతం మహిళలే. పెట్టుబడుల విషయమై వారిని ప్రశ్నించగా.. 65 శాతం మంది రియల్ ఎస్టేట్‌లో, 20 శాతం స్టాక్స్ లో ఇన్వెస్ట్ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు వెల్లడైంది. బంగారంపై ఆసక్తి చూపే వారు కేవలం 8 శాతం మాత్రమే ఉన్నట్లు తెలిసింది. మిగిలిన 7 శాతం మంది ఫిక్స్ డిపాజిట్ల వైపు మొగ్గుచూపిస్తున్నట్లు సర్వే పేర్కొంది.

దాదాపు అరకోటిపైనే ఆసక్తి: రూ.45 లక్షలకు పైగా ఉన్న ఇళ్లపై 83 శాతం మంది మహిళలు ఆసక్తి చూపిస్తున్నట్లు మరో పరిశోధనలో తేలిందని అనరాక్ వెల్లడించింది. రూ.45-90 లక్షల శ్రేణిని 36 శాతం మంది మహిళలు 'స్వీట్ స్పాట్'గా చూస్తున్నారని, 27 శాతం రూ.90 లక్షల నుంచి రూ.1.5 కోట్ల వరకు ఉన్న ప్రీమియం గృహాలను ఇష్టపడతున్నారంది. అయితే దాదాపు 20 శాతం మంది రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ ధర కలిగిన లగ్జరీ గృహాల వైపు మొగ్గుచూపుతున్నారని




తెలిపింది. రూ.45 లక్షల లోపున్న సరసమైన గృహాలకు మాత్రం తక్కువ ప్రాధాన్యత ఉన్నట్లు స్పష్టం చేసింది. స్పష్టమైన అవగాహనతో.. దశాబ్ద కాలంగా రియల్ ఎస్టేట్ సెగ్మెంట్ లో మహిళలు ఎదిగారని అనరాక్ గ్రూప్ వైస్ ఛైర్మన్ సంతోష్ కుమార్ తెలిపారు. పట్టణ ముఖ్య కేంద్రాల్లో నివాసాల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నట్లు వెల్లడించారు.

భారీ గృహాలు, నిర్దిష్ట బడ్జెట్ విషయంలో కొత్త ధోరణులను అనుసరిస్తున్నట్లు తేలిందన్నారు. వారికేమి కావాలో స్పష్టమైన అవగాహన కలిగి ఉన్నట్లు చెప్పారు.

గతంలో నిర్వహించిన సర్వే ప్రకారం.. నివాస, పెట్టుబడి అవసరాల కోసం ఇళ్ల కొనుగోళ్ల మధ్య నిష్పత్తి 82:18గా ఉంది. అయితే ఇప్పుడు 77:23 నిష్పత్తితో భారీ వ్యత్యాసం గుర్తించినట్లు నివేదిక వెల్లడించింది. మహిళల యాజమాన్యంతో పలు ప్రయోజనాలు: తమ పేర్లపై ఆస్తుల కొనుగోలు, రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా భారతీయ మహిళలు అనేక ప్రయోజనాలు పొందవచ్చని అనరాక్ పేర్కొంది. వివిధ ప్రభుత్వ పథకాలు సైతం మహిళల ఇంటి యాజమాన్యాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. 2015లో కేంద్రం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద గృహాలను పొందాలంటే.. అవి తప్పనిసరిగా మహిళల పేరుతో లేదా వారు సహ యజమానిగా ఉండాల్సిందేనని గుర్తుచేశారు. పలు రాష్ట్రాల్లో తక్కువ స్టాంప్ డ్యూటీ, గృహ రుణాలపై వడ్డీ తగ్గింపు ప్రయోజనం సైతం పొందవచ్చన్నారు. పన్ను మినహాయింపుల్లోనూ పలు అవకాశాలున్నట్లు చెప్పారు.

# నీలం ఊదా.. పెదాలు ఫిదా





మధువులొలికే అతివ అధరాలకు లేత గులాబీ రంగునో, నిండు కెంపు వర్ణాన్నో అద్ది.. అందమంటే ఇదే అంటే సరికాదు. అంతకు మించిన ఆకర్షణనుతీసుకొచ్చే వన్నెలూ అనేకం. నిండైన నీలాలు, ఊరించే ఊదాలు సెలెబ్రిటీలు మెచ్చిన అధరాలంకరణ వర్ణాలు. ఐశ్వర్యారాయ్, శృతిహాసన్, హీనా ఖాన్, సారా అలీఖాన్‌లాంటి అందగత్తెలంతా ఇలాంటి వన్నెలే అద్దుకుని విభిన్నంగా కనిపిస్తున్నారు. ఇటీవలి కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో వింతైన నీలి రంగు లిప్‌స్టిక్ ధరించి వేడుకలకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది నటి ఊర్వశి రౌతేలా. అలా బ్లూ, పర్పుల్ లిప్‌స్టిక్ ట్రెండ్‌ను బాలీవుడ్ నుంచి హాలీవుడ్ దాకా తీసుకెళ్లారు మనవాళ్లు. ఇంద్రనీలాలను కళ్లలోనే కాదు పెదవుల్లోనూ చమక్కుమనేలా చేస్తున్న ఈ రంగులు.. నేటితరం అమ్మాయిలకు బాగా నప్పుతాయనీ, దుస్తులకు సరిపోయేలా ఎంచుకుంటే సరిపోతుందనీ సలహా ఇస్తున్నారు ఫ్యాషనిస్టులు. అవును, ఇప్పుడు ఫంకీ లుక్ కావాలంటే.. నీలాల రంగును ముద్దాడాల్సిందే!

# కొరియన్ అమ్మాయిల్లా అందంగా కనిపించాలా.. ఈ టిప్స్ పాటిస్తే సరి!



అందంలో కొరియా అమ్మాయిలదే అగ్రతాంబూలం! ఎలాంటి మచ్చలు లేకుండా, గాజులా మెరిసే చర్మం.. వారి సొంతం! అందమే అసూయ పడేంత బ్యూటీగా ఉంటారు. ఎంతలా అంటే.. ప్రపంచ ప్రఖ్యాత బ్యూటీ ప్రొడక్ట్స్ సంస్థల్ని కూడా తమ చుట్టూ తిప్పుకొంటారు కొరియన్ కాంతలు. మరి, అలాంటి అందం, గ్లాసీలుక్ మీ సొంతం కావాలంటే.. కొరియన్లను ఫాలో కావాల్సిందే!

**ట్యాపింగ్‌తో టాప్‌ర్యాంక్..**

ఫేస్ ట్యాపింగ్.. కొరియన్ సీక్రెట్ బ్యూటీ టెక్నిక్! ఈ చిన్న చిట్కా.. అందంలో మీకు టాప్‌ర్యాంక్‌ను తెచ్చిపెడుతుంది. ముఖంపై సున్నితంగా మసాజ్ చేయడం ద్వారా.. చర్మాన్ని సంరక్షించుకుంటారు వాళ్లు. ఫేస్ ట్యాపింగ్.. ముఖంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. చర్మం ముడతలు పడటాన్ని నిరోధిస్తుంది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఫేస్ ట్యాపింగ్ చేయడం వల్ల.. ముఖంపై ఉండే చర్మం బిగుతుగా మారుతుంది. చర్మం చాలాకాలం పాటు తాజాగా, యవ్వనంగా ఉంటుంది.

**ఆవిరితో అందం..**

కొరియన్ యువతులు ఫాలో అయ్యే మరో బ్యూటీ సీక్రెట్.. ఆవిరి పట్టడం! మూసుకుపోయిన చర్మ రంధ్రాలను తెరవడంలో, మృతకణాలను తొలగించడంలో ఆవిరి సాయపడుతుంది. చర్మం హైడ్రేట్ కావడంతోపాటు కొల్లాజెన్, ఎలాస్టిన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా చర్మం మరింత యవ్వనంగా కనిపిస్తుంది. మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియానూ తొలగిస్తుంది. ఆవిరి పట్టిన తర్వాత ముఖంపై సున్నితంగా మసాజ్ చేస్తే రక్తప్రసరణ మెరుగుపడి.. చర్మం నునుపు దేలుతుంది.

**వ్యాయామంతో వయ్యారంగా..**

ముఖ వ్యాయామాలతో చర్మానికి సరికొత్త నిగారింపు వస్తుంది. అందుకే, కొరియన్ మహిళలు ఎక్కువగా ఫేషియల్ ఎక్సర్‌సైజులు చేస్తుంటారు. ఫేషియల్ యోగా, చీక్ లిఫ్ట్ వంటి కొన్ని వ్యాయామాలు.. ముఖంపై ఉండే అదనపు కొవ్వును కరిగిస్తాయి. పెదాలపై వేలుతో సున్నాలా చుట్టడం, నవ్వుతూ తలను పైకెత్తి చూడటం, నీటిని పుక్కిలించడంతోపాటు చూయింగ్ గమ్ నమలడం కూడా ఒకరకమైన ఫేషియల్ ఎక్సర్‌సైజే! వీటివల్ల ముఖానికి రక్తప్రసరణ బాగా జరిగి.. కొత్త నిగారింపు వస్తుంది.

**రైస్ వాటర్‌తో నైస్‌గా..**

రసాయనాల బ్యూటీ ఉత్పత్తులకు కొరియన్లు దూరంగా ఉంటారు. రైస్ వాటర్‌నే క్లెన్సర్‌గా వాడుకుంటూ.. నైస్‌గా తయారవుతారు. బియ్యం నీరు.. చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ముఖంపై ముడతల్ని పోగొడుతుంది. ఇందులో అమైనో ఆమ్లాలు, యాంటి ఆక్సిడెంట్లు.. చర్మంలో తేమను కాపాడి, డ్రై స్కిన్ బారిన పడకుండా కాపాడతాయి. ముఖంపై ఉండే జిడ్డునూ సమర్థంగా తొలగిస్తాయి. ఫలితంగా.. చర్మం సరికొత్త మెరుపును సంతరించుకుంటుంది. ఫేషియల్ టోనర్లుగానూ దోసకాయ, పుచ్చకాయ, టమాటాలనే ఎక్కువగా వినియోగిస్తుంటారు.

ఇవేకాకుండా, సూర్యరశ్మి విషయంలోనూ కొరియన్లు చాలా జాగ్రత్తగా ఉంటారు. చర్మం ముడతలు పడకుండా, ఎండబారిన పడకుండా నిత్యం సన్‌స్క్రీన్ లోషన్ రాసుకుంటారు. సంప్రదాయ ఆహార పద్ధతులు పాటిస్తూ.. తమ అందాన్ని కాపాడుకుంటారు. చర్మ సంరక్షణలో సాయపడే గ్రీన్ టీ, బార్లీ టీనే ఎక్కువగా తాగుతుంటారు. పీచు, పోషక విలువలు ఎక్కువగా ఉండే పదార్థాలకే ప్రాధాన్యం ఇస్తారు. చర్మానికి హాని కలిగించే ఆహార పదార్థాలకు దూరంగా ఉంటారు. ఇలా కొరియన్ అమ్మాయిల పద్ధతులను ఫాలో కావడం వల్ల మీరుకూడా వారిలా మెరిసిపోవచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు.

# మానసిక ఆరోగ్యంపై 'సెల్‌ఫోన్' దెబ్బ



**సత్యమేవ- జయతే** అరచేతిలో ఇమిడే విజ్ఞాన సర్వస్వం 'స్మార్ట్ ఫోన్'. బాల్యాన్ని అథఃపాతాళానికి తొక్కుతున్నదీ ఇదే స్మార్ట్ ఫోన్. పదేళ్ల వయసులో స్మార్ట్ ఫోన్ ఎక్కువ ఉపయోగిస్తున్న బాలబాలికలు సగం మంది యుక్తవయసుకు వచ్చేసరికి వివిధ రకాల మానసిక రుగ్మతల బారినపడుతున్నారు. విద్యార్థుల ఏకాగ్రతను, చదువును, సంస్కారాన్ని, వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తోంది. బంగారు భవిష్యత్తును ఛిద్రం చేస్తున్న స్మార్ట్ ఫోన్ల ఉచ్చులో చిక్కుకోవడం సభ్య సమాజాన్ని కలచివేస్తోంది. పిల్లలకు డిజిటల్ పరిజ్ఞానం పెరుగుతుందని, ఆన్‌లైన్‌లో నేర్చుకుంటారని స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్లెట్‌లను చేతికిస్తే%ॽ% భవిష్యత్తులో మానసిక సమస్యల బారినపడటం ఖాయమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కరోనా అనంతరం పిల్లల అలవాట్లు, మానసిక ప్రవర్తనల్లో విపరీతమైన మార్పులు సంభవిస్తున్నాయి. పాఠశాలలు దీర్ఘకాలం మూతపడటంతో టివి, ట్యాబ్, ల్యాప్‌టాప్, స్మార్ట్ ఫోన్, సామాజిక మాధ్యమాలు, సినిమాలు, సీరియల్స్, వెబ్ సిరీస్, ఆన్‌లైన్ గేమ్‌షోలు వారికి వినోద సాధనాలు, కాలక్షేప వేదికలుగా మారాయి.

కొంతమంది పిల్లలు వినోదం మాటున అశ్లీల, హింసాత్మక దృశ్యాలు చూడటం ద్వారా దారి తప్పుతున్నారు. వీటన్నింటి ప్రభావంతో బాలల్లో దూకుడు, అవాంఛనీయ నిర్ణయాలు, అసంకల్పిత ఆలోచనలు మితిమీరుతున్నాయి. ఒత్తిడి, కుంగుబాటు, ఆందోళన, చికాకు పెరిగిపోతున్నాయి. చిన్న విషయాలకే తీవ్రంగా స్పందిస్తున్నారు. విచక్షణ కోల్పోయి హింసాత్మక సంఘటనలకు పాల్పడుతున్నారు. పిల్లల్లో మానసిక సమస్యలు పెరిగి, నేరస్థులుగా మారుతున్నారు. కన్నతల్లిని హతమార్చడం, యువకుడిని ముగ్గురు పిల్లలు కలిసి చంపడం, ఓ బాలుడి ఆత్మహత్య, మతిస్థిమితం కోల్పోవడం, దొంగతనానికి పాల్పడటం వంటి సంఘటనల వెనుక ప్రధాన సూత్రధారి స్మార్ట్ ఫోన్. బాల్యంలోనే స్మార్ట్ ఫోన్‌ను అందుకున్నవారు, యుక్త వయసుకు వచ్చాక ఆత్మహత్య ఆలోచనలు పెరగడం, ఇతరుల పట్ల దూకుడుగా వ్యవహరించడం, వాస్తవికత నుంచి దూరంగా పలు రకాల భ్రాంతులకు గురికావడం వంటి సంఘటనలు ఏయేటి కాయేడు పెరుగతున్నట్లు అమెరికాకు చెందిన స్వచ్ఛంద సంస్థ సేపియన్ ల్యాబ్స్ నిర్వహించిన సర్వేలో వెల్లడించింది.

మన దేశంతో సహా 40 దేశాల్లో నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయాలు తేటతెల్లమయ్యాయి. ఊహ తెలియని ఆరేళ్ల వయసులోనే బాలికలు స్మార్ట్ ఫోన్‌ను వినియోగించడం ప్రారంభించిన 74% మంది తీవ్రమైన మానసిక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఇక పదేళ్ల వయసులో మొదటి స్మార్ట్ ఫోన్ అందుకున్నవారిలో 61% మంది, పదిహేనేళ్లకు వాడటం మొదటిపెట్టినవారిలో 52% మంది మానసిక దుష్ప్రభావాలకు లోనయినట్లు గుర్తించారు. ఇక బాలుర విషయానికొస్తే, ఈ ప్రభావం కాస్త తక్కువగా ఉన్నప్పటికీ, ఆరేళ్ల వయసులో స్మార్ట్ ఫోన్‌ను వాడటం మొదలుపెట్టిన వారిలో 42%, 18 ఏళ్లలో ఇది 36% ఉంది. స్మార్ట్‌ఫోన్ విప్లవానికి ముందు పిల్లలు చాలా సమయం కుటుంబంతో, స్నేహితులతో గడిపేవారు. ఇప్పుడీ పరిస్థితి లేదు. సమాజంలో తమ భాగస్వామ్యానికి తగినట్లుగా సాధన లేకపోవడం, తోటివారితో కలవకపోవడంతో ప్రవర్తన తీరు సంక్లిష్టంగా మారుతోంది. డిజిటల్ ఉపకరణాలు, సామాజిక మాధ్యమాలు, సినిమాలు, గేమ్‌షోలు, వెబ్ సిరీస్ తదితరాలకు బానిసలుగా మారుతుండటంతో పిల్లల్లో మానసిక సమస్యలు పెరిగిపోతున్నాయి. వారు నేరస్థులుగా మారడానికి కారణమవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యయనాలు వెల్లడించాయి. 13 ఏళ్ల వయస్సు నుంచే పిల్లలు సొంతంగా సెల్ ఫోన్ కొనుక్కుంటున్నారని, 917 ఏళ్ల వయసు పిల్లల్లో 30% మేరకు సొంత ఫోన్లు ఉన్నాయని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సిపిసిఆర్) అధ్యయనం తేల్చింది. ఈ వయసు పిల్లల్లో 43% ఇన్‌స్టాగ్రామ్, 37%పైగా ఫేస్‌బుక్ ఖాతాలు కలిగి ఉన్నారని గుర్తించింది. 810 వయసు పిల్లలు సగటున రోజుకు ఎనిమిది గంటలు, కౌమర దశ చిన్నారులు 11 గంటల దాకా ఎలక్ట్రానిక్ తెరలతో గడుపుతున్నట్లు అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ తెలిపింది.

టీనేజ్ పిల్లల్లో ఇదివరకు ఏడు నుంచి ఎనిమిది శాతం మధ్య ఉన్న మానసిక సమస్యలు కరోనా అనంతరం 15 శాతానికి పెరిగినట్లు బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ (నిమ్హాన్స్) పరిశీలనలో తేలింది. ఇందుకు భిన్నంగా పీయర్సన్స్ గ్లోబల్ లెర్నర్స్ సంస్థ చేపట్టిన సర్వే ఉంది. చిన్నారుల మానసిక ఆరోగ్యానికి సామాజిక మాధ్యమాలు, వీడియో గేమ్‌లు దోహదం చేస్తున్నాయని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. వీడియో గేమ్‌లతో మంచి జరుగుతుందని 40% మంది, సామాజిక మాధ్యమాలతో మానసికంగా ఎదుగుతారని 30% మంది తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఆన్‌లైన్ విద్యాబోధన పట్ల కూడా 27% మంది తల్లిదండ్రులు సానుకూలత వ్యక్తపరిచారు. పాఠశాలల్లో తమ పిల్లలకు, సిబ్బందికి ఉచితంగా మానసిక ఆరోగ్య సేవలను అందించాలని ప్రపంచవ్యాప్తంగా 92% మంది తల్లిదండ్రులు భావించారు. ప్రాథమిక విద్యా దశలోనే ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తే బాగుంటుందని 53% మంది తల్లిదండ్రులు అనుకుంటున్నారని సర్వే తెలిపింది. తమ పిల్లల మానసిక ఆరోగ్య సంబంధ విషయాల గురించి ఉపాధ్యాయులు తమతో చర్చిస్తుంటారని 26% మంది తెలిపారు. కొత్త కొత్త యంత్రాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరిస్తున్న ఆధునిక సమాజం, అదే స్థాయిలో మనుషులకు సవాల్ విసురుతున్నాయి. సెల్ ఫోన్ చెరలో నేడు పిల్లలు విలువైన సమయాన్ని దుర్వినియోగం చేసుకోవడం బాధ కలిగించే విషయం. చేతిలో పాఠ్యపుస్తకం ఉండాల్సిందిపోయి సెల్‌ఫోన్ చేరింది.

జనాభాలో ఎనభై శాతం పైగా దీనిని వాడుతున్నారు. తరగతి గదిలో గురువు చెప్పే అంశాలపై శ్రద్ధ పెట్టాల్సిన విద్యార్థులు ఏకాగ్రత కోల్పోయి నిత్యం సెల్ ఫోన్‌పై దృష్టి పెట్టి విలువైన సమయం వృథా చేస్తున్నారనేది పరిశోధకుల అభిప్రాయం. సెల్‌ఫోన్ విద్యార్థులపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతున్నదని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ హెచ్చరించింది. దీనివల్ల దృష్టి మందగించడం, ఆందోళన కలగటం, నిద్రాభంగం, అనైతిక కార్యకలాపాలు తద్వారా ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొంది.

అంతేకాక 'నోమోఫోబియా' అనే మానసిక వ్యాధికి గురవుతున్నారని వైద్యులు సూచించటం ఆలోచించాల్సిన విషయం. మనిషి జీవితంలో అత్యంత క్రియశీలక పాత్ర పోషించే 'టీనేజ్' దశ లో పిల్లలకు సరైన మార్గదర్శకత్వం ఉండాలి. శారీరక, మానసిక మార్పులను పసిగట్టాలి. లోపాలు, అసహజమైన పద్ధతుల్లో వారి ప్రవర్తన ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే సక్రమ మార్గంలో నడిచేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలి. క్రియాశీలక భవిష్యత్తుకు ఆటంకం కల్పించే సెల్‌ఫోన్ పట్ల జాగరూకత లేకపోతే భవిష్యత్తుకు విఘాతం కలిగే అవకాశముంటుందని గుర్తించాలి.

**రైటర్‌బట్టు మధుసూదన్ రాజ్ మధు వేదా**
**అమీన్పూర్ హెడ్ కానిస్టేబుల్ సంగారెడ్డి జిల్లా**

# వేగంగా పరుగులు పెడుతున్న రియల్ ఎస్టేట్ రంగం..!



భారతదేశం రియల్ ఎస్టేట్ బిజినెస్‌లో దూసుకుపోతోంది. ఈ సంవత్సరం రెసిడెన్షియల్, కమర్షియల్ రంగాల నుండి సానుకూల స్పందన తర్వాత, పెట్టుబడిదారులు ఇప్పుడు ఈ రంగంలో ఎక్కువగా ఇన్వెస్ట్ చేస్తున్నారు. గతేడాదితో పోల్చితే, వృద్ధి రేటు 2024లో ఎక్కువగా కనిపిస్తోంది. భవిష్యత్తు కూడా రియల్ ఎస్టేట్ రంగానిదే అంటున్నారు నిపుణులు. దేశాభివృద్ధిలో రియల్ ఎస్టేట్ రంగం క్రియాశీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు.

భారతదేశంలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా విస్తరిస్తోంది. 2047 నాటికి 5.8 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మారాలన్న భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఈ వృద్ధి నమోదవుతోంది. ఇదే జరిగితే జిడిపికి రియల్ ఎస్టేట్ సహకారం 7.3 శాతం నుంచి 15.5 శాతానికి పెరుగుతుంది. ఈ భారీ విస్తరణ ప్రీమియం, లగ్జరీ హౌసింగ్ విభాగంలో ఎక్కువగా కనిపిస్తోంది. ఇది ప్రస్తుతం భారతీయ రియల్ ఎస్టేట్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగాల్లో ఒకటిగా నిలబెడుతోంది. 2024 సంవత్సరంలో రియల్ ఎస్టేట్ రంగంలో బంపర్ వృద్ధిని సాధించింది. 2025లో కూడా విపరీతమైన వృద్ధిని అంచనా వేస్తున్నారు నిపుణులు. ఈ సంవత్సరం రెసిడెన్షియల్, కమర్షియల్ రంగాల నుండి సానుకూల స్పందన తర్వాత, పెట్టుబడిదారులు ఇప్పుడు ఈ రంగంలో ఎక్కువగా ఇన్వెస్ట్ చేస్తున్నారు. 2024లో ప్రీమియం, లగ్జరీ హౌసింగ్ సెగ్మెంట్ రెసిడెన్షియల్ మార్కెట్‌లో తన వాటాను గణనీయంగా పెంచుకుంది. ఈ సెగ్మెంట్ వాటా 2019లో 6 శాతంగా ఉంది. ఇది ప్రస్తుతం 2024 మొదటి తొమ్మిది నెలల్లో 16 శాతానికి పెరిగింది. "లగ్జరీ హౌసింగ్‌లు, సాంప్రదాయ బంగ్లాల నుండి అపార్ట్‌మెంట్‌లు, పెంట్‌హౌస్‌లకు మారుతున్నాయి. అంటే అదనపు సౌకర్యాలను అందించడం అనేది లగ్జరీ ప్రాజెక్ట్‌ల కోసం ఒక ముఖ్యమైన అంశంగా మారిందంటున్నారు నిపుణులు. కొల్లియర్స్ ఇండియా నివేదిక ప్రకారం, 2024లో నివాస ప్రాపర్టీల విక్రయాల్లో గణనీయమైన పెరుగుదల కనిపించింది. సరసమైన వడ్డీ రేట్లు, దేశంలో బలమైన ఆర్థిక వ్యవస్థ దీనికి ప్రధాన కారణం. దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల్లో రెసిడెన్షియల్ ప్రాపర్టీ ధరలు వార్షికంగా 11 శాతం వరకు పెరిగాయి. దీని ప్రకారం ప్రజలు ఇప్పుడు గృహ విషయాలలో నాణ్యతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం ప్రారంభించారు. అయితే, గృహాల ధరల పెరుగుదల కారణంగా, ఇప్పుడు కొనుగోలుదారులు తమ బడ్జెట్‌ను పెంచుకోవలసి ఉంటుంది. ఇది వారికి భారంగా కానుంది. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు దీని వల్ల ఎక్కువ ఇబ్బందులు పడాల్సి వస్తుందంటున్నారు నిపుణులు.

%జదీ=జు% నివేదిక ప్రకారం, 2024 సంవత్సరంలో భారతదేశంలో రియల్ ఎస్టేట్ రంగంలో అద్భుతమైన వృద్ధి నమోదైంది. రియల్ ఎస్టేట్ రంగం సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో మొత్తం 8.9 బిలియన్ డాలర్ల ఈక్విటీ పెట్టుబడులను ఆకర్షించింది. ఇది గత సంవత్సరం కంటే 46 శాతం ఎక్కువ. 2వ శ్రేణి, 3వ శ్రేణి నగరాల్లో ప్రజలలో పెరుగుతున్న ఆసక్తిని బట్టి, కొత్త సంవత్సరం చివరి నాటికి, ఈక్విటీ పెట్టుబడి 10-11 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. ఢిల్లీ ఎన్‌సీఆర్ మార్కెట్ రియల్ ఎస్టేట్‌లో అత్యుత్తమంగా ఉంది. మొత్తం పెట్టుబడిలో 26 శాతం ఇక్కడే జరిగింది. ఆ తర్వాత ముంబై, బెంగళూరులు జాబితాలో చోటు దక్కించుకున్నాయి. భారతదేశంలో రియల్ ఎస్టేట్ రంగంలో ప్రైవేట్ ఈక్విటీ (%ూజు%) పెట్టుబడి రెండింతలు పెరిగింది. భారతదేశంలో, ప్రజలు రియల్ ఎస్టేట్ రంగాన్ని పెట్టుబడికి మంచి ఎంపికగా చూస్తున్నారు. అద్దె ద్వారా డబ్బు సంపాదించడం ద్వారా లేదా మారుతున్న కాలానికి అనుగుణంగా వాటి ధరలను పెంచడం ద్వారా, ఒప్పందం లాభదాయకంగా మారుతుంది. ఈ సంవత్సరం, గురుగ్రామ్, ముంబై వంటి అనేక పెద్ద నగరాల్లో విలాసవంతమైన గృహాలకు అధిక డిమాండ్ కనిపించింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, లగ్జరీ విభాగంలో వృద్ధి 2025లో కూడా కొనసాగుతుంది. దీని వెనుక కారణం ప్రజలలో ఎక్కువ ఆర్థిక విశ్వాసం, దేశంలో అధిక నికర విలువ, అల్ట్రా అధిక నికర విలువ కలిగిన వ్యక్తుల సంఖ్య పెరగడం, నగరాల్లో భూమి తగ్గడం ఇందుకు ఉదాహరణ.

వ్యవసాయం తర్వాత, రియల్ ఎస్టేట్ రంగం దేశ జిడిపికి అత్యధికంగా 7.3 శాతం తోడ్పడుతుంది. దీని మార్కెట్ విలువ ప్రస్తుతం 493 బిలియన్ అమెరికన్ డాలర్లు. రాబోయే కాలంలో అభివృద్ధి చెందిన భారతదేశం దృష్ట్యా ఈ రంగంలో విపరీతమైన మార్పులు వస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. బహుశా దాని మార్కెట్ విలువ 2034 నాటికి 1.3 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకోవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, 2025 నాటికి జిడిపిలో రియల్ ఎస్టేట్ వాటా 13 శాతానికి పెరగవచ్చంటున్నారు. ముఖ్యంగా లగ్జరీ, అల్ట్రా-లగ్జరీ హౌసింగ్ సెగ్మెంట్‌లో, ద్రవ్యోల్బణం పెరుగుతున్న వడ్డీ రేట్లు సంపన్నుల నుండి పెరుగుతున్న డిమాండ్‌ను ఎలా ప్రభావితం చేస్తాయో చూడాలి. మధ్య తరగతి ప్రీమియమైజేషన్ వైపు మళ్లడం వలన 2025 తర్వాత కూడా భారతీయ రియల్ ఎస్టేట్ ఒక ముఖ్యమైన ప్రపంచ శక్తిగా మారవచ్చంటున్నారు నిపుణులు. ఇది భారతదేశ ఆర్థిక పురోగతికి కీలకమైన రంగంగా అవరించవచ్చంటున్నారు ఎక్స్‌ఫర్ట్స్.

## మా అత్త త్వరగా చనిపోవాలి'.. అంటూ దేవుడి హుండీలో నోటు




**సత్యమేవ జయతే -కర్ణాటక** మా అత్త త్వరగా చనిపోవాలి' అని 20 రూపాయల నోటుపై రాసి దేవుడి హుండీలో వేశారో భక్తురాలు/భక్తుడు. కర్ణాటకలోని కలబురగి జిల్లా అఫ్జలపుర తాలూకాలోని ఘత్తరగి గ్రామంలో జరిగిందీ ఘటన. ఇక్కడ భాగ్యవంతి దేవి ఆలయంలో హుండీ లెక్కింపు సందర్భంగా ఈ నోటును సిబ్బంది గుర్తించారు. 'మా అత్త త్వరగా చనిపోవాలి' అని రాసి ఉన్న నోటు చూసి అవాక్కయిన సిబ్బంది దానిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో విషయం వెలుగులోకి వచ్చింది. అయితే, అత్తయ్య చనిపోవాలని కోరుకుంటున్నది ఎవరై ఉంటారన్న చర్చ మొదలైంది. అలా రాసింది అల్లుడా? కోడలా? అని స్థానికులు చర్చించుకుంటున్నారు. కాగా, ఏడాదికోసారి లెక్కించే భాగ్యవంతి ఆలయానికి ఈసారి రూ. 60 లక్షల నగదు, కిలో వెండి వస్తువులు కానుకల రూపంలో వచ్చినట్టు అధికారులు పేర్కొన్నారు....

## తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ లో రెవెన్యూ డివిజన్ ఎన్నికలు.



**సత్యమేవ జయతే- నారాయణఖేడ్** తెలంగాణ రెవెన్యూ ఎంప్లాసెర్వీసెస్ అసోసియేషన్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మ రాములు గారి ఉత్తర్వుల మేరకు నారాయణఖేడ్ డివిజన్ ఎన్నికలు జరిగినాయి. పి పండరినాథ్, ఎన్నికల అధికారి గారి నేతృత్వంలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగినాయి. బి. ఈశ్వర్ అధ్యక్షులు, జె. రాజు పటేల్ జనరల్ సెక్రటరీ, ఎస్.ఏ. అబ్దుల్ మొగ్నిఅసోసియేట్ ప్రెసిడెంట్, మాధవరెడ్డి ట్రెజరర్, తాజుద్దీన్ వైస్ ప్రెసిడెంట్ - I, హన్మంత్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ %- II%, సిహెచ్. రామలక్ష్మి వైస్ ప్రెసిడెంట్ %- III%, సిహెచ్. రాజ్ కుమార్ ఆర్గనైజేషన్ సెక్రటరీ, కే. శంకర్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ - %I%, మల్లేశం జాయింట్ సెక్రెటరీ - %II%, కిషన్ జాయింట్ సెక్రటరీ %- III%, కే. జాన్సన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ, మదన్ మోహన్ ఈసి మెంబర్ %- ×%, సుధాకర్ ఈసి మెంబర్ %- II%, ఖాజా మైనోద్దీన్ ఈసి మెంబర్ %- ×××%, యన్. రాజు ఈసి మెంబర్ %- IV%, జి. రమేష్ డిసి మెంబర్ %- I%, యం. హన్మంత్ డిసి మెంబర్ %- II%, సాయిలు డిసి మెంబర్ %- III%, కె. రాజు డిసి మెంబర్ %- IV% లుగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గంగాధర్ తహశీల్దార్, కిరణ్ కుమార్ నాయబ్ తహశీల్దార్, దశరథ్ తహశీల్దార్, బాలరాజ్, కార్తీక్ నాయబ్ తహశీల్దార్, రవి, నారాయణ, నాగరాజు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీలు ఫెయిల్ అయిన వారిలో కనిపించే లక్షణాలు ఇవే.. జాగ్రత్త పడండి..!



మన శరీరంలో ఉండే అతి ముఖ్యమైన అవయవాల్లో కిడ్నీలు కూడా ఒకటి. ఇవి నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటాయి. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతుంటాయి. రక్తాన్ని శుద్ధి చేస్తాయి. కిడ్నీల వల్ల మన శరీరంలో వ్యర్థాలు, టాక్సిన్లు పేరుకుపోకుండా మనం ఆరోగ్యంగా ఉండగలుగుతాం. మన శరీరంలో ఉండే అతి ముఖ్యమైన అవయవాల్లో కిడ్నీలు కూడా ఒకటి. ఇవి నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటాయి. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతుంటాయి. రక్తాన్ని శుద్ధి చేస్తాయి. కిడ్నీల వల్ల మన శరీరంలో వ్యర్థాలు, టాక్సిన్లు పేరుకుపోకుండా మనం ఆరోగ్యంగా ఉండగలుగుతాం. అయితే చాలా మందికి ప్రస్తుతం కిడ్నీలు ఫెయిల్ అవుతున్నాయి. అందుకు కారణాలు అనేకం ఉంటున్నాయి. పొగ తాగడం, మద్యం సేవించడం, డయాబెటిస్, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఉప్పును అధికంగా తినడం వంటి కారణాల వల్ల కిడ్నీలు ఫెయిల్ అవుతున్నాయి. అయితే కిడ్నీలు ఫెయిల్ అయితే ప్రారంభంలోనే మన శరరీం మనకు కొన్ని లక్షణాలను తెలియజేస్తుంది. వాటిని గమనిస్తే కిడ్నీలు డ్యామేజ్ అయ్యాయని అర్థం చేసుకోవచ్చు. ఇక కిడ్నీలు డ్యామేజ్ అయితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం.

కిడ్నీలు ఫెయిల్ అయితే కనిపించే మొదటి లక్షణం నీరసం, అలసట. కిడ్నీలు ఫెయిడ్ అయితే శరీరంలోని వ్యర్థాలు సరిగ్గా బయటకు పోవు. దీంతో అవి శరీరంలో పేరుకుపోతాయి. ఫలితంగా శరీర కణాలకు ఆక్సిజన్, గ్లూకోజ్ లభించడం కష్టమవుతుంది. దీంతో మనం ఆహారం తీసుకున్నప్పటికీ నీరసంగా, అలసటగా ఉంటుంది. పనిచేయలేకపోతాం. ఈ లక్షణాలు కనుక మీలో ఉంటే మీ కిడ్నీలు పాడయ్యాయని అర్థం చేసుకోవాలి. వెంటనే అలర్ట్ అయి డాక్టర్‌కు చూపించుకోవాలి. అలాగే కిడ్నీలు ఫెయిల్ అయితే తరచూ మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. రాత్రి పూట మరిన్ని ఎక్కువ సార్లు మూత్ర విసర్జన చేస్తారు. దీంతో నిద్రకు ఆటంకం ఏర్పడి నిద్రలేమి సమస్య వస్తుంది. మీకు కూడా ఇలాగే అవుతుంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవండి. కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోతే శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. దీంతో చర్మంపై కూడా ప్రభావం పడుతుంది. చర్మం దురద పెడుతుంది. కొందరికి దద్దుర్లు కూడా వస్తుంటాయి. అలాగే మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు తరచూ వస్తున్నా కూడా కిడ్నీలు డ్యామేజ్ అయ్యాయని అర్థం చేసుకోవాలి. కొందరికి మూత్రంలో రక్తం కూడా పడుతుంది. ఇలాంటి స్థితి గనక ఉంటే కిడ్నీలు పాడై చాలా రోజులు అయిందని అర్థం. ఇలాంటి లక్షణం కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకూడదు. వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాలి. అదేవిధంగా కిడ్నీలు డ్యామేజ్ అయిన వారికి మూత్రంలో నురుగు వస్తుంటుంది. ఇలా ఉన్నా కూడా అనుమానించాల్సిందే.

ఎడిటోరియల్

# యుద్ధాలను ఎగదోసిన అమెరికా

పాలస్తీనా పౌరులను యథేచ్ఛగా ఊచకోత కోస్తున్న ఇజ్రాయిల్‌కు ఆయుధాలు అందించిన అమెరికా తన చేతులకు రక్తం పులుముకుంది. చమురు నిల్వలు కలిగిన పశ్చిమాసియా దేశాలపై తన పట్టు కోసం ఇజ్రాయిల్‌ను తురుపు ముక్కగా వాడుకుంటోంది. తన దన్నుతో ఇరాన్, లెబనాన్, ఇరాక్, సిరియా, యెమెన్ దేశాలపై ఇజ్రాయిల్ దాడి చేస్తోంది. స్వయంగా ఉగ్రవాద గ్రూపులకు ఆయుధాలు ఇచ్చి సిరియా ప్రభుత్వం పడిపోవటానికి తన వంతుగా ఆజ్యం పోసింది.పాలస్తీనా ప్రజల ప్రాణాలకు విలువ లేకుండా చేసిన అమెరికా విదేశాంగ కార్యదర్శి బ్లింకెన్ పశ్చిమ ఆసియా చుట్టూ అనేక సార్లు ప్రదక్షిణలు చేశాడు. ఇజ్రాయిల్ %-% హమాస్ మధ్య కాల్పుల విరమణ జరగాలని శాంతి వచనాలు పలుకుతున్నాడు. కాని, పాలస్తీనా ప్రజల మరణాలు తక్కువ స్థాయిలో ఉండేలా చూడాలని ఇజ్రాయిల్‌ను కోరుతున్నాడు. పాలస్తీనా పౌరుల మరణాలకు విలువ లేకుండా చేసిన వైఖరి అమెరికాది. సౌదీ అరేబియా, ఈజిప్టు, ఖతార్, జోర్డాన్ తదితర అరబ్ దేశాల చుట్టూ తిరుగుతూ ఆ దేశాల పాలకులు తనకు, ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా ఏకం కాకుండా చూసుకుంటున్నాడు. అమెరికా తనకు తానుగా, తన సహచర దేశాలతో కలిసి బాంబులు వేసి లక్షలాది మందిని చంపిన దేశాలు, అమెరికా ప్రోద్బలంతో అంతర్యు ద్ధంలో విచ్ఛిన్నమైన దేశాలు ఏవీ కూడా ఇంత వరకూ బతికి బట్ట కట్టలేదు. 13 సంవత్సరాల క్రితం లిబియా అధ్యక్షుడు గడాఫీని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాల సైన్యాలు, అవి ప్రోత్సహించిన ఉగ్రవాద దళాలు కలిసి వీధుల్లో చంపేశాయి. లిబియాలోని చమురు రంగంపై బహుళ జాతి కంపెనీలకు పట్టు చిక్కింది. కానీ ఆ దేశం ఇంతవరకు స్థిరపడలేదు. ఉగ్రవాద గ్రూపుల మధ్య పదవుల కొట్లాట జరుగుతోంది.2003లో ఇరాక్‌పై అమెరికా, బ్రిటన్ సైన్యాలు బాంబు దాడులు జరిపి 10 లక్షల మంది పౌరులను చంపాయి. ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని పడగొట్టి ఉరి తీయించాయి. శవాలపై రాబందులు వాలినట్లుగా చమురు నిల్వలపై బహుళజాతి కంపెనీలు వచ్చి వాలాయి. కుక్కలు చింపిన విస్తరిలా తయారైన దేశాన్ని పునర్నిర్మించే బాధ్యత ఆ దేశ పాలకులపై పడింది. ఇప్పటికీ ఆ దేశంలో విస్తారంగా ఉన్న చమురు నిల్వలను బయటకు తీసే పరిస్థితి లేదు.ఆల్‌ఖైదా, తాలిబాన్ ఉగ్ర దాడులను పెంచి పోషించి వాటితో ఆఫ్ఘనిస్తాన్ సోషలిస్ట్ ప్రభుత్వాన్ని పడగొట్టి ఆ దేశ అధ్యక్షుడ్ని నడి వీధిలో ఉరితీయించింది అమెరికా. అదే ఉగ్రవాదం చివరకు ఏకు మేకై తన దేశంలోని న్యూయార్క్‌పై విమానాలతో దాడి చేసింది. దీన్ని తుదముట్టించే పేరుతో ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రేలియా, కెనడాల సహకారంతో అమెరికా ఆఫ్ఘనిస్తాన్‌పై దాడి చేసి లక్ష మంది పౌరులను పొట్టన పెట్టుకుంది. అప్పటికే తాలిబాన్ నియంత్రణలో ఆఫ్ఘనిస్తాన్ ఉంది. చివరికి అదే మతతత్వ తాలిబాన్‌కు దేశాన్ని అప్పజెప్పి అమెరికా సైన్యాలు వెనుదిరిగాయి. ఆఫ్ఘనిస్తాన్ మాత్రం ఇంత వరకు కోలుకోలేదు. మత ఛాందసవాదం చేతిలోనే అది మగ్గుతోంది.గత 20 సంవత్సరాల నుండి ఇరాన్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ఎన్ని ప్రయోగాలు చేసినా తాము విజయం సాధించలేకపోయామని అమెరికా విదేశాంగ కార్యదర్శి బ్లింకెన్ వాపోయాడు. ఆయిల్, ఆయుధ కంపెనీల ప్రయోజనాల కోసం అమెరికా తదితర సామ్రాజ్యవాద దేశాలు ఇతర దేశాల విచ్ఛిన్నానికి ఎంతకైనా పాల్పడతాయని ఆచరణలో రుజువైంది.ఉత్తర అమెరికా, యూరప్ దేశాల కూటమి అయిన 'నాటో' రష్యా పొలిమేరల వరకు విస్తరించింది. తాజాగా తన మద్దతుదారు జెలెన్‌స్కీని 2019 ఉక్రెయిన్ ఎన్నికల్లో గెలిపించింది. ఉక్రెయిన్‌ను కూడా నాటోలో చేర్చుకోవాలని ప్రయత్నాలు మొదలు కావడంతో, తన రక్షణ కోసం రష్యా ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ప్రారంభించింది. ప్రత్యక్షంగా ఉక్రెయిన్-రష్యాల మధ్య యుద్ధంగా కనబడుతున్నప్పటికీ, వాస్తవంలో అది నాటో-ప్రత్యేకించి అమెరికా-రష్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధంగా కొనసాగుతోంది. అమెరికా, యూరప్ దేశాలు ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేసి దాన్ని యుద్ధ రంగంలో నిలబెడుతున్నాయి.అమెరికాతో పోటీగా అణ్వాయుధాలు కలిగిన రష్యాను గెలవటం కష్టమని తెలిసినా అమెరికాకు తోడుగా రంగంలోకి దిగిన ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్ తదితర యూరప్ దేశాలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. తమ ఇంధన అవసరాల కోసం రష్యాపై ఆధారపడ్డ యూరప్, ఇంధన కొరత వలన జీవన వ్యయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. జీవన వ్యయ సంక్షోభం రాజకీయ సంక్షోభాలకు కూడా దారితీసింది. యూరప్ ఖండంలోకెల్లా అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న జర్మనీ, అమెరికా, ఇతర పశ్చిమ దేశాలతో కలిసి రష్యాపై ఆర్థిక ఆంక్షలు విధించాయి. దీంతో జర్మనీతో పాటు ఇతర యూరప్ దేశాల ఆర్థిక వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. జర్మనీకి రష్యా సహజ వాయువును తీసుకువచ్చే పైపులైన్‌ను ఉక్రెయిన్ ధ్వంసం చేసింది.

# ప్రపంచ 'పెట్టుబడిదారీ' లాభాపేక్ష మానవాళికి వినాశకరం

ఇప్పుడు సమస్య పునరుత్పాదక ఇంధన ధరలు కాదు. అమెరికాలో చమురు, సహజ వాయువు, బొగ్గు ఆధారంగా ఉత్పత్తి చేస్తున్న విద్యుత్ సంస్థలు మూత పెట్టడం. మానవ నాగరికత పెను ప్రమాదం అంచున ఉన్నప్పటికీ అమెరికా ఈ కంపెనీల ప్రయోజనాలు ఎలా కాపాడాలా అని చూస్తున్నది. మన దేశంలో సంప్రదాయ ఇంధన వనరుల పరిశ్రమలను యాథాతథంగా కొనసాగించడానికి కర్బన వాణిజ్యం, కర్బన సుంకాల పేరిట కొత్త నాటకం మొదలు పెట్టింది. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను చారిత్రకంగా లెక్కించడం కాకుండా తాజా ఉద్గారాలను ప్రాతిపదికగా తీసుకోవడంఅంటే అది వర్ధమాన దేశాల ప్రయోజనాలను దెబ్బ తీయడమే. ప్రస్తుత వాతావరణ సంక్షోభానికి కారణమైన ధనిక దేశాలు తమ బాధ్యత నుండి తప్పించుకోవడమే. 'కాప్' 29 సదస్సు కనీసం కూనిరాగంగా కూడా ముగియ లేదు. 'కాప్' 28 సదస్సు అనంతరం శిలాజ ఇంధనాల శకానికి స్వస్తి పలుకుదామని ప్రకటించారు. వాతావరణ మార్పులు, పేదరికం-జమిలి ప్రమాదాలను ఎదుర్కొంటున్న వర్ధమాన దేశాలకు భూరి సాయం అందిస్తామని వాగ్దానం చేసిన ధనిక దేశాలు ఆ వాగ్దానాల నుండి వెనకడుగు వేశాయి. శిలాజ ఇంధనాల వాడకాన్ని-ముఖ్యంగా చమురు, సహజ వాయువులను క్రమబద్ధంగా ఉపసంహరించుకోవడం గురించి నిర్దిష్టమైన హామీ ఏదీ ప్రకటించకపోగా వర్ధమాన దేశాలకు వాణిజ్య, వాణిజ్యేతర రూపాల్లో 1.3 లక్షల కోట్ల డాలర్ల సాయం అవసరం ఉండగా కేవలం 300 కోట్ల డాలర్ల సాయం అదీ 2033 నాటికి అందిస్తామని ప్రకటించాయి. వర్ధమాన దేశాలకు అవసరమైన 1.3 లక్షల కోట్ల డాలర్ల సాయం అందిస్తామని ఒక 'ప్రవిత్రమైన ఆకాంక్ష'ను వెలిబుచ్చడంతో సరిపెట్టాయి. వాతావరణ మార్పులు, పేదరికం ప్రమాదాలను ఎదుర్కొంటున్న పేద దేశాలకైనా ఒకింత ఆర్థిక సాయం ప్రకటించలేదు.ధనిక దేశాలు ప్రకటించిన 300 కోట్ల డాలర్ల సాయంలో అప్పులు, వాణిజ్య రుణాలు ఉన్నాయి. అంటే 'హరిత ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు ఇచ్చే పేరిట వర్ధమాన దేశాల మౌలిక సౌకర్యాల వ్యవస్థను ధనిక దేశాలు కబళించేందుకు చూస్తున్నాయి. ఇది నయా వలస దోపిడీ సాగించడానికి వేసిన ఎత్తుగడ తప్ప వేరొకటి కాదు. ధనిక దేశాలు ఇవ్వజూపుతున్న 'సాయం'లో కర్బన మార్కెట్ల వాణిజ్యం కూడా ఒకటి. ఇది సార్వభౌమ దేశాల ప్రజలను మోసగించడం మినహా మరొకటి కాదు. కర్బన మార్కెట్ల వాణిజ్యం ద్వారా ఆ యా దేశాల ఉద్గారాలను తగ్గించడం సాధ్యం కానే కాదు. వాతావరణ మార్పులను అరికట్టే పేరిట ధనిక దేశాలు, వాటి బహుళజాతి సంస్థలు కపట నాటకం ఆడుతున్నాయి.ఇంధన రంగం ఎదుర్కొంటున్న సవాళ్ళలో ప్రధానమైన విద్యుత్ రంగ పరిణామాల వరకే నేను ఈ వ్యాసంలో పరిమితం అవుతాను. రవాణా రంగంలో మార్కెట్ శక్తులు అత్యంత నాటకీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, అమ్మకాల వైపు మొగ్గాయి. వ్యవసాయం, పరిశ్రమల రంగాలలో విద్యుత్ అవసరాలు ఎంత కీలకమో అందరికీ తెలిసినదే. ఇప్పుడు నేనా విషయాల లోతుల్లోకి వెళ్లడం లేదు. 18వ శతాబ్దం మధ్య కాలం నుండి పరిశ్రమలకు, గృహావసరాలకు విద్యుత్ వినియోగం మొదలు కావడంతో వాతావరణంలో కర్బన ఉద్గారాలు పెరగసాగాయి. అలాగే రవాణా రంగంలో కార్లు, బస్సులు, లారీలకు పెట్రోలు, డీజిల్ వినియోగం పెరగడం, రైళ్లు నడిపేందుకు ఆవిరి/బొగ్గు వినియోగం పెరగడంతో భూగోళ ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ వచ్చాయి.1980వ దశకానికి వచ్చేసరికి వాతావరణ మార్పులకు సంబంధించిన శాస్త్రీయమైన అధ్యయనం, గణాంకాలు అందుబాటులోకి వచ్చాయి. చమురు, సహజ వాయువుల వెలికితీత వ్యాపారంలో ఉన్న బడా కార్పొరేషన్లకు%ొ%అవి వాతావరణంలోకి ఏ మేరకు గ్రీన్‌హౌస్ వాయువులకు (కర్బన ఉద్గారాలకు) కారణభూతం అవుతున్నాయో తెలిసికూడా వాటిని అరికట్టే మార్గాల మీద దృష్టి పెట్టలేదు. పైపెచ్చు వాతావరణ మార్పులు అనేవి నిరాధార అంచనాలను ప్రచారం చేసే, కొట్టి పారేసే సంస్థలకు, వ్యక్తులకు నిధులు సమకూర్చి మరీ ప్రచారానికి ఊతం ఇచ్చాయి. మానవ నాగరికతకు వినాశనం దాపురించినా సరే ఈ సంస్థలకు తాము గడించే లాభాలే ముఖ్యం అయిపోయాయి.

శిలాజ ఇంధనాల ప్లాంట్లకన్నా పునరుత్పాదక ఇంధన తయారీ పాంట్ల పెట్టుబడి, నిర్వహణ వ్యయాలు తక్కువ కావడంతో ఒక్కసారిగా పరిస్థితులు తిరగబడ్డాయి. వాస్తవానికి పునరుత్పాదక ఇంధనానికి సూర్యుని వేడిమి, సహజంగా వీచే గాలి ప్రధాన వనరులు కావడంతో ఈ ప్లాంట్ల నిర్వహణకు అయ్యే వ్యయం సున్నా. శిలాజ ఇంధనాల ఉత్పత్తి కేంద్రాల పెట్టుబడి వ్యయాలను కార్పొరేషన్లు ఏనాడో తిరిగి రాబట్టుకున్నాయి. ఈ ప్లాంట్ల నుండి సరఫరా అయ్యే విద్యుత్ కోసం మనం చెల్లిస్తున్న చార్జీలు కేవలం ప్లాంట్ల ఇంధన ఖర్చులే. గాలి వీచని రోజున, సూర్యుడు వెలుగు ఇవ్వని రోజున మనకు ఈ ప్లాంట్లు ఉత్పత్తి చేసే విద్యుత్ అవసరం పడుతుంది. పవన, సౌర విద్యుత్‌లు అందుబాటులో లేని సమయాల్లో పవర్‌గ్రిడ్‌ల నుండి మనకు విద్యుత్ సరఫరా అయ్యేలా చూడడానికి అవసరమైన విద్యుత్ నిల్వ కేంద్రాలను మనం ఇప్పటికీ రూపొందించుకోలేదు. అయినా ఈ సమస్యను కూడా సాంకేతికంగా అధిగమించాం. 'పంప్డ్ స్టోరేజి' బ్యాటరీ పని తీరుకు సమానమైనది. 'పురూలియా' పవర్ గ్రిడ్‌లో మనకు ఈ సౌకర్యం ఉన్నది కాబట్టి సమస్యకు పరిష్కారం దొరికినట్లే. ఇందుకోసం 'గ్రిడ్'ల స్థాయిలో భారీ ఎలక్ట్రికల్ బ్యాటరీల అవసరం కూడా ఉండదు.

శిలాజ ఇంధన వినియోగం నుండి పునరుత్పాదక ఇంధన వినియోగం వైపు మళ్లడానికి మనకు కావల్సినదల్లా సౌర విద్యుత్ ఉత్పాదనకు అవసరమైన ఫలకాలు, పవన విద్యుత్ ఉత్పాదనకు అవసరమైన భారీ పంకాలు పరిశ్రమ స్థాయిలో ఉత్పత్తి చేసి నెలకొల్పుకోవడమే. తద్వారా మనం శిలాజ ఇంధనాల ప్లాంట్ల నుండి క్రమేపీ వైదొలగవచ్చు. గ్రిడ్‌ల మీద ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి మనం విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తే ఇంధన సంబంధిత కర్బన ఉద్గారాలను 40 శాతం తగ్గించవచ్చు. గత పదేళ్ళుగా సౌర, పవన విద్యుత్ ఉద్పాదనలను గ్రిడ్‌లతో అనుసంధానించడం పెరిగింది. దానితో బొగ్గు, సహజ వాయువు, చమురు ఉపయోగించి ఉత్పత్తి చేసే ఒక కిలో వాట్ వ్యయం కన్నా పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి వ్యయం చాలా స్వల్పంగా లెక్క తేలింది. 2023లో గ్రిడ్‌ల సామర్థ్యం పెంపు మూలంగా మనకు శిలాజ ఇంధనాల వినియోగం ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ అవసరం లేకుండా పోయింది. ప్రపంచ వ్యాప్తంగా సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాలు పెరిగాయి. ముఖ్యంగా చైనా చాలా వేగం అందుకుంది. ప్రత్యామ్నాయ పునరుత్పాదక విధానం ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ మూలంగా కర్బన ఉద్గారాలు తగ్గుముఖం పడతాయి. ప్రపంచ జనాభాలో 3/4వ వంతు జనాభా నివసిస్తున్న దేశాలకు ఇది ప్రయోజనకరం.

ఈ దిశగా చైనా చేపట్టిన కృషిని శ్లాఘిస్తూ 'న్యూయార్క్ టైమ్స్' ప్రచురించిన వ్యాసం చదివితే ఈ పత్రిక చైనా అభిమాన సంఘంలో చేరిపోయిందా అన్న అనుమానం రాకమానదు. "2023లో చైనా సహా ప్రపంచవ్యాప్తంగా 425 గిగావాట్‌ల సామర్థ్యంగల సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు స్థాపించారు. చైనా ఒక్కటే 263 గిగావాట్‌ల సామర్థ్యం గల ఉత్పత్తి కేంద్రాలు స్థాపిస్తే మిగిలిన ప్రపంచ దేశాలన్నీ కలిసి 162 గిగావాట్‌ల సామర్థ్యం గల ఉత్పత్తి కేంద్రాలను స్థాపించాయి. ఇందులో అమెరికా వాటా కేవలం 33 గిగావాట్‌లు. 2019లో ప్రపంచ సౌర విద్యుత్ సామర్థ్యంతో 1/4వ వంతు సామర్థ్యాన్ని ఒక్క చైనాయే సాధించింది. 2023 నాటికి అదే చైనా ప్రపంచ సౌర విద్యుత్ సామర్థ్యంలో 62 శాతం సొంతం చేసుకుంది. చైనా సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని ఎనిమిది రెట్లు పెంచుకుంది. చైనా ఉత్పత్తి సామర్థ్యం ఇంత పెద్ద ఎత్తున పెరగకుండా ఉంటే ప్రపంచ దేశాల సౌర విద్యుత్ సామర్థ్యం కనీసం రెట్టింపు పెరగడం కూడా సాధ్యపడేది కాదు' అని పత్రిక పేర్కొంది. హరిత ఇంధన సామర్థ్యంలో చైనా అగ్రగామిగా, అమెరికా అట్టడుగున నిలిచాయి. ఐరోపా యూనియన్ దేశాలు, భారతదేశం 2023లో 13.5 గిగావాట్‌ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని జత చేశాయి. అయితే ఈ రెండు దేశాలు సౌర ఫలకాల ద్వారా విద్యుత్ ఉత్పాదన విధానం మీద ప్రధానంగా ఆధారపడ్డాయి. 'సెల్' ఉత్పత్తి విధానాన్ని పెంపొందించుకోలేదు. అదానీ సౌర విద్యుత్ సంస్థ, సెకి‌ల మధ్యన ఆంధ్రప్రదేశ్‌కు ఏడు గిగావాట్‌ల సౌర విద్యుత్ ఉత్పత్తి కోసం జరిగిన ఒప్పందంలో ముడుపుల భాగోతం నడిచిందని అమెరికా న్యాయాధికారులు అభియోగాలు నమోదు చేయడం మూలంగా సౌర విద్యుత్ ఉత్పాదన మీద ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది.ఐరోపా యూనియన్ దేశాలు హరిత ఇంధన విధానాలను రూపొందించి ఆర్భాటంగా ప్రకటించాయి. కానీ ఇప్పటికీ శిలాజ ఇంధనాల విద్యుత్ మీదనే ఎక్కువగా ఆధారపడ్డాయి. ఇంకా చెప్పాలంటే వాతావరణ మార్పులను అరికట్టే పేరిట సుంకాల ఆటంకాలు సృష్టిస్తున్నాయి. అమెరికా ప్రయోజనాలతో అంటకాగడం మూలంగా ప్రపంచ భవిష్యత్తునే కాకుండా స్వదేశీ పరిశ్రమల భవిష్యత్తును కూడా ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి. రష్యాపై అమెరికా విధించిన ఆర్థిక ఆంక్షల కారణంగా దేశం నుండి చౌకగా లభించే చమురు, సహజ వాయువుల కొనుగోళ్ళు నిలిపి వేసి అమెరికన్ బహుళజాతి సంస్థల నుండి అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నాయి ఐరోపా దేశాలు.

ఇప్పుడు సమస్య పునరుత్పాదక ఇంధన ధరలు కాదు. అమెరికాలో చమురు, సహజ వాయువు, బొగ్గు ఆధారంగా ఉత్పత్తి చేస్తున్న విద్యుత్ సంస్థలు మూత పెట్టడం. మానవ నాగరికత పెను ప్రమాదం అంచున ఉన్నప్పటికీ అమెరికా ఈ కంపెనీల ప్రయోజనాలు ఎలా కాపాడాలా అని చూస్తున్నది. మన దేశంలో సంప్రదాయ ఇంధన వనరుల పరిశ్రమలను యాథాతథంగా కొనసాగించడానికి కర్బన వాణిజ్యం, కర్బన సుంకాల పేరిట కొత్త నాటకం మొదలు పెట్టింది. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను చారిత్రకంగా లెక్కించడం కాకుండా తాజా ఉద్గారాలను ప్రాతిపదికగా తీసుకోవడం అంటే అది వర్ధమాన దేశాల ప్రయోజనాలను దెబ్బ తీయడమే. ప్రస్తుత వాతావరణ సంక్షోభానికి కారణమైన ధనిక దేశాలు తమ బాధ్యత నుండి తప్పించుకోవడమే. భారత్, చైనా, టర్కీ, రష్యా, తూర్పు ఆసియా దేశాలలో చౌకగా ఉత్పత్తి అవుతున్న విద్యుత్ కొనుగోళ్లను దెబ్బ తియ్యడానికి 'కర్బన సుంకాల' విధింపు పేరిట అమెరికా-ఐరోపా యూనియన్ దేశాలు అక్రమాలకు పాల్పడుతున్నాయి.

2025లో అమెరికా అధ్యక్ష పీఠం అధిరోహించనున్న డొనాల్డ్ ట్రంప్, అర్జెంటీనా ప్రస్తుత అధ్యక్షుడు జేవియర్ మిలేలు ఇద్దరూ వాతావరణ మార్పులు అన్న అంశాన్ని కొట్టిపారేసే ఘనులు. రానున్న కాలంలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అనేక విధానాలు తీవ్రమైన మార్పులకు గురయ్యే ప్రమాదం ఉన్నది. ప్రపంచం ఎలా పోయినా వీళ్ళకి బహుళజాతి సంస్థలు సంపాదించే లాభాల ప్రయోజనాలను కాపాడడమే ముఖ్యం. అంటే ప్రపంచం ఇవాళ రాజకీయంగా పెనుసవాల్‌ను ఎదుర్కోనున్నది. ఇది ఆర్థికపరమైన, సాంకేతిక పరమైన సవాలు కానే కాదు. విలువలతో కూడిన అంతర్జాతీయ వ్యవస్థ 'పేరిట అమెరికా ఇంత దుర్మార్గానికి పాల్పడుతుంటే జి-7 దేశాలు దానిని ఎదుర్కోవడానికి సాహసించడం లేదు. ప్రపంచ దేశాల మీద నయా వలస దోపిడీ కొనసాగుతున్నా ప్రశ్నించలేకుండా ఉన్నాయి. ఫ్రెంచి విప్లవానికి ముందు పదహారవ లూయిస్ చక్రవర్తి "నేను పోతే ప్రళయమే' అని హెచ్చరించిన చందంగా ధనిక దేశాలు వ్యవహరిస్తున్నాయి.

# కనీస 'మద్దతు' అవసరం



మాటల్లో ఊరేగించి, చేతల్లో ఉరి బిగించే మోసకారి విధానాలతో అన్నదాతల ఉసురు పోసుకోవటం పాలకులకు పరిపాటిగా మారింది. రైతు దేశానికి వెన్నెముక అంటూ ఉపన్యాసాలు ఊదరగొట్టే ప్రభుత్వాలు ఆ వెన్నెముకను కర్కశంగా విరిచేసే చేతలకు తెగిస్తున్నాయి. చేసిన శ్రమకు, ఉత్పత్తికి కనీసంలో కనీసంగా ఖరీదు కట్టటం అనేది ఒక సాధారణ న్యాయం. కానీ, ఈ సాధారణ న్యాయం దశాబ్దాల తరబడి రైతులకు అందటం లేదు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానే ఉంది. కేంద్రంలోని బిజెపి తాను అమలు చేస్తామని అనేకసార్లు వల్లించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి తదితర 11 డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీన నిరాహార దీక్ష చేపట్టి నెలరోజులు గడిచిపోయినా కేంద్రప్రభుత్వ పెద్దల్లో కనీస చలనం లేకపోవటం శోచనీయం.ఎండనక వాననక ఆరుగాలం చెమటోడ్చి కష్టించే అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వాటికి అదనంగా దళారుల మోసాలు, మార్కెట్ ధర పతనాలు, రవాణా భారాలూ చేరి, కష్టాలూ కన్నీళ్లే దిగుబడులుగా వ్యవసాయాన్ని వ్యయభరితంగా మార్చేశాయి. ఈ దుర్భర స్థితి నుంచి రైతును రక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కష్టాలను మరింత పెంచుతున్నాయి తప్ప, భరోసాగా నిలవటం లేదు. దరిమిలా దేశంలో గత మూడు దశాబ్దాల్లో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇటీవల సుప్రీంకోర్టు తనకందిన అధికారిక నివేదిక నుంచి పేర్కొంది. నివేదికలకెక్కని చావులను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యల లెక్క ఏడు లక్షలకు పైబడే ఉంటుందని పరిశీలకుల అంచనా. వ్యవసాయమొక ప్రధాన జీవన రంగంగా సాగుతున్న దేశంలో రైతుల పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చకపోగా ఎరువుల ధరలను పెంచి, సహకార వ్యవస్థలను, మార్కెట్టు యార్డులను నిర్వీర్యపర్చి మరిన్ని ఇక్కట్లను జోడించింది.వ్యవసాయరంగం సంక్షోభం నుంచి బయటపడటానికి గతంలో స్వామినాథన్ కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. పంటలకు మద్దతు ధర (సి2 ం 50 శాతం)ను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయాలు పెంచాలని సూచనలు చేసింది. దశాబ్దం క్రితం వరకూ అధికారంలోకి రాక ముందు బిజెపి బలంగా వినిపించిన ఎన్నికల వాగ్దానాల్లో ఇవన్నీ ఉన్నాయి. గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసి, రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! ఉన్న రాయితీలను తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి ఒడిగట్టింది. వాటిని వెనక్కి కొట్టటానికి లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేశారు. తప్పని పరిస్థితుల్లో మోడీ క్షమాపణలు చెప్పి, ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, ఆ తరువాత ఈ మూడేళ్లలో రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఉపకారంగా మోడీ పరివారం చెప్పుకుంటోంది.ఇలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. రైతు సమస్యలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల విడుదల నివేదిక కూడా దీనినే స్పష్టం చేస్తోంది. కనీస మద్దతు ధరకు గ్యారంటీ, రుణమాఫీ, పిఎం కిసాన్ నిధుల రెట్టింపు, బడ్జెట్లో వ్యవసాయరంగ వాటా పెంపు వంటి ప్రతిపాదనలు చేసింది. మోడీ ప్రభుత్వం తాను చెప్పుకుంటున్నట్టు రైతులకు ఇప్పటికే చాలా మేళ్లు చేసివుంటే-కొత్తగా ఈ ప్రతిపాదనలు ఎందుకు? రైతాంగం పట్ల కత్తి కట్టినట్టు వ్యవహరించే ధోరణికి బిజెపి ప్రభుత్వం ఇకనైనా స్వస్తి పలకాలి. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలి. భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి. రైతు నిశ్చింతగా ఉండటానికి, వ్యవసాయరంగం నిలబడటానికి ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి.

# 10వ తరగతి మోడల్ పేపర్లు

సత్యమేవ -జయతే
---->పదవ తరగతి విద్యార్థుల కోసం మా ప్రయత్నం.

Total No. of Printed Pages : 8

**TELUGU (First Language)**

**తెలుగు (ప్రథమభాష)**

**S.S.C. Public Examinations**

మాదిరి ప్రశ్నాపత్రం

( Model Question Paper

**సమయం : 3 గం|| 15 ని||లు** **గరిష్ఠ మార్కులు : 100**

**సూచనలు :**
1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2. ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15ని||లు, జవాబులు రాయడానికి 3 గం||ల సమయం ఉంటుంది.
3. ప్రశ్నలన్నింటికి సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.

## విభాగము - I

**I. అవగాహన - ప్రతిస్పందన : (32 మా**

**1. ఈ క్రింది పరిచిత పద్యాలలో ఒకదానిని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబిమ్ము.** **8 మా**

యవన పుణ్యాంగనామణి వగుదుగాక
హైందవులపూజ తల్లియట్లందరాదె?
నీదురూపము నాయందు లేద యైనఁ
గనని తల్లివిగా నిన్ను గారవింతు

**ప్రశ్నలు :**

అ) పై పద్యంలోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు ?

ఆ) శివాజీ యవన కాంతను ఏమని ప్రార్థిస్తున్నాడు ?

ఇ) శివాజీ యవనకాంతను ఎలా గౌరవిస్తున్నాడు ?

ఈ) ఏదేని ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

**(లేదా)**

వఱదైన చేనుదున్నకు
కరవైనను బంధుజనులకడకేగకుమీ
పరులకు మర్మముసెప్పకు
పిఱికికి దళవాయితనముఁ బెట్టకు సుమతీ !

**ప్రశ్నలు :**

ఉ) ఎప్పుడు పొలాన్ని దున్నరాదు ?

ఊ) ఏ సమయంలో బంధువుల వద్దకు వెళ్ళకూడదు ?

ఋ) రహస్యాలను ఎవరికి చెప్పకూడదు ?

ౠ)సుమతీ శతకం ఎవరు రాశారు ?

**2. కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబిమ్ము.** **8 మా**

అర్థములు నిత్యములు గావు. యౌవనము ఝురీవేగ తుల్యము. జీవనము బుద్బుదప్రాయము. కాబట్టి బుద్ధి మంతుడు సత్వరము ధర్మము సమాచరింపవలెను. అట్లు సమాచరింపనివాడు పశ్చాత్తాపముఁ బొంది శోకాగ్ని సంతప్తుడగును. నీవతిసంచయము చేసితివి. దాని దోషమిది. కాబట్టి అతి సంచయేచ్ఛ తగదు. ఒరులకిచ్చి భుజించినదే తన సొత్తు. పరులకీక తాను గుడువక కూడబెట్టిన ద్రవ్యము చచ్చిన తఱి వెంట రాబోదు.

**ప్రశ్నలు :**

అ) అర్థములు ఎటువంటివి ?

ఆ) జీవనము ఎటువంటిది ?

ఇ) బుద్ధిమంతుడేమి చెయ్యాలి ?

ఈ) ఏదేని ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

**3. రామాయణం నుండి ఇచ్చిన కింది సంఘటనలు ఏయే కాండలకు చెందినవో రాయండి.** **8 మా**

అ) ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ సీతకు శుభశకునాలు తోచాయి.

ఆ) రామకథ వాల్మీకి మనసులో నాటుకు పోయింది.

ఇ) దండకారణ్యంలో మునుల ఆశ్రమాలను సందర్శిస్తూ పోతున్నారు సీతారామలక్ష్మణులు.

ఈ) ఒకనాటి అర్ధరాత్రి మాయావి కిష్కింధకు వచ్చి వాలిని యుద్ధానికి ఆహ్వానించాడు.

**4. క్రింది వార్తను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **8 మా**

ప్రభాతవార్త (పుంగనూరు) : (25-06-2023)

పుంగనూరు సమీపంలోని “సదుం” ప్రాంతానికి చెందిన “ఇర్ల నారాయణ” అనే రైతు సాధించిన అద్భుత విజయాన్ని అధికారులు, ప్రజలు, అందరూ అభినందిస్తున్నారు. గత ఐదేళ్ళుగా తన ఎనిమిదెకరాల పొలంలో పత్తి, వరి, చెఱకు సాగు చేస్తూ దిగుబడి, ఆదాయం సరిగాలేక అప్పుల పాలైన నారాయణ ప్రత్యామ్నాయ పంటల కోసం కొత్తగా ఆలోచించాడు. మార్కెట్‌లో ఎప్పుడూ ధర నిలకడగా ఉంటూ ఎక్కువ దిగుబడినిస్తున్న పి.కె.ఎం-2 మునగ సాగుపై దృష్టి సారించాడు. తక్కువ నీటి వినియోగంతో ఎకరాకు 40 వేల రూపాయల ఖర్చుతో సాగు చేసిన మునగ ఆరు నెలల్లో దిగుబడి నిచ్చింది. ఎకరాకు 50 నుండి 60 క్వింటాళ్ల దిగుబడి రావడంతో, ఖర్చులు పోగా ఎకరాకు రెండు లక్షల వంతున ఎనిమిదెకరాలకు 16 లక్షల రూపాయల ఆదాయం సాధించి నారాయణ అప్పుల బారి నుండి విముక్తుడయ్యాడు. ఒక సాధారణ రైతు సాధించిన ఈ విజయం రైతాంగానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

**ప్రశ్నలు :**

అ) ఈ వార్తలో పేర్కొన్న రైతు ఎవరు ?

ఆ) రైతు ఏ పంటలు సాగుచేసి నష్టపోయాడు ? ఎందుచేత ?

ఇ) “మునగ” ద్వారా రైతు సాధించిన ఆదాయమెంత ?

ఈ) పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

## విభాగము - II

**వ్యక్తీకరణ - సృజనాత్మకత : (36 మా)**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 3 × 4 = 12 మా**

5. “మాణిక్యవీణ” పాఠ్యభాగకవి ‘విద్వాన్ విశ్వం’ గురించి రాయండి.

6. “గోరంత దీపాలు” పాఠ్యభాగ నేపథ్యం రాయండి.

7. “హనుమంతుడు” పాత్ర స్వభావం రాయండి.

**క్రింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. 3 × 8 = 24 మా**

8. “శివాజీ వ్యక్తిత్వాన్ని” విశ్లేషించి రాయండి.

**(లేదా)**

హనుమంతుడు “సముద్ర లంఘనం” ఎలా చేశాడో రాయండి.

9. “సీతారామకళ్యాణం” గురించి రాయండి. **(లేదా)**


సేతువు నిర్మాణం గురించి రాయండి.

10. స్త్రీలపై దాడులను, వివక్షతను ఖండిస్తూ “కరపత్రం” రూపొందించండి.

**(లేదా)**

కోపం వలన కలిగే అనర్థాలను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

## ఈ టిప్స్ ఫాలో అవ్వండి... పరీక్షలో విజయం సాధించండి



# భద్రత బలోపేతం..
# రికార్డు ప్రయాణాలు..

## - గ్లోబల్ హబ్‌గా పౌర విమానయానం..!



కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం, మెరుగైన వసతులు, అంతర్జాతీయ ఏవియేషన్ హబ్స్ అభివృద్ధితో దేశీయ పౌర విమానయాన రంగం 2024లో గణనీయ పురోగతి సాధించింది. పౌర విమానయాన రంగం అభివృద్ధికి కేంద్ర విధానాలు సహాయకారిగా నిలిచాయి. తద్వారా దేశవ్యాప్తంగా భారతీయులు తమకు నచ్చిన క్షేత్రాలకు విమానయానం చేసేందుకు డిమాండ్ పెరిగింది. దేశంలో తొలిసారి ఒక్కరోజే ఐదు లక్షల మంది విమాన ప్రయాణం చేసిన రికార్డు నమోదైంది. నవంబర్ 17న దేశవ్యాప్తంగా 5,05,412 మంది ప్రయాణికులు విమానాల్లో పర్యటించారు. 3100కి పైగా విమానాలు ఐదు లక్షల మందికి పైగా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చడంతో భారత్.. గ్లోబల్ ఏవియేషన్ హబ్ గా అవతరిస్తోందనడానికి నిదర్శనంగా నిలుస్తోంది.

2024 ఆర్థిక సంవత్సరలో మొత్తం 15 శాతం విమాన ప్రయాణికులు పెరిగారు. ఈ ఏడాది 37.6 కోట్ల మంది ప్రయాణికులు భారత విమానాశ్రయాల మీదుగా ప్రయాణించారు. తద్వారా ప్రపంచంలోకెల్లా మూడో అతిపెద్ద విమానయాన రంగంగా నిలిచింది. నవంబర్ నెలలో 999 బాంబు బెదిరింపు కాల్స్ లేదా మెసేజ్ లు వచ్చాయి. బాంబు బెదిరింపు కాల్స్, మెసేజీలపై జనవరి నుంచి నవంబర్ మధ్య 256 కేసులు నమోదైతే, అక్టోబర్ 14- నవంబర్ 14 మధ్య 163 కేసులు నమోదు కాగా, 12 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.

దేశ ప్రజలందరికీ విమానయాన సర్వీసులు అందుబాటులోకి తేవడానికి కేంద్రం 'ఉడాన్' స్కీమ్ తెచ్చింది. తూర్పు నుంచి పశ్చిమానికి, ఉత్తరం నుంచి దక్షిణానికి మధ్య 34 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను అనుసంధానించేందుకు ఉడాన్ స్కీమ్ ఉపకరించింది. దేశవ్యాప్తంగా నవంబర్ 25 నాటికి ఉడాన్ స్కీం సాయంతో 86 విమానాశ్రయాల పరిధిలో 609 రూట్లను అనుసంధానించారు. పౌర విమాన యానరంగాన్ని మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. అధునాతన భద్రతా ఏర్పాట్లతో ప్రయాణికులకు భదత్రా సౌకర్యం మరింత మెరుగు పరిచారు.

సీసీటీవీ కెమెరాలు, డ్యుయల్ వ్యూ ఎక్స్-బీఐఎస్, బయో మెట్రిక్ యాక్సెస్ కంట్రోల్ సిస్టమ్, క్యూ మేనేజ్ మెంట్ సిస్టమ్, ఆటోమోటివ్ ట్రే రిట్రైవల్ సిస్టమ్, పెరిమీటర్ ఇంట్రుషన్ డిటెక్షన్ సిస్టమ్, రిమోట్ స్క్రీనింగ్ తదితర సేఫ్టీ పద్దతులను దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో అమల్లోకి తెచ్చారు.

# వ్యాపారం

# రూపాయి పతనం..
# బెడిసికొడుతున్న ప్రయత్నాలు

- రూపీ ఏ 85.80
- ఇంట్రాడేలో 53 పైసలు.. చివర్లో 21 పైసల పతనం



**ముంబై :** కరెన్సీ పతనాన్ని అడ్డుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. దీంతో రోజుకొక కనిష్ఠ స్థాయికి పడిపోతున్న విలువ శుక్రవారం ఏకంగా పాతాళంలోకి జారుకున్నది. ఇంట్రాడేలో 85.80 స్థాయికి పడిపోయిన డాలర్-రూపీ ఎక్సేంజ్ రేటు పతనాన్ని అడ్డుకోవడానికి రిజర్వుబ్యాంక్ అన్ని అస్త్రాలను సంధించడంతో చివర్లో ఈ భారీ పతనాన్ని తగ్గించుకోగలిగింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు భారీగా పుంజుకోవడం రూపాయి పతనానికి అడ్డుకట్టవేసింది. 85.31 వద్ద ప్రారంభమైన డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఇంట్రాడేలో 53 పైసలు కుంగి చారిత్రక కనిష్ఠ స్థాయి 85.80కి జారుకున్నది. సెంట్రల్‌బ్యాంక్ జోక్యంతో భారీ నష్టాల నుంచి కోలుకొని చివరకు 21 పైసల నష్టంతో 85.48 వద్ద ముగిసింది. గడిచిన రెండేండ్లలో ఒకేరోజు ఇంతటి స్థాయిలో పతనం చెందడం ఇదే తొలిసారి. ఫిబ్రవరి 2, 2023న రూపాయి విలువ అత్యధికంగా 68 పైసలు పడిపోయిన విషయం తెలిసిందే.

# క్రీడలు

## తగ్గేదేలే.. పుష్ప స్టైల్‌లో నితీశ్ హాఫ్ సెంచరీ సెలబ్రేషన్స్.. వీడియో వైరల్



**మెల్‌బోర్న్ :** బాక్సింగ్ డే టెస్టులో భారత్ మళ్లీ గాడిలో పడింది. ఫాలో ఆన్ గండం నుంచి బయటపడిన టీమ్‌ఇండియా.. తొలిఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా నిర్దేశించిన స్కోర్ దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నది. ఈ క్రమంలో టీమ్‌ఇండియా నయా స్టార్ నితీశ్ రెడ్డి ఆసీస్‌పై తొలి అర్ధ శతకం నమోదుచేశాడు. దీంతో పుష్ప స్టైల్‌లో 'తగ్గేదేలే' అంటూ మేనరిజంతో సంబురాలు చేసుకున్నాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నది. మూడో ఆటను ప్రారంభించిన కొద్ది సేపటికే పంత్, జడేజాను ఆసీస్ బౌలర్లు పెవీలియన్‌కు పంపారు. దీంతో భారత్ ఫాల్ ఆన్ గండం నుంచి బయటపడం కష్టమనే అనిపించింది. అయితే నవీన్ రెడ్డి ఆస్ట్రేలియా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ తనదైన షాట్స్‌తో స్కోర్ బోర్డును పరుగులు పెట్టిస్తున్నాడు. మరో ఎండ్‌లో అతనికి వాషింగ్టన్ సుందర్ చక్కని సహకారం అందిస్తున్నాడు. దీంతో భారత్ 324 రన్స్ చేసింది. ప్రస్తుతం నితీశ్ (85), సుందర్ (39) రన్స్‌తో క్రీజులో ఉన్నారు. టీమ్‌ఇండియా 150 రన్స్ చేయాల్సి ఉంది.

# ఎదురీత

## నిలబడి తడబడ్డ భారత్
## తొలి ఇన్నింగ్స్‌లో 164/5
## స్మిత్ భారీ శతకం
## ఆసీస్ 474 ఆలౌట్



మెల్‌బోర్న్ : భారత్, ఆస్ట్రేలియా మధ్య మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)లో జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టులో రెండో రోజూ ఆతిథ్య జట్టుదే పైచేయి. స్టీవ్ స్మిత్ (197 బంతుల్లో 140, 13 ఫోర్లు, 3 సిక్సర్లు) భారీ శతకానికి తోడు కెప్టెన్ పాట్ కమిన్స్ (49) మెరుపులతో తొలి ఇన్నింగ్స్‌లో కంగారూలు 474 పరుగుల భారీ స్కోరు సాధించారు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 46 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 164 పరుగులు చేసింది.

యశస్వీ జైస్వాల్ (118 బంతుల్లో 82, 11 ఫోర్లు, 1 సిక్స్), విరాట్ కోహ్లీ (86 బంతుల్లో 36, 4 ఫోర్లు) రెండో వికెట్‌కు శతక భాగస్వామ్యంతో కుదురుకున్నట్టే కనిపించినా చివర్లో అనవసర తప్పిదాలతో వికెట్లు చేజార్చుకోవడంతో భారత్ మళ్లీ కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ ఇంకా 310 పరుగులు వెనుకబడి ఉంది. రిషభ్ పంత్ (6 నాటౌట్), రవీంద్ర జడేజా (4 నాటౌట్) క్రీజులో ఉండగా నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ మాత్రమే బ్యాటింగ్ చేయగల సమర్థులు. ఈ నేపథ్యంలో రోహిత్ సేన ఏ మేరకు ఆసీస్ ఆధిక్యాన్ని తగ్గిస్తుందనేది ఆసక్తికరం.

**నిలబడ్డా.. తడబడ్డారు!**

రెండో రోజు లంచ్ తర్వాత కొద్దిసేపటికే ఆసీస్‌ను ఆలౌట్ చేసిన భారత్.. తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చీ రాగానే షాక్ తగిలింది. గత రెండు మ్యాచ్‌లలో మిడిలార్డర్‌లో వచ్చి విఫలమైన సారథి రోహిత్ శర్మ (3).. మెల్‌బోర్న్‌లో ఓపెనింగ్ చేసినా అతడి బ్యాటింగ్‌లో మార్పు రాలేదు. కమిన్స్ వేసిన రెండో ఓవర్లో ఆఖరి బంతిని పుల్‌షాట్ ఆడబోయిన హిట్‌మ్యాన్ మిడాన్ వద్ద బొలాండ్‌కు క్యాచ్ ఇచ్చాడు. కానీ వన్‌డౌన్‌లో వచ్చిన కేఎల్ రాహుల్ (42 బంతుల్లో 24, 3 ఫోర్లు).. జైస్వాల్‌తో కలిసి ఆసీస్ బౌలర్లను అడ్డుకున్నాడు. క్రీజులో కుదురుకుంటున్న రాహుల్.. సరిగ్గా టీ విరామానికి ముందు కమిన్స్ వేసిన 15వ ఓవర్లో ఆఖరి బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన కోహ్లీకి జతకలిసిన జైస్వాల్.. ఆసీస్ పేస్ త్రయాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. కోహ్లీ కూడా ఆరంభంలో ఆఫ్‌స్టంప్ ఆవల పడ్డ బంతులను వెంటాడటం మానుకుని డిఫెన్స్‌కు ప్రాధాన్యమిచ్చాడు.

ఆసీస్ బౌలర్లు పదే పదే అటువైపుగా బంతులేసినా ఏకాగ్రత కోల్పోలేదు. స్టార్క్ వేసిన 29వ ఓవర్లో 4, 3తో 81 బంతుల్లో జైస్వాల్ అర్ధసెంచరీ పూర్తయింది. క్రమంగా క్రీజులో పాతుకుపోయిన కోహ్లీ కూడా స్ట్రైక్ రొటేట్ చేస్తూ ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. రెండో వికెట్‌కు శతక భాగస్వామ్యం (102) పూర్తిచేసుకుని సాఫీగా సాగుతున్న ఈ జోడీ సమన్వయ లోపంతో వికెట్లను కోల్పోయింది. చివరి సెషన్‌లో మరో అరగంట అయితే ఆట ముగుస్తుందనగా బొలాండ్ 41వ ఓవర్లో చివరి బంతికి జైస్వాల్ రనౌట్ అయ్యాడు. అతడే వేసిన మరుసటి ఓవర్లో కోహ్లీ.. మళ్లీ ఆఫ్‌స్టంప్ ఆవల బంతిని ఆడబోయి కీపర్ కేరీకి క్యాచ్ ఇచ్చాడు. ఆకాశ్ దీప్ డకౌట్ అయ్యాడు.

**స్మిత్ సూపర్ సెంచరీ**

అంతకుముందు ఓవర్ నైట్ స్కోరు 311/6తో రెండో రోజు ఆట ఆరంభించిన ఆస్ట్రేలియా.. తొలి రోజు దూకుడునే కొనసాగించింది. 68 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ఆడిన స్మిత్.. కమిన్స్ అండగా రెచ్చిపోయాడు. బుమ్రా బౌలింగ్‌లో భారీ సిక్సర్‌తో 90లలోకి వచ్చిన అతడు.. నితీశ్ రెడ్డి ఓవర్లో ఫోర్ కొట్టి తన టెస్టు కెరీర్‌లో 34వ శతకాన్ని పూర్తిచేశాడు. మెల్‌బోర్న్‌లో అతడికి ఇది ఐదో టెస్టు శతకం. సెంచరీ తర్వాత స్మిత్.. టీ20 మోడ్‌లోకి మారాడు. అర్ధ సెంచరీకి ఒక్క పరుగు దూరంలో కమిన్స్ నిష్క్రమించినా స్మిత్ జోరు తగ్గలేదు. తొలి సెషన్‌లో ఆసీస్ 27 ఓవర్లలోనే 5.29 సగటుతో 143 పరుగులు రాబట్టింది. అయితే లంచ్ తర్వాత మొదటి ఓవర్లోనే జడేజా.. మిచెల్ స్టార్క్ (15)ను ఔట్ చేశాడు. ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో ముందుకొచ్చి ఆడబోయిన స్మిత్.. దురదృష్టవశాత్తూ బౌల్డ్ అయ్యాడు.

**సంక్షిప్త స్కోర్లు**

ఆస్ట్రేలియా: 474 ఆలౌట్ (స్మిత్ 140, లబూషేన్ 72, బుమ్రా 4/99, జడేజా 3/78)

46 ఓవర్లలో 164/5 (జైస్వాల్ 82, కోహ్లీ 36, బొలాండ్ 2/24, కమిన్స్ 2/57)



# జైలర్ 2.. గ్లామర్ కూడా గట్టిగానే..!

సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన జైలర్ సినిమా ఆయన మాస్ స్టామినా ఏంటన్నది చూపించింది. కొన్నాళ్లుగా రజినీ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర పెద్దగా మెప్పించట్లేదు. కానీ నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్షన్ లో వచ్చిన జైలర్ మాత్రం సూపర్ స్టార్ ఫ్యాన్స్ ఆకలి తీర్చింది. మిడిల్ ఏజ్ లుక్కే అయినా రజిని యాక్షన్ సీన్స్ అన్నీ ఫ్యాన్స్ కి ఫీస్ట్ అందించాయి. జైలర్ హిట్ తో తిరిగి ఫాం లోకి వచ్చిన రజిని ఈ ఇయర్ వేట్టయ్యన్ తో అలరించార్.ప్రస్తుతం లోకేష్ కనకరాజ్ డైరెక్షన్ లో కూలీ సినిమా చేస్తున్న రజిని నెక్ట్స్ జైలర్ 2 ని చేస్తున్నాడని తెలిసిందే. సూపర్ స్టార్ బర్త్ డేకి సినిమా ప్రకటించగా ఫ్యాన్స్ అందరు కూడా ఈ సీక్వల్ పై మరిన్ని అంచనాలు పెట్టుకున్నారు. జైలర్ సీక్వల్ గా వస్తున్న ఈ సినిమాలో యాక్షన్ విషయంలో లెక్క తగ్గకుండా చూస్తున్నాడు నెల్సన్. జైలర్ యాక్షన్ సీన్స్ కి సూపర్ క్రేజ్ రాగా పార్ట్ 2 లో అంతకుమించి ఫైట్స్ ఉండేలా చూస్తున్నారట.అంతేకాదు ఈసారి గ్లామర్ పరంగా కూడా ఆడియన్స్ ని ఖుషి చేసేలా చూస్తున్నారు. అందుకే జైలర్ 2 లో కె.జి.ఎఫ్ భామ శ్రీనిధి శెట్టిని కూడా సెలెక్ట్ చేశారు. కె.జి.ఎఫ్ 1, 2 సినిమాల తర్వాత శ్రీనిధికి వచ్చిన క్రేజ్ కు ఆమె చేస్తున్న సినిమాలకు అసలు సంబంధమే లేదు. హిట్ కొట్టాం కదా అని వచ్చిన ప్రతి సినిమా చేయాలని అనుకోలేదు శ్రీనిధి అందుకే ఆచి తూచి కథలను ఎంపిక చేసుకుంటుంది. తెలుగు నుంచి ఎన్నో సినిమాల ఆఫర్లు రాగా అమ్మడు నానితో హిట్ 3, సిద్ధు జొన్నలగడ్డతో తెలుసు కదా సినిమాలు చేస్తుంది. ఇక కోలీవుడ్ లో సూపర్ స్టార్ రజినీకాంత్ తో జైలర్ 2 చేస్తుంది. అమ్మడు చేస్తుంది అంటే ఆ సినిమా సంథింగ్ స్పెషల్ అన్నట్టే లెక్క అనిపించుకోవాలని ట్రై చేస్తుంది. సూప హిట్ ఫ్రాంచైజీలో భాగం అవ్వడం కచ్చితంగా శ్రీనిధికి కలిసి వచ్చే అంశమే అని చెప్పొచ్చు. శ్రీనిధితో పాటు తమన్నా కూడా పార్ట్ 2 లో నటిస్తుందని తెలుస్తుంది. సో జైలర్ 2 యాక్షనే కాదు గ్లామర్ కూడా నెక్ట్స్ లెవెల్ లో ఉండబోతుంది. జైలర్ 2 సినిమా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. కూలీ షూటింగ్ పూర్తి చేసిన రజిని త్వరలోనే జైలర్ 2 షూటింగ్ లో పాల్గొంటారని తెలుస్తుంది.



సినీనటి స్రవంతి చొక్కారపు లేటెస్ట్ ఫోటోలతో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటారు. తాజాగా స్టైలిష్ లుక్‌లో ఆమె జరిపిన ఫోటోషూట్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నది. ట్రెండ్ అవుతున్న అందాల భామ ఫోటోలపై మీరు ఓ లుక్కేయండి

## ఆ పార్ట్‌ని గులాబీ రంగుతో హైలైట్ చేస్తూ.. స్లీవ్ లెస్ బ్లౌజ్‌లో గ్లామర్ ట్రీట్

### అది నడుమా నయగారమా..!

# మత్తెక్కిస్తున్న సిమ్రాన్ చౌదరి

చాలా మంది హీరోయిన్స్ ఒకే ఒక్క సినిమాతో క్రేజ్ తెచ్చుకుంటారు అలాంటి వారిలో సిమ్రాన్ చౌదరి ఒకరు. 'ఈ నగరానికి ఏమైంది?' సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది సిమ్రాన్ చౌదరి. తొలి సినిమాతోనే తన అందం అభినయంతో ఆకట్టుకుంది ఈ భామ. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ భామ రెగ్యులర్ గా తన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా బాల్కనీలో నిలుచోని నడుము అందాలతో బ్లాక్ అండ్ వైట్ ఫోటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట సెగలు రేపుతున్నాయి.



# ఆల్ టైమ్ రికార్డుల్లో దూసుకెళ్తున్న పుష్ప రాజ్..



పుష్ప 2 సక్సెస్ తో సౌత్ సినిమాల స్థాయి మరో లెవెల్ కు వెళ్లింది. టాక్ బాగుంటే స్టార్ హీరోల సినిమాలకు కలెక్షన్లు ఏ రేంజ్ లో ఉంటాయో బన్నీ ఋజువు చేశాడు. సుకుమార్ దర్శకత్వం వహించిన "పుష్ప 2: ది రూల్" సినిమా దేశ వ్యాప్తంగా ఓ సెన్సేషన్‌గా నిలిచింది. ఈ సినిమా కేవలం పాన్ ఇండియా స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా అద్భుత విజయాన్ని సాధించింది. విడుదలైన 22 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1700 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి ఆల్ టైమ్ రికార్డుల్లో తన స్థానాన్ని సురక్షితం చేసుకుంది. పుష్ప 2 రికార్డు స్థాయి కలెక్షన్లు టాలీవుడ్‌కు గర్వకారణంగా నిలిచాయి. ఇక నార్త్ ఇండియాలో కూడా పుష్ప 2 సృష్టించిన సునామీకి తోడు హిందీ బెల్ట్‌లో మొదటి వారమే రూ. 400 కోట్ల పైగా వసూళ్లు సాధించడం ఒక చరిత్ర. ఇప్పటికే లెక్క అక్కడ 700 కోట్లు దాటింది. ఇక నైజాం, సీడెడ్, ఆంధ్రా ప్రాంతాల్లోనూ ఈ చిత్రం భారీ వసూళ్లను నమోదు చేసి, స్థానిక మార్కెట్‌లో నయా ట్రెండ్ సెట్ చేసింది. ప్రస్తుతం ఆల్ టైమ్ అత్యధిక వసూళ్ల జాబితాలో పుష్ప 2 మూడో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో మొదటి స్థానంలో అమీర్ ఖాన్ నటించిన "దంగల్" ఉంది, ఇది వరల్డ్ వైడ్ గా రూ. 2000 కోట్లకుపైగా వసూళ్లను సాధించింది. తరువాతి స్థానంలో "బాహుబలి 2: ది కన్‌క్లూజన్" ఉంది, ఇది రూ. 1810 కోట్ల వసూళ్లను అందుకుంది. కానీ పుష్ప 2 సునామీ కొనసాగుతుండడంతో బాహుబలి 2 రికార్డును కూడా త్వరలోనే పుష్ప 2 బ్రేక్ చేయగలదని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయంగా కూడా పుష్ప 2 పెద్దదైన మార్కెట్‌ను అందుకుంది. యుఎస్, ఆస్ట్రేలియా, యుకె వంటి దేశాల్లో ఈ చిత్రం భారీ వసూళ్లను సాధిస్తోంది. హిందీతో పాటు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోనూ ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేయడం విశేషం. డీవీడీ, ఓటిటి హక్కుల పరంగా కూడా పుష్ప 2 రికార్డు స్థాయిలో డీల్స్ సొంతం చేసుకోవడం చూస్తుంటే, ఈ చిత్రం అద్భుతమైన కమర్షియల్ సక్సెస్ అని చెప్పాలి. పుష్ప 2 మాత్రమే కాదు, టాప్ 5 జాబితాలో ఇతర భారతీయ సినిమాలు కూడా తమదైన ముద్ర వేశాయి. దంగల్, బాహుబలి 2, పుష్ప 2, ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్ చాప్టర్ 2 చిత్రాలు భారతీయ సినిమా స్థాయిని ప్రపంచానికి చాటిచెప్పాయి.

# 'హరిహర వీరమల్లు' షూటింగ్.. జాయిన్ అయిన పవన్..

ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసింది. కొంతకాలం సినిమాలకి కూడా బ్రేక్ ఇచ్చాడు పవన్. రాజకీయాల కోసం సినిమాలను పూర్తిగా మానేయకుండా తను కమిట్ అయిన సినిమాలను పూర్తి చెయ్యాలనుకున్నాడు. అలా ఆయన ఒప్పుకున్న సినిమాల్లో హరిహర వీరమల్లు సినిమా కూడా ఒకటి.అయితే ఇప్పటివరకు ఆయన ఈ సినిమా ఎప్పుడు స్టార్ట్ చేస్తారన్న డౌట్ అందరిలో నెలకొంది. ఈ నేపథ్యంలో హరిహర వీరమల్లు నుండి అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నప్పటికీ ఇటీవల దీని షూటింగ్ చివరి షెడ్యూల్ కి చేరిందని మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. అలాగే చివరి షెడ్యూల్ లో పవన్ సైతం జాయిన్ కానున్నారని తెలిపారు. తాజాగా పవన్ హరిహర వీరమల్లు సినిమా చివరి షెడ్యూల్ లో జాయిన్ అయినట్టు తనకి సంబంధించిన ఓ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. 'ధర్మం కోసం పోరాటంలో ఆఖరి అధ్యాయం మొదలు'.. అని ఆ పోస్ట్ లో పేర్కొన్నారు. ఈ సినిమా స్టార్ట్ చేసి దాదాపుగా మూడు ఏళ్లు అవుతుంది. ఇప్పటికి పూర్తికావస్తోంది.మార్చి 28, 2025 లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తామని ప్రకటించారు మేకర్స్. దర్శకుడు జ్యోతికృష్ణ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను మేఘా సూర్య ప్రొడక్షన్‌పై ఏఎంరత్నం, ఏ దయాకర్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ రావాల్సి ఉన్నాయి.



### హాట్ అండ్ సెక్సీగా...

# అమైరా దస్తూర్

అమైరా దస్తూర్ తరచుగా తన వార్డ్‌రోబ్ ఎంపికలతో అందరినీ అసూయపడేలా చేస్తుంది. కాగా.. తాజాగా ఆమె అందాలు స్పష్టంగా కనిపించేలా ఫోటోస్ షేర్ చేసింది. అవి చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు.





## వెకేషన్‌లో ఐషా శర్మ.. సెక్సీగా ఫోటో షూట్

ఫారిన్ ట్రిప్ వేకేషన్ లో ఉన్న నేహా శర్మ సోదరి ఐషా శర్మ తాజాగా హాట్ హాట్ గా ఫోటో షూట్ చేసి తన అభిమానులతో పంచుకుంది..దీంతో ఇంటర్నెట్‌లో తుఫాను వచ్చింది. ఆమె ఫోటోలలో క్లీవేజ్‌ను చూపించడంతో అభిమానులు వావ్ అంటున్నారు.